వాసులే నవ జీవనంపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ
fb.com/vaartha Digital
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
7-8-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 187 పేజీలు: 12 వెల: 6.50

పిల్లల్ని కనండి.. 44వేలు పట్టుకోండి

పరువు నష్టం కేసులో రాహుల్‌కు బెయిలు

9లో

## భారత్‌పై అమెరికా సుంకం ఇక 50 శాతం



### 25% పెంచిన ట్రంప్ ప్రభుత్వం

### రష్యా చమురు కొనుగోళ్లపై ప్రతీకారం

**వాషింగ్టన్, ఆగస్టు 6:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అనుకున్నంతపనీ చేసారు. రష్యా కొనుగోళ్లు నిలిపి వేయకపోతే 25 శాతం అదనపు సుంకాలు వేస్తామని హెచ్చరించిన ట్రంప్ 24 గంటల్లోనే తన నిర్ణయాన్ని అమలుచేసారు. ఇప్పటికే భారత్‌పై 25శాతం ప్రతీకార సుంకం విధించిన అమెరికా అధ్యక్షుడు ఇకపై భారత్‌నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై అమెరికాలో అదనంగా 25శాతం సుంకాలు వసూలు చేస్తారు. అంటే మొత్తం భారత్‌నుంచి వచ్చే ఉత్పత్తులపై 50శాతం సుంకం పడుతుంది. బుధవారం ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ట్రంప్ సంతకంచేసారు. రష్యానుంచి ప్రత్యక్షంగా పరోక్షంగా చమురు కొనుగోళ్లు జరుపుతున్నందువల్లనే ఈసుంకాలువేసామని ట్రంప్ తనకార్యనిర్వాహక ఉత్తర్వుల్లో స్పష్టంగా వెల్లడించారు. ప్రతీకార సుంకాల్లోభాగంగా ఇప్పటికేవిధించిన 25శాతం సుంకాలు గురువారం నుంచి అమలు లోకి వస్తుండగా కొత్తగా విధించిన 25 శాతం అదనపు సుంకాలు ఆగస్టు 27 నుంచి వర్తింపచేస్తున్నట్లు ట్రంప్ తన ఉత్తర్వుల్లో వివరించారు. ఒకవేళ ఈసుంకాలకు ప్రతీకారంగా భారత్ ఏదేని సుంకాలు వేయాలని ప్రయత్నిస్తే ఈ ట్యారిఫ్‌లను అధ్యక్షుడు సవరించవచ్చని శ్వేతసౌధం ఒకప్రకటన విడుదలచేసింది. దీనిపై కేంద్రం స్పందనకోసం వాణిజ్యవేత్తలు ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉంటే తాజా పరిణామాలపై కాంగ్రెస్ స్పందించింది. ట్రంప్ నిరంతరం మనదేశంపైచర్యలు తీసుకుంటున్నా ప్రధానిమోడీ మాత్రం కనీసం ఆయన పేరును కూడా ప్రస్తావించడంలేదని విమర్శలు ఎక్కుపెట్టింది. ఇప్పటికైనా ప్రధానిమోడీ ధైర్యంచూపించి ట్రంప్ చర్యలక తగిన సమాధానం ఇవ్వాలని కాంగ్రెస్ తన సోషల్‌మీడియా ఖాతాలో పోస్టుచేసింది.

# 15 నుంచి మహిళలకు 'ఉచిత బస్సు'

### ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన భేటీలో కేబినెట్ గ్రీన్ సిగ్నల్

### పల్లెవెలుగు, అల్ట్రా ఎక్స్‌ప్రెస్‌లలో కూడా పథకం అమలు

### చేనేత రంగ బలోపేతానికి పలు కీలక నిర్ణయాలు

### సెప్టెంబరు 1 నుంచి కొత్త బార్ పాలసీ: సిఎం చంద్రబాబు



బుధవారం సచివాలయంలో జరిగిన కేబినెట్ భేటీలో పాల్గొన్న సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్, మంత్రి అచ్చెన్నాయుడు తదితరులు

**విజయవాడ,ఆగస్టు 6,ప్రభాతవార్త ప్రతినిధి:** మహిళలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానం మేరకు రాష్ట్రంలో స్త్రీశక్తి పేరిట ఉచిత బస్సు ప్రయాణాన్ని అందుబాటులోకి తీసుకుని వస్తున్నామని సిఎం చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మార్గదర్శకాలు ఖరారయ్యాయినట్లు వివరించారు. రాష్ట్ర పరిధిలో ఎపి మహిళలకు ఈ పథకం అమలులోకి వస్తుందని తెలిపారు. ఎపి మంత్రి మండలి సమావేశంలో బుధవారం ఎపి సచివాలయంలో సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగింది. ఈ భేటీలో దగ్గరదగ్గర 12 అజెండా అంశాలపై చర్చ జరిగింది. అంశాలన్నింటిపైన దాదాపుగా మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని వస్తున్న మహిళ ఉచిత బస్సు ప్రయాణ కార్యక్రమానికి ఆమోదం తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికి అయినా ఆర్టీసీ బస్సుల్లో ఈ పథకం అమలుకు నిర్ణయించారు. విద్యార్థినులు ప్రత్యేకంగా పాస్ తీసుకోవాల్సిన అవసరం లేదు. అదే విధంగా ఎపి పరిధిలో ఉంటున్నట్లుగా ఏదైనా గుర్తింపు పొందిన కార్డు ద్వారా ప్రయాణం చేసే అవకాశం కల్పించారు. జీరో టికెటింగ్ విధానం ద్వారా ఈ పథకం వినియోగించుకునేలా నిర్ణయం తీసుకున్నారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్, అల్ట్రా ఎక్స్ ప్రెస్‌లలో కూడా ఈ పథకం అమలులో ఉండనుంది.

ఈ నెల 9న రాఖీ పూర్ణిమ నాడు పథకం అమలుపైన ప్రభుత్వం ప్రకటన చేయనుంది.. 15వ తేదీ నుంచి అమల్లోకి రానుంది ఇక పలు అంశాలకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది రాష్ట్రంలో 5.25కోట్ల జనాభా ఉండగా అందులో 2.62 కోట్ల మంది మహిళలు ఉన్నారు.ఈ పథకం క్రింద రాష్ట్రానికి చెందిన మహిళలు, బాలికలు ట్రాన్స్ జెండర్లు ఎక్కడినుండి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే అవకాశాన్ని కల్పించడం జరిగిందన్నారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రోఎక్స్‌ప్రెస్ ప్రయాణించేందుకు అవకాశం కల్పించడం జరిగింది. ఈ సౌకర్యం వినియోగించుకునేందుకు వీరు >>2



## రైళ్లలో భద్రతకు సిసి కెమెరాలు

### 74 వేల కోచ్‌లలో ఏర్పాటుకు చర్యలు: రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** భారతీయ రైల్వేలో ప్రయాణికుల భద్రతను మరింత పటిష్టం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం భారీ ప్రణాళికను అమలు చేస్తోంది. దేశవ్యాప్తంగా సుమారు 74,000 రైల్వే కోచ్‌లతో పాటు 15,000 లోకోమోటివ్‌లలో (ఇంజిన్లు) సిసి టివి కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ నేడు పార్లమెంటుకు తెలిపారు. లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇస్తూ ఆయన ఈ వివరాలను వెల్లడించారు. ఇప్పటికే వివిధ రైల్వే జోన్ల పరిధిలో 11,535 కోచ్‌లలో సిసి టివి కెమెరాల ఏర్పాటు పూర్తయిందని మంత్రి వివరించారు. భవిష్య >>2

# 20 లక్షల ఉద్యోగాల కల్పన



బుధవారం విజయవాడలో జరిగిన గ్రీన్ ఎనర్జీ కాన్ఫరెన్స్‌లో ప్రసంగిస్తు మంత్రి నారా లోకేష్..

### • గ్రీన్ ఎనర్జీ ద్వారా గ్రామీణ యువత, మహిళలకు ఉపాధి అవకాశాలు

### • సెప్టెంబర్ 1న నైపుణ్యం పోర్టల్ ఆరంభం • గ్రీన్ ఎనర్జీ కాన్ఫరెన్స్‌లో మంత్రి లోకేష్

**విజయవాడ.ఆగస్టు 6,ప్రభాతవార్త ప్రతినిధి:** మారుతున్న కాలానికి అనుగుణంగా యువత తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం ద్వారా భవిష్యత్‌లో అద్భుతమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విజయవాడ నోవాటెల్ హోటల్‌లో 'సోలార్, విండ్ ఎనర్జీ టాలెంట్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్' అనే అంశంపై ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, స్వనీతి ఇనీషియేటివ్ సంయుక్తంగా నిర్వహించిన గ్రీన్ ఎనర్జీ కాన్ఫరెన్స్‌కు మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. ఈ కాన్ఫరెన్స్ కేవలం దేశ గ్రీన్ ఎనర్జీ భవిష్యత్‌ను శక్తివంతం చేయడం, సౌర, పవన శక్తికి నైపుణ్య హబ్‌గా ఎపిని తీర్చిదిద్దడమే కాదు.. ప్రపంచ గ్రీన్ ఎనర్జీ భవిష్యత్‌ను శక్తివంతం చేసే దిశగా ఈ కాన్ఫరెన్స్‌ను నిర్వహించడం జరుగుతోంది.తద్వారా మనయువతకు ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. దేశంలో ఏపార్టీ సాధించనివిధంగా కూటమి ప్రభుత్వం 94శాతం స్ట్రైక్ రేట్‌తో 164 సీట్లను కైవసం చేసుకోవడంజరిగింది. కూటమి ప్రభుత్వంలో ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చాం. ఇందుకోసం అందరం కష్టపడి పనిచేస్తున్నాం.

ఒకే రాష్ట్రం ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా నినాదం. క్లస్టర్ విధానంలో పెట్టుబడులను ఆకర్షిస్తాం. ఇందుకు కావాల్సిన ఎకో సిస్టమ్‌ను అభివృద్ధి చేస్తాం. అనంతలో ఆటోమొబైల్, కర్నూలు రెన్యువబుల్ ఎనర్జీ, కడప, చిత్తూరును ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్‌హబ్‌గా, నెల్లూరులో ఎయిర్ కండిషనర్స్ వంటి స్పెషలైజ్డ్ మ్యానుఫ్యాక్చరింగ్,ప్రకాశంజిల్లాను సిబిజిహబ్‌గా, గుంటూరు, కృష్ణాను క్వాంటమ్ వ్యాలీ హబ్‌గా, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలను ఆక్వా హబ్‌గా, ఉత్తరాంధ్రను ఫార్మా, డేటా సెంటర్, ఐటీ హబ్‌గా, మెడికల్ డివైస్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా తయారు చేస్తాం. ప్రతి వంద కి.మీలకు ఓ క్లస్టర్ ఏర్పాటుచేసి ఆయా రంగాల్లో టాప్ 20 కంపెనీలను తీసుకువచ్చేందుకు కృషిచేస్తున్నాం. దీంతో పాటు నైపుణ్యం పెంపు, నవీన ఆవిష్కరణలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది.

రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో రాష్ట్రానికి అనేక పరిశ్రమలు వస్తున్నాయి. ప్రైవేటు సెక్టార్‌తో నైపుణ్యం గల యువతను అనుసంధానించాల్సిన అవసరం ఉంది. సెప్టెంబర్ 1న నైపుణ్యం పోర్టల్‌ను ప్రారంభించడం జరుగుతోంది. స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్, సీడాప్ ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తాం. ప్రపంచ అవసరాలకు అనుగుణంగా అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది. పునరుత్పాదక ఇంధన రంగంలో ప్రపంచవ్యాప్తంగా అనేక అవకాశాలు ఉన్నాయి. ఇందుకోసం రాష్ట్రం చొరవ తీసుకుని యువతకు అవసరమైన >>2

## 'పి-4' ద్వారా 5 లక్షల కుటుంబాలకు ఉపాధి

### - మంత్రి వాసంశెట్టి సుభాష్

**సచివాలయం,ఆగస్టు 6,ప్రభాతవార్త :** రాష్ట్రంలో అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలు వైసిపికి కునుకు లేకుండా చేస్తుందని కార్మిక శాఖమంత్రి వాసంశెట్టి సుభాష్ ఎద్దేవ చేశారు.బుధవారం సచివాలయంలో తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లోనైనా ప్రతిపక్ష హోదాను దక్కించుకునే విషయంపై వైసిపి దృష్టిపెడితే మంచిదన్నారు.కూటమి ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలతో కారుకూతలు కూస్తుంటే రెండు స్థానాలు దక్కవని మంత్రి సుభాష్ విమర్శించారు. సూపర్ సిక్స్ పథకాలను అపహాస్యం చేసిన వైసిపి నాయకులకు పథకాల అమలు తీరును చూసి దిమ్మతిరిగి పోయిందన్నారు.

ఆగస్టు 15నుంచి స్త్రీశక్తి పేరుతో మహిళలకు ఉచితబస్ అందు బాటులో ఉంటుందని సుభాష్ తెలిపారు.అన్నదాత సుఖీభవకూడా అమలు అవుతోందని రైతులందరూ చాలా ఆనందంగా ఉన్నారన్నారు.తల్లికి వందనం పై వైసిపి అపహాస్యం చేసి నేడు ప్రజల్లో తలెత్తుకోలేక పోతుందని మంత్రి చురకలంటించారు. సుపరిపాలనలో తొలిఅడుగులో >>2

## సిట్ విచారణకు చంద్రశేఖర్ రెడ్డి, శివారెడ్డి

### లిక్కర్ కుంభకోణం కేసు

**విజయవాడ,ఆగస్టు 6,ప్రభాతవార్త ప్రతినిధి:** లిక్కర్ స్కాం కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. లిక్కర్ స్కాం కేసులో సిట్ ఎదుట విచారణకు పిఎల్ఆర్ ప్రాజెక్ట్స్ ఎండి చెవిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శివారెడ్డి హాజరయ్యారు. లిక్కర్ స్కాం కేసులో మిథున్ రెడ్డి అరెస్టు తరువాత పిఎల్ఆర్ సంస్థ ప్రతినిధులను విచారణకు హాజరు కావాలని సిట్ నోటీసులు ఇచ్చింది. ఈ మేరకు వారు బుధవారం విచారణకు హాజరయ్యారు. లిక్కర్ స్కాం కేసులో పిఎల్ఆర్ సంస్థ ఖాతాల్లోకి డబ్బు బదిలి అయినట్లు వైఎస్సార్సీ ఎంపి మిథున్ రెడ్డి రిమాండ్ >>2

## లిక్కర్ స్కాం ప్రధాన నిందితుడు కసిరెడ్డి ఆస్పత్రికి తరలింపు

**విజయవాడ,ఆగస్టు 6,ప్రభాతవార్త ప్రతినిధి:** లిక్కరు స్కాం కేసులో ప్రధాన నిందితుడైన రాజ్ కసిరెడ్డి (ఏ1) విజయవాడ జైల్లో ఉన్నారు. ఆయన ఈరోజు అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయనను చికిత్స నిమిత్తం జైలు నుంచి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆయన కిడ్నీలో స్టోన్స్ సమస్యతో బాధపడుతున్నట్టు వైద్యులు తెలిపారు.రాజ్ కసిరెడ్డికి చికిత్స అందిస్తున్నారు.ఆయనను చికిత్స అనంతరం తిరిగి కస్టడీకి పంపించే అవకాశం ఉంది.ఈ కేసులో ఆయన విజయవాడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.ఆయన పలు మార్లు బెయిల్ కోసం దాఖలు చేసిన పిటిషన్లను న్యాయస్థానం కొట్టివేసాయి.ఇటీవల హైదారాబ్‌లో సిట్ సోదాల్లో పట్టుబడిన రూ.11కోట్లు రాజ్ కసిరెడ్డికి చెందినట్లుగా కథనాలు వచ్చాయి. ఈ డబ్బుతో తనకు సంబంధం లేదని రాజ్ కసిరెడ్డి హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసారు.

## రాజధాని గ్రామాల్లో రూ. 900 కోట్లతో మౌలిక వసతులు



### ఈ నెలాఖరులోగా డిపిఆర్ సిద్ధం: మంత్రి నారాయణ

**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని గ్రామాల్లో రూ.900 కోట్లతో మౌలిక వసతులు కల్పిస్తామని, ఆగస్టు ఆఖరుకు డిపిఆర్ సిద్ధం అవుతుందని,పురపాలక శాఖ మంత్రి నారాయణ పేర్కొన్నారు. త్వరలో టెండర్లు పిలిచి రహదారులు, డ్రైనేజీలు, తాగునీరు, తదితర పనులు ప్రారంభిస్తామని విజయవాడలోని సిఆర్‌డిఎ కార్యాలయంలో రాజధాని రైతు ఐకాస ప్రతినిధులతో మంత్రి, కమిషనర్ కన్నబాబు భేటీ అయ్యారు. ఆ క్రమంలో రైతులు పలు సమస్యలను మంత్రికి వివరించారు.అమరావతికి చట్టబద్ధత తెచ్చేలా పార్లమెంటులో చట్టం చేసేలా చొరవ చూపాలని రైతులు మంత్రిని కోరారు. దీనికి ఆయన స్పందిస్తూ, వీలైతే ఈ సమావేశాల్లో జరిగేలా చూస్తామనీ, లేదంటే తర్వాత సమావేశాల్లోనైనా అయ్యేలా బాధ్యత తీసుకుంటామన్నారు. అవినీతి అధికారులపై ఫిర్యాదు చర్యలకు మంత్రి సిఫార్సు చేసారు. రైతులు గ్రామకంఠం, పూలింగ్‌కు ఇవ్వని భూముల్లో వచ్చిన ప్లాట్ల సమస్యలు పరిష్కరించాలని కోరగా వాటిని వెంటనే చక్కదిద్దుతామని మంత్రి చెప్పారు.

సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న మూడు రాజధానుల పిటిషన్‌ను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని రైతులు సూచించారు. ఆ విషయంలో న్యాయ సలహా మేరకు సాగుతామని మంత్రి బదులిచ్చారు. అర్హులకు ఇంకా కౌలు సరిగా జమ కావడం లేదని రైతులు తెలపగా, నెలలోగా ఆ సమస్యను పరిష్కరిస్తామని మంత్రి వారికి చెప్పారు. ఆర్5 జోన్ సమస్యనూ త్వరగా కొలిక్కి తెస్తామన్నారు. గత వైఎస్సార్సీ ప్రభుత్వ నిర్వాకంతో టిడ్కో ఇళ్లు పూర్తి కాకుండా ఈఎంఐలు కట్టాల్సి వస్తోందని రైతులు వాపోయారు. జరీబు, మెట్ట భూముల ప్లాట్ల కేటాయింపులో తేడాలు సవరిస్తామనీ, హెచ్‌టీ లైన్లను భూగర్భంలోకి మార్చేందుకు రూ.1,200 కోట్లతో పనులు జరుగుతున్నాయని మంత్రి వివరించారు.

## నేతన్నల బతుకుల్లో కొత్త వెలుగులు

### నేడు చేనేత దినోత్సవం సందర్భంగా 3 పథకాలకు శ్రీకారం

### రూ.189.62 కోట్లతో ఉచిత విద్యుత్ పథకం అమలు

### చేనేతలకిచ్చిన ఎన్నికల హామీని నెరవేర్చిన సిఎం చంద్రబాబు

### మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్లు ఉచితం



చేనేత మగ్గంపై సిఎం చంద్రబాబు నాయుడు

**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాకతో చేనేతల బతుకుల్లో వెలుగులు విరజిమ్ముతున్నాయి. ఏడాది కాలం నుంచి నేతన్నలు తమ కాళ్ల మీద తామే నిలబడి, గౌరవప్రదమైన జీవనం సాగించేలా బృహత్తర కార్యక్రమాలకు నాంది పలికింది. ఒకవైపు నేతన్నలకు సంక్షేమ పథకాలు అందిస్తూనే, చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించి వారి ఆర్థిక ఉన్నతికి వెన్నుదన్నుగా నిలుస్తోంది. రాష్ట్రంలో వ్యవసాయం తరవాత అత్యధిక మంది చేనేత రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. 2.50 లక్షల మంది చేనేత వస్త్రాల తయారీనే జీవనాధారంగా చేసుకున్నారు. ఎపిలో 986 చేనేత సహకార సంఘాలు నేతన్నలకు ఉపాధి కల్పిస్తున్నాయి. రాష్ట్రంలో చేనేత రంగం రూ.1,374 కోట్ల టర్నోవర్ కలిగి ఉంది. గత ప్రభుత్వ హయాంలో చేనేతలకు ప్రోత్సాహం కరువవ్వడంతో పాటు ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కూడా లభించలేదు. దీంతో 2019-24 కాలంలో రాష్ట్ర చేనేత రంగంలో చీకటి కాలంగా మిగిలిపోయింది. సిఎం చంద్రబాబునాయుడు, యువగళం పాదయాత్ర ద్వారా మంత్రి నారా లోకేశ్ చేనేత కష్టాలను చూసి చలించిపోయారు. అధికారంలోకి రాగానే నేతన్నలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

ఇచ్చిన హామీలనను నిలబెట్టుకుంటూ అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచి చేనేతలకు మేలు కలిగేలా నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఎంఎస్ఎంఇ పార్కుల్లో నేతన్నలకు ప్రత్యేక యూనిట్లు కేటాయిస్తున్నారు. సిఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి రూ.10 వేల కోట్ల పెట్టుబడితో నూతన టెక్స్ టైల్స్ పాలసీని తీసుకొచ్చింది. ఈ పాలసీ ద్వారా 1.51 >>2

# పులివెందులలో హోరాహోరీ

### పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారిన జడ్పీటిసి ఎన్నికలు

### పులివెందుల, ఒంటిమిట్ట కైవసానికి టిడిపి, వైఎస్సార్సీ తీవ్ర యత్నాలు

**కడప, ఆగస్టు 6, ప్రభాతవార్త బ్యూరో:** ఉమ్మడి కడప జిల్లాలో జరగనున్న జడ్పిటిసి ఎన్నికలు తెలుగుదేశం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారాయి. గత శాసనసభ ఎన్నికల తరువాత మొదటిసారి జరిగే ఈ ఉప ఎన్నికలను అధికార, ప్రతిపక్ష పార్టీలు సీరియస్‌గా తీసుకున్నాయి. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఒంటిమిట్ట జడ్పిటిసిగా ఉన్న ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందడంతో తన జడ్పిటిసి స్థానానాకి రాజీమానా చేయగా, పులివెందుల జడ్‌పిటిసిగా ఉన్న తుమ్మల మహేశ్వర్‌రెడ్డి ఒక ఉత్సవంలో జరిగిన ప్రమాదంలో మరణించడంతో ఈ ఉపఎన్నికలు జరుగుతున్నాయి. ఎలాగైనా ఈ రెండింటిని దక్కించుకోవాలని రెండు పార్టీలు తీవ్రస్థాయిలో ప్రయత్నిస్తున్నాయి. నామినేషన్ల పర్వం ముగియడంతో పార్టీలు ప్రచారంపై దృష్టి సారించాయి. పులివెందుల మాజీ ముఖ్యమంత్రి జగన్ సొంత మండలం కావడంతో ఎలాగైనా తమ అభ్యర్థిని గెలుపించుకోవాలని వైకాపా నేతలు పావులు కదుపుతున్నారు. పులివెందుల రూరల్ పరిధిలో ఆర్ తుమ్మలపల్లి, రాయలాపురం,రచ్చుమర్రి పల్లి,అచ్చవెల్లి ,ఎర్రిపల్లి, కృనపల్లి, యర్రబల్లి, నల్లపురెడ్డిపల్లి, ఈ.కొత్తపల్లి తదితర 9 గ్రామపంచాయ తీలకు సంబంధించి 10601 ఓట్లు కలిగి ఉన్నాయి. గత ఎన్నికల్లో ఈ జెడ్పిటిసి స్థానం వైకాపా ఏకగ్రీవంగా తుమ్మల మహేశ్వర్ రెడ్డి నియామకం అయ్యారు. 2022 మార్చి 19వ తేదీన ఆరు తుమ్మలపల్లి గ్రామ సమీపంలోని గంగమ్మ జాతర నందు సిరిబండి నడుపుతున్న సమయంలో ప్రమాదవశాత్తు కిందపడి జడ్పిటిసి మహేశ్వర్‌రెడ్డిమృతి చెందాడు. దీనితో జడ్పిటిస్థానం ఖాళీ అయింది. ఇక ఒక ఏడాది మాత్రమే సమయం ముగుస్తుంది అనగా అనూహ్యంగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ జెడ్పిటిసి స్థానానికి ఉప ఎన్నిక నోటిఫికేషన్ జారీ చేసింది. దీనితో వైఎస్సార్సీ తరఫున తుమ్మల మహేశ్వర్ రెడ్డి కుమారుడు తుమ్మల హేమంత్ రెడ్డిని బరిలో దింపింది. కూటమి తరఫున నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి సతీమణి లతారెడ్డిని బరిలో >>2

## మరో 4 రోజులు వర్ష సూచన

**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతి బంగాళాఖాతంలో ఉత్తర తమిళనాడు తీరంతో పాటుగా రాయలసీమ పరిసర ప్రాంతాల్లో వేర్వేరు ఉపరితల ఆవర్తనాలు కొనసాగుతున్నాయి. వీటి ప్రభావం కారణంగా రాబోయే నాలుగు రోజుల్లో ఎపిలోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విజయవాడ(అమరావతి) వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. బుధవారం పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, ప్రకాశం, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, అన్నమయ్య జిల్లాల్లో పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి >>2

7-8pg2exHMNWJQE_7-8pg2exHMNWJQE.qxd 8/7/2025 12:29 AM Page 1





బుధవారం అమరావతిలో సిఎం చంద్రబాబుతో భేటీ అయిన రాయల్ థాయ్ కాన్సుల్ జనరల్ రాచా అరిబార్గ్

# సిఎంను కలిసిన థాయ్ ప్రతినిధి బృందం

## రాష్ట్రంలో పెట్టుబడులపై ఉన్న అవకాశాలపై చర్చ

**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** చెన్నైలోని రాయల్ థాయ్ కాన్సుల్ జనరల్ రాచా అరిబార్గ్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం సిఎం చంద్రబాబుతో అమరావతిలో సమావేశమైంది. వీరితో పాటు సిసిఎఫ్ ఇండియా లిమిటెడ్ సంస్థ ప్రతినిథులూ ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఉన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు,పలు అంశాల్లో సహకారంపై సమావేశంలో చర్చించామని సిఎం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. రాష్ట్రంలో హైడ్రోజన్,గ్రీన్, డిఎపి ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటుకు ఆస్ట్రేలియాకు చెందిన హెచ్2ఏ ప్రైవేటు లిమిటెడ్,హెల్క్ సంస్థల ప్రతినిథులు ఆసక్తి వ్యక్తం చేశారు. మంత్రి బిసి జనార్థన్‌రెడ్డిని సచివాలయంలో కలిసి తమ ప్రతిపాదనలను వివరించారు.

# చదవలేక పోతున్నా.. అమ్మ దగ్గరికి వెళ్లిపోతున్నా

## ఉరి వేసుకుని బిటెక్ విద్యార్థిని ఆత్మహత్య



రెడ్డి శ్రావణి (ఫైల్)

**మదనపల్లె క్రైమ్, ఆగస్టు 6 ప్రభాతవార్త:** నాన్నా, అక్క క్షమించండి.. మీరనుకున్నంత స్థాయిలో చదవలేక పోతున్నా, అమ్మ దగ్గరికి వెళ్లిపోతున్నా అంటూ బిటెక్ విద్యార్థిని సూసైడ్ నోటు రాసి ఉరి వేసుకుని ఆత్మహత్య పాల్పడింది. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని రామారావు కాలనీకి చెందిన సుధాకర్ రెడ్డి, లేట్ సుగుణ దంపతులకు కుమార్తెలు అశ్విని, ప్రసన్న, రెడ్డి శ్రావణిలు ఉన్నారు. తల్లి సుగుణ 5 సంవత్సరాల క్రితం ఆత్మహత్య చేసుకొని మృతి చెందగా, తండ్రి సుధాకర్ రెడ్డి అన్నీ తానై చేనేత మగ్గాల పని చేసుకుంటూ ముగ్గురు ఆడపిల్లల్ని పోషించుకుంటున్నాడు. పెద్ద కుమార్తె అశ్వినికి వివాహం చేశాడు. రెండవ కుమార్తె ప్రసన్న డిగ్రీ వరకు చదివి ఇంటిపట్టునే ఉంటోంది. మూడో కుమార్తె రెడ్డి శ్రావణి(19) పులివెందుల జెఎన్టీయూ కళాశాలలో బిటెక్ రెండో సంవత్సరం చదువుతోంది. శ్రావణిని, సుధాకర్ రెడ్డి మూడు రోజుల క్రితం కళాశాల వెళ్లి ఇంటికి తీసుకొచ్చాడు. చదువు ఒత్తిడిని భరించలేని రెడ్డి శ్రావణి తనపై నాన్న, అక్క పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టలేక పోతున్నానట్టు తనలో తానే కుంగిపోయి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. 5వ తేదీ మంగళవారం అర్ధరాత్రి నాన్న, అక్క గాఢనిద్రలో ఉన్న సమయంలో తన గదిలో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఉదయాన్నే నిద్ర లేచిన తండ్రి సుధాకర్ రెడ్డి కుమార్తె ఉరికి వేలాడుతుండటాన్ని చూసి మరో కుమార్తె ప్రసన్నతో కలిసి ఆర్తనాదాలు చేశారు.సమాచారం అందుకున్న రెండో పట్టణ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించి మృతురాలురాసిన సూసైడ్ నోట్‌ను స్వాధీనంచేసుకున్నారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



బీహార్‌లోని ఓటరు జాబితాల సమీక్షలో అక్రమాలకు నిరసనగా ఆందోళనలో పాల్గొన్న ప్రియాంక, ఇతర ఎంపీలు

# 20 లక్షల ఉద్యోగాల కల్పన

>> నైపుణ్య శిక్షణ అందిస్తాం. అవకాశాలను అందిపుచ్చుకునేలా యువతను సిద్ధం చేయాల్సిన అవసరం ఉంది. నా ఛాలెంజ్‌ను స్వీకరించి సుజ్లాన్ సంస్థ ఇప్పటికే 2 నైపుణ్య శిక్షణా కేంద్రాలను నిర్మించింది. అవి ఇప్పటికే పనిచేస్తున్నాయి. గ్రీన్ ఎనర్జీ రంగం ద్వారా మహిళలకు వారి గ్రామాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. యువగళం పాదయాత్ర సమయంలో అనంత జిల్లాలోని కియా యాన్సిలరీ యూనిట్స్‌లో మహిళలు పనిచేయడం చూశాను. ఓ మహిళ నావద్దకు వచ్చి నాతో పాటు నడిచారు. ఏం చేస్తున్నారని ఆ మహిళను ప్రశ్నించగా.. తాను కియా యాన్సిలరీ యూనిట్స్‌లో పనిచేస్తున్నానని, గతంలో సాధారణ గృహిణిగా ఉన్న తాను ఇప్పుడు నెలకు రూ.40వేలు సంపాదిస్తూ కుటుంబానికి అండగా నిలిచానని గర్వంగా చెప్పారు. ఇప్పుడు కుటుంబంలో తనకు ఎంతో గౌరవం దక్కుతోందని చెప్పారు. ఒక్క కియా పరిశ్రమ వల్ల అనంతపురం జిల్లాలో వచ్చిన మార్పు ఇది. గ్రీన్ ఎనర్జీ రంగంలోకూడా విస్తృత అవకాశాలు ఉన్నాయి. అందుకే విండ్, సోలార్, రెన్యువబుల్, పంప్డ్ స్టోరేజీ, సిబిజి ప్రాజెక్టులపై ప్రధానంగా దృష్టిసారించాం. 20 లక్షల ఉద్యోగాల కల్పనపై గౌరవ సిఎం చంద్రబాబు గారు చాలా పట్టుదలతో ఉన్నారు. దీనిని చాలా ప్రాముఖ్యతగా తీసుకున్నాం. ఇందుకోసం ప్రైవేటు సెక్టార్‌తో కలిసి పనిచేస్తాం. ఓంక్యాప్ ద్వారా యువతకు విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు.

# సిట్ విచారణకు చంద్రశేఖర్ రెడ్డి, శివారెడ్డి

>> రిపోర్ట్‌లో సిట్ పేర్కొంది. ఈ విషయంపై పిఎల్ఆర్ ప్రాజెక్ట్స్ బ్యాంక్ లావాదేవీలకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు సిట్ అధికారులు. లిక్కర్ స్కామ్ కేసులో మిథున్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై నిన్న వాదనలు ముగిశాయి. ఇరువైపు వాదనలు విన్న ఎసిబి కోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. ఈ మేరకు ఈ నెల 12వ తేదీ బెయిల్ పిటిషన్‌పై ఏసీబీ కోర్టు ఉత్తర్వులు జారీ చేయనుంది. అయితే లిక్కర్ స్కామ్ కేసులో ఏ4గా మిథున్ రెడ్డి ఉన్నారు. ఇదే కేసులో అరెస్టయిన ఆయనప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.

# త్వరలో పలు జిల్లాల పేర్లు మార్పు

## కొన్ని నియోజకవర్గాల విలీన ప్రక్రియ

## పాలనా సౌలభ్యం కోసం కొన్ని మండలాలు పక్క జిల్లాల్లో విలీనం

## మళ్లీ సాయం చేయనున్న సింగపూర్

## కేబినెట్ భేటీ అనంతరం సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వంపై సింగపూర్ ప్రభుత్వానికి సడలిన నమ్మకాన్ని పునరుద్ధరించేందుకు చాలా కష్టపడాల్సి వచ్చిందని సిఎం చంద్రబాబు అన్నారు.విశాఖలో నిర్వహించే సమ్మిట్‌కు వారిని ఆహ్వానించి, ఒప్పిం చడానికి ఎంతో శ్రమపడ్డామన్నారు. అమరావతి లోని సచివాలయంలో మంత్రివర్గ సమావేశం ముగిసిన అనంతరం సిఎం చంద్రబాబు తాజా రాజకీయ అంశాలపై మంత్రులతో చర్చించారు. జగన్ ప్రభుత్వ నిర్వాకం వల్ల సింగపూర్ ప్రభుత్వం భయపడిన తీరు సిఎం వివరించారు. నవంబర్‌లో జరిగే పెట్టుబడుల సదస్సుకు వచ్చేందుకు సింగపూర్ ప్రభుత్వం అంత తేలిగ్గా ఒప్పుకోలేదని తెలిపారు. గత ప్రభుత్వంలో అక్కడకు వెళ్లి సింగపూర్ మంత్రులను సైతం వైఎస్సార్సీ బెదిరిం చిందని మండిపడ్డారు. కేసులు పెడతామని బెదిరించి వాళ్లను భయపెట్టే పరిస్థితి అప్పుడు తెచ్చారని సిఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. ఆగస్టు 15వ తేదీన మహిళలకు ఉచిత బస్‌ను ప్రారంభించే కార్యక్రమంలో మంత్రులు అందరు పాల్గొనాలని సిఎం స్పష్టం చేశారు. నూతన బార్ పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. కల్లు గీత కార్మికుల కోసం కేటాయించిన షాప్‌లలో బినామీలు వస్తే సహించనని హెచ్చరించారు. మహిళలకు ఉచిత ప్రయాణం ప్రారంభించక ముందే ఆటో డ్రైవర్లను పిలిపించి మాట్లాడాలని మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. మంచిసూచన అని కితా బిచ్చిన సిఎం వెంటనే ఆటో డ్రైవర్లను పిలిపించి సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలానే రాష్ట్రంలో కొన్ని జిల్లాల పేర్లు మార్పు, పలు నియోజకవర్గాలు పక్కజిల్లాల్లో విలీన ప్రక్రియ ప్రతిపాదనలు నెల రోజుల్లో పూర్తి చేయాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. గత ప్రభుత్వం సృష్టించిన గందరగోళ పరిస్థితికి త్వరితగతిన తెరదించాలని స్పష్టం చేశారు. దీనిపై ఇటీవలే మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటైనందున పని వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలకు ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తున్నా వైఎస్సార్సీ నేతలు మన మీద పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారని వీటిపై మంత్రులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అందరు తమ సబ్జెక్ట్‌ల మీద బాగా స్టడీ చేస్తూ వెంటనే తిప్పికొట్టాలని సిఎం చంద్రబాబు మంత్రులకు స్పష్టం చేశారు. నేతన్న కుటుంబాలకు మరింత లబ్ధి చేకూర్చాల్సిన అవసరంఉందని సిఎం అభిప్రాయపడ్డారు. జాతీయ చేనేత దినోత్సవమైన రేపు వారికి అద నపు లబ్ధి చేకూరేలా ఓ ప్రకటన ఉంటుందని అన్నారు.

# సిసి కెమెరాలు

>> త్తులో ప్రతి కోచ్‌లోని రెండు ప్రవేశ మార్గాలవద్ద రెండేసి చొప్పున మొత్తం నాలుగు కెమెరాలను బిగించనున్నట్లు తెలిపారు. అదే విధంగా, ప్రతి రైలు ఇంజిన్‌లో ఆరు కెమెరాలను అమర్చనున్నారు. ఇంజిన్‌కు ముందు, వెనుక, ఇరువైపులా ఒక్కో కెమెరాతో పాటు రెండు క్యాబిన్‌లలో ఒక్కో కెమెరా ఉంటుందని పేర్కొన్నారు. వీటితో పాటు రెండు డెస్క్ మౌంటెడ్ మైక్రోఫోన్‌లు కూడా ఉంటాయని ఆయన స్పష్టంచేశారు. ఈ కెమెరాలన్నీ ఉన్నతమైన నాణ్యతా ప్రమాణాలతో ఉంటా యని మంత్రి హామీ ఇచ్చారు. ఎస్‌టీక్యూసీ సర్టిఫికేషన్‌తో పాటు ఆర్‌డీఎస్‌ఓ నిర్దేశాలకు అనుగుణంగా వీటిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గంటకు 100 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తున్న రైళ్లలో కూడా ఈ కెమెరాలు స్పష్టమైన ఫుటేజ్‌ను అందిస్తాయని ఆయన చెప్పారు. కోచ్‌లలోని డోర్ల వద్ద ఉండే ఉమ్మడి ప్రదేశాల్లో మాత్రమే కెమెరాలను అమర్చడం వల్ల ప్రయాణికుల వ్యక్తిగత గోప్యతకు ఎలాంటి భంగం వాటిల్లదని మంత్రి భరోసా ఇచ్చారు.

# కుటుంబాలకు ఉపాధి

>> బ్రహ్మారథం పట్టారన్నారు.పి-4 పథకం కింద 5లక్షల మందికి జీవనోపాధి కలిగించబోతున్నారని మంత్రి సుభాష్ తెలియజేశారు.రెడ్ బుక్ పేరు చెప్పితే వైసీపీ నాయకులకు ఎక్కడ లేని రోగాలు వచ్చేస్తున్నాయని మంత్రి వ్యంగా య్ర స్త్రాలు సంధించారు. వైసిపి ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలకు చట్టరీత్యా చర్యలు ఉంటాయేగాని కక్షపూరిత చర్యలనేవి ఉండవని మంత్రి సుభాష్ స్పష్టం

# ప్రభుత్వంపై అపోహాలు వద్దు

## ఉప్పరపాలెం ఎస్సీ కాలనీ వాసులతో కలెక్టర్ ఆనంద్

**ఉలవపాడు (నెల్లూరు), ఆగస్టు 6, ప్రభాతవార్త :** కరేడు ప్రాంతంలో నెలకొల్పనున్న ఇండోసోల్ సోలార్ పరిశ్రమకు కావాల్సిన భూ సేకరణ విషయంలోను, రెండు మూడు గ్రామాల తరలింపు విషయంలోను ప్రభుత్వంపై ప్రజలలో నెలకొన్న అపోహలను నివృత్తి చేయడానికి ప్రభుత్వం వారికి అందించే నష్టపరిహారం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద లభించే వెసులుబాటులు వసతులు గురించి తెలియజేయడానికి మీ గ్రామ వచ్చానని జిల్లా కలెక్టర్ ఆనంద్ తెలిపారు. కరేడు శివారు గ్రామం ఉప్పరపాలెం ఎస్సీలో బుధవారం ఆయన పర్యటించారు. గ్రామంలో తిరిగి ఇళ్ల నిర్మాణం, వాతావరణ పరిస్థితులను గమనించారు. అనంతరం ఆయన గ్రామస్తులతో మాట్లాడుతూ వారికున్న అనుమానాలను ఒక్కొక్కటిగా సమాధాన పరుస్తూ సుమారు గంటపైనే వారితో గడిపారు.

పరిశ్రమ ఏర్పాటులో భాగంగా ఉప్పరపాలెం ఎస్సీ కాలనీ తరలించే పరిస్థితి ఏర్పడిందని అందుకుగాను మీరు కోరిన చోట గ్రామ నిర్మాణం ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని గ్రామస్తులకు తెలిపారు. ఒక కార్డులో 18 సంవత్స రాలు దాటిన వారు ఎంత మంది ఉన్నా వారిని ఒక్కొక్క కుటుంబంగా పరిగనించి ఒక్కొక్కరికి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ చట్టం ప్రకారం లభించాల్సిన వసతులన్నీ కల్పించబడతాయని కాలనీ వాసులకు వెల్లడించారు. ఒక కుటుంబానికి 5 సెంట్లు ఇళ్ల స్థలం, నూతన గృహ నిర్మాణం, అందులో ప్రస్తుతం ఉన్న మౌలిక సదుపాయాలు పూర్తిగా కల్పించబడతాయని వాటి బాధ్యత ప్రభుత్వమే తీసుకుంటుందని తెలిపారు. ప్రస్తుతం ఉంటున్న గ్రామంలోని ఇళ్ల భవనాలు, స్థలాలకు ప్రభుత్వం నిర్ధేశించిన చదరపు అడుగు లెక్క ప్రకారం నిర్ణయించిన ఖరీదుకు రెండు రెట్లు నష్టపరిహారం ప్రభుత్వం చెల్లిస్తుందని కలెక్టర్ తెలిపారు.

# మహిళలకు 'ఉచిత బస్సు'

>> ఆధార్, ఓటర్, రేషన్ కార్డులను ఐ.డి. ప్రూఫులుగా చూపించాల్సి ఉంటుంది. ఈ పథకం నాన్ స్టాప్ అంతర్ రాష్ట్రీయ బస్ సర్వీసులు లేదా ఎ ఇతర కేటగిరీలకు వర్తించదు. అలాగే కాంట్రాక్టు క్యారేజ్ సర్వీస్లు, చార్టెడ్ సర్వీస్లకు మరియు ప్యాకేజ్ టూర్లకు వర్తించదు.

ఈ పథకం అమలు ద్వారా ఇప్పటికే రవాణా సర్వీసులను వినియోగించుకుంటున్న 16.11లక్షలకు అదనంగా 10.84 లక్షల మంది వినియోగించుకునే అవకాశం ఉన్నట్టు అంచనా. తద్వారా సంవత్సరానికి 142 లక్షల మంది మహిళలు ఈ ఉచిత బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోనున్నారు. కొత్త రేషన్ కార్డుల జారీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అమరావతి రెండో విడత భూ సమీకరణ పైన నిర్ణయం తీసుకున్నారు. అదే విధంగా సంస్థలకు భూముల కేటాయింపు నిర్ణయాలకు ఆమోద ముద్రతో పాటుగా మంత్రులతోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా సమావేశం కానున్నారు.వీటితో పాటుగా హెయిర్ కటింగ్ సెలూన్లకు ఉచిత విద్యుత్‌ను 150 యూనిట్ల నుంచి 200 యూనిట్లకు పెంచే అంశంపై మంత్రిమండలిలో ఓ నిర్ణయం తీసుకున్నారు. ఏపీఎస్పీడీసీఎల్, ఏపీసీపీడీసీఎల్‌లకు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ వరసగా రూ.3,545 కోట్లు, రూ.1029 కోట్లు మంజూరు చేసిన రుణానికి గానూ ప్రభుత్వ గ్యారెంటీపై కేబినెట్ చర్చించింది.

పాఠశాల విద్యలో పలు జీవోలకు మంత్రి మండలి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. కాంప్రీహెన్సివ్ ఎపి మీడియా అక్రిడిటేషన్ రూల్స్ 2025కు కేబినెట్ చర్చ జరిగింది. కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా(మావోయిస్టు) దాని అనుబంధ సంస్థలు, రివల్యూషనరీ డెమోక్రటిక్ ఫ్రంట్‌లపై మరో ఏడాదిపాటు నిషేధం పొడిగిస్తూ మంత్రిమండలి ఓ నిర్ణయం తీసుకుంది. 22 ఎపి టూరిజం డెవలప్‌మెంట్ హోటళ్లు, ఆరు క్లస్టర్ల పరిధిలోని రిసార్టుల ఆపరేషన్లకు సంబంధించి ఏజెన్సీల ఎంపికకు వీసీ అండ్ ఎండీకి అనుమతులు మంజూరు చేస్తూ మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. తిరుపతి రూరల్ మండలం పేరూరులో 25 ఎకరాల భూమికి బదులుగా గతంలో ఒబెరాయ్ హోటళ్ల గ్రూపు నిర్మాణానికి ఇచ్చిన టిటిడి ల్యాండ్ బదిలీని రద్దు చేస్తూ కేబినెట్ చర్చించింది. ఎస్‌బిఐ, యూబీఐ బ్యాంకులకు రూ.900 కోట్లు గ్యారెంటీని పవర్ సెక్టార్‌కు ఇస్తూ తీసుకున్న నిర్ణయానికి మంత్రిమండలి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని చేనేత కార్మికులకు ప్రభుత్వం పలు రాయితీలను ప్రకటించడం జరిగింది. చేనేత మరియు జౌళి రంగాన్ని పటిష్ట పర్చి తద్వారా చేతి మగ్గాలకు నెలకు రెండు వందలు మరియు పవర్ లూంకు ఐదు వందల యూనిట్ల ఉచిత విద్యుత్తు,జిఎస్టీపై ఐదు శాతం రాయితీ మరియు చేనేత సహకార పరపతి సంఘాలకు త్రిఫ్ట్ ఫండ్ ఏర్పాటుకై చేనేత మరియు జౌళి శాఖ చేసిన ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

తదుపరి, నేతన్నలందరిలో పొదుపు అలవాటు పెంచేందుకు "త్రిఫ్ట్ ఫండ్" పథకం ద్వారా వారి వేతనాలలో 8, మరో 8 ప్రభుత్వంకలిపి మొత్తం 16 ఫండ్ వేయబడుతుంది. గత కొన్ని సంవత్సరాలుగా బడ్జెట్ లో వెసులుబాటు లేక తగిన నిధులు విడుదల కాలేదు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం 202526 సంవత్సరం బడ్జెట్‌లో రూ.5కోట్లు కేటాయించింది. ఇంకా 2017 నుండి 2025 వరకు పెండింగ్‌లో ఉన్న రూ.17.17కోట్ల బకాయిలను విడుదల చేస్తే, నేతన్నల ఆర్థిక స్థితి మెరుగుపడుతుంది. ఈ మొత్తం పథకాల అమలుకు ప్రభుత్వం రూ.648.59 కోట్లు కేటాయించింది. ఇందులో విద్యుత్తు మాఫీ, జీఎస్టీ రీయింబర్స్‌మెంట్, త్రిఫ్ట్ ఫండ్, నేటన్న నేస్తం, వంటి పథకాలు ఉన్నాయి.

గత విధానం ప్రకారం 3 సంవత్సరాల లైసెన్స్ వ్యవధి (2022- 25) ఉన్న ప్రస్తుత బార్ విధానం వేలం పద్ధతిపై ఆధారపడి ఉంది మరియు 840 బార్‌లు వేలం వేయబడ్డాయి. ఆ పాలసీ గడువు ఈ నెలాఖరకు ముగుస్తుంది. ఈ పాలసీ ప్రకారం బార్లు ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడిన పరిస్థితుల్లో నూతన బార్ పాలసీని తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రక్కరాష్ట్రాల్లోని బార్ పాలసీని పరిశీలించి ఈ నూతన పాలసీని రూపొందించడం జరిగింది. లాటరీ ద్వారా బార్‌లను కేటాయించడం, కనీసం నాలుగు ధరఖాస్తులు వస్తేనే ఈ విదానాన్ని అనుసరించడం జరుగుంది. బిజినెస్ అవర్స్ ను కూడా ఉదయం 10.00 గంటల నుండి రాత్రి 11.00 గంటల వరకు అనుమతించడం జరిగింది. మొత్తం 840 బార్లలో 10 శాతం బార్ లను కల్లుగీత కార్మికుల సంక్షేమార్థం 50 శాతం ఫీజుతో రిజర్వు చేయడం జరిగింది. ఈ లైసెన్సు 1సెప్టెంబరు.2025 నుండి ఆగస్టు 2028 వరకు అమల్లో ఉంటుంది. బార్ల బిజినెస్ అవర్సు ఉదయం 10.00 నుండి రాత్రి 11.00 వరకూ అనుమతించింది.

# నేతన్నల బతుకుల్లో కొత్త వెలుగులు

>> లక్షల మందికి ఉపాధి కల్పించాలని ఉద్దేశంగా పెట్టుకుంది. 11వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకం, చేనేత వస్త్రాలపై అయిదు శాతం మేర జీఎస్టీ మినహాయింపు, త్రిఫ్ట్ నిధులు మంజూరు పథకాలకు సిఎం చంద్రబాబునాయుడు శ్రీకారం చుడుతున్నారు. ప్రతి ఇంటి నుంచి ఒక వ్యాపారవేత్తను తయారు చేయాలన్న లక్ష్యంలో భాగంగా నేతన్నలను వ్యాపారులుగా తీర్చిదిద్దే కార్యక్రమానికి సిఎం చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారు.

**నేతన్నకు 50 యేళ్లకే రూ.4 వేల పెన్షన్**

2024లో సిఎం చంద్రబాబు నేతృత్వంలో ఏర్పడిన ఎన్డీయే ప్రభుత్వం కూడా చేనేతలకు మరోసారి అండగా నిలిచింది. 50 యేళ్లు నిండిన నేతన్నలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేస్తున్నారు. 92,724 మంది నేతన్నలకు రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెన్షన్ మొత్తం పెంచారు. ఈ ఏడాది జూన్ వరకూ రూ.545.50 కోట్లు నేతన్నల పెన్షన్ల కోసం చంద్రబాబు ప్రభుత్వం వెచ్చించింది.

**ముద్ర రుణాలు, నూలు సబ్సిడీ అందజేత**

క్యాష్ క్రెడిట్ కార్డులతో సహకార సంఘాల బలోపేతానికి బ్యాంకు రుణాలు అందజేస్తోంది. గతేడాది 116 చేనేత సహకార సంఘాలకు రూ.40.87 కోట్లను జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల ద్వారా అందజేసింది. ఈ ఏడాది 110 సంఘాలకు రూ.37.75 కోట్లు రుణమివ్వడానికి నిర్ణయించింది. ప్రధాన మంత్రి చేనేత ముద్ర యోజన పథకం(ముద్ర) కింద నేతన్నలకు గతేడాది వర్కింగ్ కాపిటల్ నిమిత్తం రూ.33.25 కోట్లు అందించింది. 3,367 నేతన్నలకు రూ.50 వేల నుంచి రూ.2 లక్షల రుణ సదుపాయం కల్పించింది. ప్రస్తుత ఆర్థిక వ్యవస్థలో జూన్ వరకు 294 మందికి రూ.2.57 కోట్లు మంజూరు చేసింది. ముడి పదార్థాల సరఫరా పథకం నూలు కొనుగోలుపై కూటమి ప్రభుత్వం 15 శాతం సబ్సిడీ అందజేస్తోంది. సహకార సంఘాలకు, వ్యక్తిగతంగా పలువురు నేతన్నలకు రూ.164.24 కోట్ల విలువైన నూలును 15 శాతం సబ్సిడీపై ఇవ్వగా, దీనివల్ల లబ్ధిదారులకు రూ.24.63 కోట్ల మేర లబ్ధి కలిగింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 135 మంది స్వయం సహాయక సంఘాల్లో ఉన్న చేనేత మహిళలకు రూ.13.50 లక్షల విలువైన నూలును ఒక్కొక్కరికీ రూ.10 వేల చొప్పున కూటమి ప్రభుత్వం అందజేసింది.

**నేడు 3 పథకాలకు సిఎం చంద్రబాబు శ్రీకారం..**

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ, సిఎం చంద్రబాబునాయుడు చేనేత కార్మికులకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇచ్చే పథకానికి గురువారం శ్రీకారం చుడుతున్నారు. చేనేత దుస్తులపైనా 5 శాతం జిఎస్టీ మినహాయింపు పథకాన్ని కూడా ప్రారంభిస్తున్నారు. చేనేతలకు రూ.5 మేర త్రిఫ్ట్ నిధులు మంజూరు చేస్తున్నారు. ఉచిత విద్యుత్ కోసం ఏడాదికి రూ.190 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం వెచ్చిస్తోంది. జీఎస్టీ మినహాయింపునకు ఏడాదికి రూ.15 కోట్లను నేతన్నలకు చెల్లించాలని నిర్ణయించింది. ఉచిత విద్యుత్ పథకంతో మగ్గాలపై నేసే నేతన్నలకు నెలకు1,233ల చొప్పున్న ఏడాదికి రూ.14,956లు, మర మగ్గాలపై ఆధారపడిన వారికి నెలకు రూ. 2,717ల చొప్పున్న 32,604ల మేర లబ్ధి కలగనుంది. చేనేత కుటుంబాలకు త్వరలో ఆరోగ్య బీమా పథకం వర్తింప జేయడానికి ప్రణాళికలు రూపొందించింది. త్వరలో చేనేత సహకార సంఘాల ఎన్నికలు కూడా నిర్వహించడానికి ఏర్పాట్లు చేపట్టింది.

# వారం - వర్జ్యం

07-08-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
త్రయోదశి మ.2.24
పూర్వాషాఢ మ.1.57
వర్జ్యం : రా.10.06-11.44
దు.ఉ.10.06-10.57, 2) మ.3.13-4.04
శుభసమయం:ఉ.6.30-7.15
రాహుకాలం – మ.1.30-3.00

# వార్తాఫలం

**మేషం:** సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. కుటుంబ సభ్యులతో కలిసి విహారయాత్రలు చేస్తారు.

**వృషభం:** పేరు ప్రఖ్యాతులకోసం విశేషంగా శ్రమిస్తారు. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా వుంటుంది.

**మిథునం:** కొత్త వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. భూవివాదాలు పరిష్కారమవుతాయి.

**కర్కాటకం :** మానసిక వత్తిడులనుండి బయటపడతారు. గృహనిర్మాణాలకు శ్రీకారంచుడతారు.

**సింహం:** నూతన పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. నూతన కార్యక్రమాలకు ప్రారంభిస్తారు.

**కన్య :** పాతమిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధిచెందుతాయి.

**తుల :** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**వృశ్చికం:** నూతన ప్రయత్నాలలో పురోగతి సాధిస్తారు. కష్టానికి ఫలితం దక్కుతుంది.

**ధనుస్సు:** వటువ్టలతో ఎంతటి కార్యాన్నైనా సాధిస్తారు. అప్రయత్నంగా అవకాశఆలు పొందుతారు.

**మకరం:** ఉద్యోగ, విద్యావకాశాలు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి కొద్దిపాటి ఒడిదుడుకులుగా ఉంటుంది.

**కుంభం:** కుటుంబసభ్యుల సహాయం అందుకుంటారు. నూతన పెట్టుబడులకు అనుకూల కాలం.

**మీనం :** వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. నూతన వస్తు, వస్త్రాలు కొనుగోలుచేస్తారు.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# పులివెందులలో హోరాహోరీ

>> దించారు. కాంగ్రెస్ పార్టీ తరఫున అనిల్ కుమార్ రెడ్డిని బరిలో దించగా ఇండిపెండెంట్ లో కలిసి మొత్తం 11 మంది ఎన్నికల బరిలో నిలిచారు. ఈ చిన్న ఎన్నికైన పులివెందుల జడ్పీటీసీ స్థానం వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి సొంత ఇలాఖకావడంతో మళ్లీ తిరిగి వైఎస్సార్సీ దక్కించుకోవాలని వారు ప్రయత్నిస్తుండగా ఎలాగైనా ఈ సారి టిడిపి పాగా వేసి సత్తా చాటాలని ప్రయత్నిస్తోంది. ఇరు పార్టీలు పోటాపోటీగా ప్రచార కార్యక్రమాలను ఎత్తుకు పైఎత్తులను ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నాయి. ఇప్పటికే వైఎస్సార్సీ నుంచి ప్రతి గ్రామంలో కూడా టిడిపి వైపు చేర్చుకోవడంలో తెదేపా నాయకులు ప్రయత్నిస్తుంటే పట్టు విడవకుండా తమ సత్తాను నిలుపుకోవాలని వైకాపా ప్రయత్నిస్తోంది.

ఒంటిమిట్ట మండలంలో జడ్పీటీసీ స్థానంలో గత 30 ఏళ్లుగా కాంగ్రెస్, వైఎస్సార్సీ అభ్యర్థుల గెలుపుతున్నారు. 1995లో చివరగా జెడ్పిటిసిగా నరసింహులు గెలుపొందారు. ఆ తర్వాత ఇప్పటివరకు టిడిపి అభ్యర్థులు గెలవలేదు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఓట్ బ్యాంకు బలంగా ఉండడంతో పాటు ఎస్సీ సామాజిక వర్గం కూడా ఆ పార్టీకి వెన్ను దన్నుగా ఉంటూ వచ్చింది. అయితే ఓట్ బ్యాంక్ పరంగా గెలుపొందినా భారీ ఆధిక్యతలు పెద్దగా నమోదు కాలేదు. మొదటిసారిగా రెడ్డి సామాజిక వర్గ అభ్యర్థులే అటు వైసిపి టిడిపి తరఫున పోటీ చేస్తున్నడంతో రసవత్తరంగా మారింది. మరోవైపు టిడిపికి బలిజ, చేనేత కార్మికులు, బీసీలు అండగానిలుస్తున్నారు. 13 గ్రామ పంచాయతీలు,24,606 ఓట్లు ఉన్న ఈ మండలంలో ఈ దఫా వైఎస్సార్సీ అభ్యర్థిగా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఇరగం రెడ్డి వెంకటసుబ్బారెడ్డి, మంటపంపల్లె గ్రామపంచాయతీ నుండి పోటీలో నిలిచిన టిడిపి అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డి ఒకే సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులు కావడం ఈ దఫా ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ సామాజికములు చీలికను బట్టి అభ్యర్థుల విజయవకాశాలు ఆధారపడి ఉన్నాయి. వైసీపీ పార్టీ అభ్యర్థి మొదట ఖరారు కావడంతో ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యే ఆకేపాటి అమర్ రెడ్డి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఆయనతోపాటు రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి, కడప మేయర్ సురేష్ బాబు, మాజీ ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్ రెడ్డి, రైల్వేకోడూరు మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ,మాజీ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కొండూరు అజయ్ కుమార్ రెడ్డిలు ముమ్మరంగా ప్రచారాలు నిర్వహిస్తున్నారు. మరోవైపు రాష్ట్రమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మంగళవారం రెండు పంచాయతీల్లో ప్రచారం నిర్వహించారు.మంత్రి రాకతో పార్టీలో జోష్ పెరిగింది. ఈయనతోపాటు ఆ ప్రాంతానికి చెందిన టిటిపి నాయకులు గెలుపు కోసం శ్రమిస్తున్నారు. నేటి నుంచి రాష్ట్ర మంత్రులు జనార్దన్ రెడ్డి, సవిత కూడా ప్రచారంలోకి దిగనున్నారు. ప్రస్తుతం జగన్మోహన్ రాజు,డీసీఎంఎస్ చైర్మన్ జయ ప్రకాష్, పార్టీ పరిశీలకుడు చిట్టిబాబు, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాసరాజు ప్రచారం నిర్వహిస్తున్నారు. కూటమి అభ్యర్థి తరపున బిజెపి జనసేన, టిడిపి ,నేతలకు పంచాయతీల వారీగా బాధ్యతలు అప్పగించి మండలంలో మోహరించనున్నారు. అధికారంలో ఉన్న నేపథ్యంలో ఆ పార్టీకి ఒంటిమిట్టలో గెలుపు ప్రతిష్టగా మారింది. మరోవైపు పట్టు కోసం వైసిపి సర్వసక్తులు ఒడ్డి పనిచేస్తోంది. ఈ నేపథ్యంలో జడ్పిటిసి ఎన్నికలు హోరాహోరీగా మారాయి.

# మరో 4 రోజులు వర్ష సూచన

>> భారీ వర్షాలు కురిసాయి.మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలకు అవకాశం ఉందని వివరిచారు. వైఎస్సార్ కడప, చిత్తూరు, ఎన్టీఆర్, పల్నాడు, అనకాపల్లి, తిరుపతి, ప్రకాశం, డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, కాకినాడ, కృష్ణా తదితర జిల్లాల్లో వర్షాలు కురిశాయి. అందుబాటులోకి వచ్చి సమాచారాన్ని అనుసరించి నేటి ఉదయం వర్షపాతాల రికార్డును అనుసరించి గోరంట్లలో అత్యధికంగా 51.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. చిలమత్తూరులో 38, అనంతపురం అర్బన్‌లో 37, బుక్కరాయ సముద్రంలో 36, పరిగిలో 35, కంబదూరులో 32, తలుపులలో 31, నంబులపూలకుంటలో 30, వజ్రకరూరులో 24, ఆత్మకూరులో 21, విడపనకల్లు 18, నల్లచెరువు 18 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. తనకల్లు, విడపనకల్లులో 18 మిల్లీమీటర్ల చొప్పున, బ్రహ్మసముద్రం 16, పెనుకొండ 14, కళ్యాణదుర్గం 13, మడకశిర 12, ముదిగుబ్బ 25, అనంతపురం గ్రామీణం 13, యల్లనూరు 12, సోమందేపల్లి 10, ఉరవకొండ 9 మిల్లీమీటర్ల వర్షం కురిసిందని రేకులకుంట వ్యవసాయ పరిశోధన కేంద్రం వాతావరణ శాఖ ప్రధాన డాక్టర్ నారాయణస్వామి తెలిపారు. ఆగస్టు 11 తర్వాత నైరుతి రుతుపవనాలు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ సహా కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ప్రపంచ వాతావరణ కేంద్రం అంచనా వేస్తోంది.ఉత్తర తమిళనాడుకు నైరుతి దిశగా ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావం కారణంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో గత రెండు రోజులుగా వానలు దంచికొడుతున్నాయి.

3rd vja FFFF_07-08Pg3exHMNWJQEPRT.qxd 8/7/2025 1:50 AM Page 1





## దెబ్బకొట్టినోడికి నొప్పి తెలిసేలా చేసేందుకే 'యాప్' : మాజీ సీఎం వైఎస్ జగన్

**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** ఒక మనిషిని జైల్లో పెట్టడమంటే ఆ వ్యక్తి పరువు,ప్రతిష్టలతో ఆడుకోవడమేనని వైకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి జగన్ అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం తీవ్ర అరాచకాలను చేస్తోందన్నారు. ప్రభుత్వ వ్యతిరేక స్వరం వినిపించే వారిపైనా దొంగ సాక్ష్యాలు సృష్టించి కేసులు పెడుతున్నారు. జైలుకు పంపి వారి పరువు తీస్తున్నార. ఒక కేసులో బెయిలు వచ్చి బయటకొచ్చేలోపే మరో కేసు పెట్టి,వారిని జైల్లోనే ఉంచేస్తున్నారు 14 నెలల చంద్రబాబు పాలన చూస్తే కలియుగమంటే ఇదే కదా అనిపిస్తోంది. ఎక్కడా న్యాయం,ధర్మం లేదు'అని విమర్శించారు..'పార్టీ కోసం ఎవరెవరు పనిచేస్తున్నారో పక్కాగా డేటాబేస్ తయారు చేస్తున్నాం. అధికారంలోకి రాగానే దాని ఆధారంగానే వారికి గుర్తింపునిస్తాం. యూనిఫాం, అధికారం ఉందని అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ పార్టీ కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్న వారి డేటాబేస్‌నూ సిద్ధం చేస్తున్నాం. ఇందు కోసం లాయర్ల పర్యవేక్షణలో సిద్ధం చేసిన 'యాప్'ను త్వరలో ఆవిష్కరించ బోతున్నాం. ఏ కార్యకర్తయినా వారిని ఇబ్బంది పెట్టిన అధికారి పేరు, హోదాలను యాప్‌లో అప్‌లోడ్ చేస్తే అది మా దగ్గర డిజిటల్ లైబ్రరీకి చేరుతుంది. దెబ్బతగిలనోడి భాధ,ఆ దెబ్బ కొట్టినోడికి తెలిసేలా చేసేందుకే ఈ యాప్. అధికారంలోకొచ్చాక ఈ డిజిటల్ లైబ్రరీని తెరిచి, అందులో ఉన్న డేటా ప్రకారం కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన ప్రతి ఒక్కరినీ జైలుకు పంపిస్తాం'అని అన్నారు. అమరావతి నిర్మాణం పేరుతో దోచేస్తున్నారని ఆరోపించారు.

## రాహుకేతుదోష నివారణ పూజలు జరుపుకున్న సిక్కిం సిఎం

### ఏర్పాట్లు పర్యవేక్షించిన ఇఒ



సిక్కిం ముఖ్యమంత్రికి స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని అందిస్తున్న ఇఒ బాపిరెడ్డి

**శ్రీకాళహస్తి,ఆగస్టు 7 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలను సిక్కిం ముఖ్యమంత్రి ప్రేమ్ సింగ్ తమంగ్ కుటుంబ సభ్యులతో జరిపించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో ఇఒ డి.బాపిరెడ్డి స్వాగతం చెప్పారు. ఏర్పాట్లును ఎఇఒ మోహన్,టెంపుల్ ఇన్స్పెక్టర్ వెంకటస్వామిలు పర్యవేక్షించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహి మాన్విత రాహుకేతుదోష నివారణ పూజలకు దేశ,విదేశాల నుంచి భక్తులు వస్తున్నారు. ఈ నేపధ్యంలో బుధవారం సిక్కిం ముఖ్యమంత్రి ప్రేమ్ సింగ్ తమంగ్ కుటుంబసభ్యులతో రాగా వారికి దక్షిణ గోపురం వద్ద ఇఒ టి.బాపిరెడ్డి వేదపండితుల వేదమంత్రాలతో మేళ తాళాలతో స్వాగతం పలికారు. సిఎం ఆలయానికి రాగా ఇక్కడ నిర్వహించే రాహుకేతు దోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరారు. ఇఒ బాపిరెడ్డి వెంటనే ఆలయంలోని సహస్రలింగేశ్వరాలయం వద్ద ప్రత్యేక పూజా టిక్కెట్లు కొనుగోలు చేసి ఏర్పాటు చేసారు. వేద పండితులు వేద మంత్రాలతో పూజలు జరిపించారు. తరువాత స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వారికి గురుదక్షిణా మూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.

## సిపిఐ, అనుబంధ విద్యార్థి, యువజన, కార్మిక సంఘాలపై నిషేధం మరో ఏడాది పొడిగింపు : మంత్రి కొలుసు పార్థసారథి

### - జర్నలిస్టుల అక్రెడిటేషన్ మంజూరుకు కొత్త నిబంధనలు



**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:**కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్) ఫ్రంట్ సంస్థలు, రాడికల్ యూత్ లీగ్ .రైతు కూలీ సంఘం గ్రామీణ పేదల సంఘం రాడికల్ స్టూడెంట్స్ యూనియన్. సింగరేణి కార్మిక సమాఖ్య.విప్లవ కార్మిక సమాఖ్య ,ఆల్ ఇండియా రివల్యూషనరీ స్టూడెంట్స్ ఫెడరేషన్, రివల్యూషనరీ డెమొక్రటిక్ ఫ్రంట్ నిషేధాన్ని పొడిగించినట్లు ఏపీ సమాచార శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి తెలిపారు. సచివాలయంలోని సమాచార కేంద్రంలో ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ పబ్లిక్ సెక్యూరిటీ యాక్ట్, 1992, (చట్టం నం. 21 ఆఫ్ 1992) సెక్షన్ 3 మరియు దాని ఉపక్లాజుల ప్రకారం చట్టవిరుద్ధ సంఘాలుగా ప్రకటించడంపై నిషేధాన్ని మరో సంవత్సరం పాటు పొడిగించేందుకు సాధారణ పరిపాలన శాఖ చేసిన ప్రతిపాదనకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రి మండలి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. నిషేధం అమలులో ఉన్నప్పటికీ, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్) ఆంధ్రప్రదేశ్‌లో తమకు అందుబాటులో ఉన్న ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తోంది. కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్) పోలీస్ ఇన్ఫార్మర్లు అని పేరుతో పౌరులను లక్ష్యంగా చేసుకోవడం, ముఖ్యంగా అల్లూరి సీతారా మరాజు జిల్లా లలో ప్రభుత్వ ఆస్తు లను దెబ్బతీయ డంతో పాటు తెలంగాణ, ఒడిశా మరియు ఛత్తీస్‌గఢ్ పొరుగు రాష్ట్రాల నుండి వచ్చిన వారి కేడర్‌లతో కలిసి వినాశకార కార్యకలాపాలను కొనసాగి స్తోంది. 2024 ఆగస్టు నుండి ఇప్పటి వరకు నిషేధ కాలంలో కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్) 9 నేరాలు చేసిందని తెలిపారు. పుట్టపర్తి, మొవ్వ, గన్నవరం, గాజువాక మరియు తిరుపతి తదితర ఐదు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోస్టులను రెగ్యులర్ ప్రాతిపదికన మంజూరు చేయడానికి చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపిందన్నారు.ప్రస్తుత ఏపీ మీడియా అక్రిడిటేషన్ నిబంధనలు, 2023లో జారీ చేసిన జీవోను రద్దు పరిచి రద్దుపరచి, దాని స్థానంలో కొత్తగా రూపొందించిన "కాంప్రహెన్సివ్ ఏపీ మీడియా అక్రిడిటేషన్ రూల్స్, 2025" ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. కొత్త సమగ్ర,సమీకృత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ రూల్స్, 2025కు కేబినెట్ ఆమోదం కోరుతూ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. తద్వారా, రాష్ట్ర హెడ్ క్వార్టర్స్, పబ్లిషింగ్ సెంటర్లు, ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో మీడియా ప్రతినిధులకు అక్రిడిటేషన్ మంజూరు చేయడం కోసం ఉన్న ఆంధ్రప్రదేశ్ మీడియా అక్రిడిటేషన్ రూల్స్, 2023, జీవో 38ద్వారా జారీ చేసిన ఉత్తర్వుల స్థానంలో క్రొత్తగా రూపొందించిన ఆంధ్రప్రదేశ్ మీడియా అక్రిడిటేషన్ రూల్స్, 2025 అమలులోకి రానుంది.

## ప్రతి ఎకరాకు సాగు నీరందేలా రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులతో సమన్వయం చేసుకోవాలి :మంత్రి నిమ్మల

**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా ఈస్టర్న్ డెల్టా చివరన ఉన్న ప్రతి ఏకరాకు సాగు నీరందేలా రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ ను జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు ప్రకాశం బ్యారేజ్ నుండి 10,400 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నా దిగువన ఉన్న రైతులకు సాగు నీరు అందడం లేదని, దీనిపై గత 20 రోజులుగా అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కృష్ణాజిల్లాలోని పెడన, గుడివాడ నియోజక వర్గాల్లో పర్యటించిన మంత్రి వడ్లమన్నాడు డ్రైన్, గుడ్లవల్లేరు లాకులను స్వయంగా పరిశీలించి రైతుల సాగునీటి కష్టాలు అడిగి తెలుసుకున్నారు. ఇరిగేషన్ శాఖలోని సిఈ స్థాయి నుండి కింది స్థాయి ఉద్యోగులు అందరరూ కెనాల్స్ పై తిరుగుతూ రైతులకు సాగు నీరు అందేలా పర్యవేక్షించాలని మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు. ఒక ఏడాది వరదలు వస్తే, రెండు మూడు సంవత్సరాలకు సరిపడేలా వాటర్ మేనేజ్ మెంట్ ద్వారా నీటి నిల్వలు చేయాలని చంద్రబాబు ఆదేశించారని తెలిపారు. నాడు రూ.1350 కోట్లతో చంద్రబాబు పట్టిసీమ నిర్మిస్తే, పట్టిసీమ కాదు అది ఒట్టిసీమ అని జగన్ అసెంబ్లీలో ఎద్దేవా చేశాడని, అదే పట్టిసీమ ద్వారా కృష్ణాడెల్టాకు గోదావరి జలాలు తీసుకొచ్చి 50వేల కోట్ల ఆదాయం సృష్టించామని స్పష్టం చేశారు. గత 5ఏళ్ళ వైసిపి పాలనలో నిర్వీర్యమైన సాగు నీటి సంఘాలకు చంద్రబాబు పునరుజ్జీవం పోయడంతో ఇరిగేషన్ వ్యవస్థ బాగుపడింది అని తెలిపారు. వైసిపి పాలనలో కాలువల్లో పూడిక తీత, డీసిల్టింగ్ పనులు చేయలేదని, ఈపనులకు 5ఏళ్ళలో 100 కోట్లు కూడా కేటాయించలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అత్యవసర పనుల కింద రూ.700 కోట్లు కేటాయించి కాలువల్లో పూడిక తీత వంటి పనులను సాగు నీటి సంఘాల సహాకారంతో పూర్తి చేయగలిగామని అన్నారు.గత ప్రభుత్వం శ్రీశైలం ప్లంజ్ పూల్ ప్రమాదం లో ఉంటే గత 5ఏళ్లలో ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, శ్రీశైలం ప్లంజ్ పూల్, ధవళేశ్వరం గేట్ల మారమ్మతులకు రూ.350 కోట్లు కేటాయించామని తెలిపారు మంత్రి నిమ్మల.జగన్ వ్యవహార శైలి చూస్తుంటే రానున్న రోజుల్లో ఇప్పుడొచ్చిన సీట్లు కూడా రావని, అందుకే విద్రోహ చర్యలకు పాల్పడుతూ తన కార్యకర్తలను రెచ్చగొడుతున్నాడని పేర్కొన్నారు.

## ట్రాలీ ఆటో బోల్తా - 22 మందికి గాయాలు

### మాజీ మంత్రి బుగ్గన కుమారుని పెళ్లి వేడుకలకు వెళ్లి వస్తుండగా దుర్ఘటన

### వెల్దుర్తి వద్ద ఆటో టైరు పేలడంతో ప్రమాదం



క్షతగాత్రుల్ని వైద్యశాలకు తరలించేందుకు చర్యలు తీసుకుంటున్న పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి

**వెల్దుర్తి,ఆగస్టు6,ప్రభాతవార్త :** రాష్ట్ర మాజీ ఆర్ధికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి కుమారుని వివాహ వేడుకలకై నంద్యాల జిల్లా బెతేంచర్ల మండలం యంబాయి రుద్రవరం గ్రామానికి చెందిన ప్రజలు డోన్ పట్టణ శివారులో జాతీయరహాదారి ప్రక్కన దత్తాత్రేయ ఆలయ సమీపంలో బుధవారం జరిగిన వివాహ వేడుకలకు హాజరయ్యారు.వివాహ వేడుకల అనంతరం వారు ట్రాలీ ఆటోలో వెల్దుర్తి, రామళ్లకోట మీదుగా వారి స్వగ్రామమైన రుద్రవరానికి వెళ్లేందుకు బయలుదేరారు.అయితే వారు ప్రయాణిస్తున్న ఆటో కర్నూలు జిల్లా వెల్దుర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలో వెల్దుర్తి పట్టణ సమీపంలోని రైల్వే గేట్ వద్దకు రాగానే జాతీయరహదారిపై ఆ ఆటో టైరు పేలిపోవడంతో అదుపుతప్పి బోల్తాపడింది. దీంతో ఆ ఆటోలో ప్రయాణిస్తున్న వారు ఒకరిపై ఒకరు ఆటో కింద కొందరు రోడ్డుపై కొందరు కిందపడ్డారు.దాదాపు 26 మందికి గాయాలు అయినట్లు తెలిసింది.ఇదే దారిలో వెళ్తున్న పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి తమ వాహనాన్ని ఆపి క్షతగాత్రుల వద్దకు చేరుకొని పరిస్థితిని తెలుసుకున్నారు.ఆమె 108 అంబు లెన్స్‌కు ఫోన్ ద్వార రోడ్డు ప్రమాద సమాచారం ఇచ్చి తీవ్రగాయాలపాలైన వారిని వెల్దుర్తి వైద్యశాలకు తరలించేలా చర్యలు తీసుకున్నారు.మిగతా వారందరు వెల్దుర్తి సిహెచ్‌సి వైద్యశాలకు చేరుకున్నారు.వీరికి వైద్యుల పర్యవేక్షణలో వైద్యసిబ్బంది చికిత్స చేశారు.అనంతరం వీరిలో తీవ్రగాయాపాలైన బాలరాజు (నడుమునొప్పి),చంద్రశేఖర్(తలకు) గాయం కాగా వీరితో పాటు మరో నలుగురు నాగేశ్వరరావు,గోవిందు,వుల్లయ్య,దిలీప్‌లను చికిత్సకై ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## రాష్ట్రవ్యాప్తంగా పలువురు మున్సిపల్ కమిషనర్ల బదిలీలు, నియామకాలు

**విజయవాడ,ఆగస్టు 6,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పలువురు మున్సిపల్ కమిషనర్లను బదిలీలు, నియామకాలు చేపట్టింది. మున్సిపల్ కమిషనర్ అండ్ డైరెక్టర్ కార్యాలయంలో జాయింట్ డైరెక్టర్ గా ఎస్.రవీంద్ర బాబును నియమించింది.వెయిటింగ్‌లో ఉన్న పలువురు అధికారులను కమిషనర్లుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాయచోటి మున్సిపల్ కమిషనర్ ఎన్. వాసు బాబును నెల్లూరు మున్సిపల్ కార్పోరేషన్ టీపీఆర్వోగా నియమించింది. రాయచోటి మున్సిపల్ కమిషనర్ గా జి. రవి, శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ గా పి. భవానీ ప్రసాద్, శ్రీకాకుళం అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ సెక్రటరీ గా ఎల్ . సురేష్ లను నియమించింది.

## కేంద్రం నుంచి వచ్చిన ఆర్థిక సంఘం నిధులు పంచాయతీలకు విడుదల చేయండి

### డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌కు సిపిఐ(ఎం) కార్యదర్శి శ్రీనివాసరావు బహిరంగ లేఖ



**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:**కేంద్రం నుంచి వచ్చిన 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1,121 కోట్లు వెంటనే పంచాయతీలకు విడుదల చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సర్పంచుల వేతనాలు పెంచాలని, గ్రామ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి బుధవారం ఏపీ సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు లేఖ రాశారు. రాజ్యాంగం ప్రసాదించిన మూడు దొంతరల అధికార వ్యవస్థలో దిగువనున్న స్థానిక సంస్థలకు నిధులు, విధులు బదలాయించడంలో ఇప్పటికీ లోపాలు కొనసాగుతున్నాయి. రోజురోజుకీ కేంద్రీకరణ బలపడుతోంది. అభివృద్ధిలో స్థానిక సంస్థలైన పంచాయితీలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. కాని కొంత కాలంగా రాష్ట్ర ప్రభుత్వ కేంద్రీకృత విధానాల వలన పంచాయితీల్లో అభివృద్ధి పడకేసింది. రాష్ట్రంలో సర్పంచులు పార్టీయేతర ప్రాతిపదికపై ఎన్నికై 4సంవత్సరాలు దాటుతోంది. ఎన్నో ఆశలతో గ్రామాల్లో అభివృద్ధి చేద్దామనే ఉత్సాహంతో ఎన్నికైన సర్పంచులు నిధుల్లేక, ప్రభుత్వ ప్రోత్సాహం లేక అభివృద్ధి కార్యక్రమాలు నత్తనడకన నడుస్తున్నాయి. రాష్ట్రంలో ఎస్.సి, ఎస్టి, బిసి, మైనార్టీ వర్గాలకు చెందిన సర్పంచులు 50 శాతం పైగా ఉన్నారు. వారందరూ అప్పులు తెచ్చి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయిస్తే, వాటికి చెందిన బిల్లులు కూడా గత ప్రభుత్వం విడుదల చేయలేదు. పంచాయితీలకు ఇవ్వవలసిన ఆర్థిక సంఘం నిధులు ఇవ్వలేదు. అలాగే కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులను విద్యుత్ బకాయిల పేరుతో దారిమళ్ళించారు అని వి.శ్రీనివాసరావు లేఖలో పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మొదట విడత నిధులు విడుదల చేసినా, గత 6 నెలలుగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15 ఆర్థిక సంఘం రెండవ విడత నిధులు రూ.1121 కోట్లు విడుదల చేయకపోవడంతో వారు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వాటి కోసం చాలా కాలంగా ఆందోళన చేస్తున్నారు. అయినా ఇప్పటికీ పరిష్కారం కాలేదు. ఈ సమస్యల పరిష్కారానికి పంచాయతీ శాఖ బాధ్యతలు చూస్తున్న పవన్ కళ్యాణ్ శ్రద్ధ చూపాలని వి. శ్రీనివాసరావు లేఖలో కోరారు. ఈ క్రింది చర్యలు తీసుకొని స్థానిక సంస్థలను, గ్రామ స్వపరిపాలనను ప్రోత్సాహించాలని వి. శ్రీనివాసరావు పవన్ కళ్యాణ్ ని కోరారు. కేంద్ర ప్రభుత్వం నుండి 6 నెలల క్రితం విడుదలైన 15వ ఆర్థిక సంఘం నిధులు గ్రామ పంచాయితీల ఖాతాలకు వెంటనే విడుదల చేయాలన్నారు.

## జిఎస్టీ వసూళ్లపై టిడిపి తప్పుడు ప్రచారాలు

### - మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్



**విజయవాడ.,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** వైయస్సార్ సీపీ పాలనలో జీఎస్టీ ఆదాయం పై టీడీపీ కుట్రపూరితంగా లేనిపోని అనుమానాలు, అపోహలు సృష్టిస్తోందని వైయస్సార్ సీపీ సీనియర్ నేత, మాజీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఆరోపించారు.2025 జూలై జీఎస్టీ ఆదాయం వృద్ధిపై టీడీపీ కూటమి ప్రభుత్వం ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు.వైయస్సార్ సీపీ కార్యాలయం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసారు.తమ ప్రభుత్వ పాలనలో ఆర్థిక రంగంలో అద్భుత విజయాలు సాధించాం. కూటమి ప్రభుత్వం నాటి గణాంకాలను తప్పుగా అన్వయిస్తూ..విధ్వంసం జరిగిందంటూ దుష్ప్రచారాలు చేస్తోంది. కూటమి సర్కారు అసమర్థత, లోపభూయిష్ట విధానాల వల్లే 2024 జూలైలోను, ఆ తర్వాత మాసాల్లో సైతం జీఎస్టీ ఆదాయం వృద్ధి పడిపోతూ వచ్చింది. 2025 జూలైలో జీఎస్టీ ఆదాయంలో 14 శాతం వృద్ధి అన్నది కూటమి సర్కారు పాలనలో ఆర్థిక ప్రగతి మెరుగుపడటం వల్లనో.. వారు ఉత్తమ, మెరుగైన విధానాలు అమలు చేయడం వల్లనో వచ్చింది కాదు.జూలై 2024లో జీఎస్టీ వసూళ్ళ దారుణంగా పడిపోయాయి..ఆ నెలతో పోల్చడం వల్ల 2025 జీఎస్టీ ఆదాయం వృద్ధి చెందినట్లు కనిపిస్తోంది. కూటమి సర్కారు సరైన దిశ లేకుండా..లోపభూయిష్టమైన ఆర్థిక విధానాలు అవలంభించడం వల్ల గత ఏడాది జీఎస్టీ వసూళ్ల దారుణంగా పడిపోయాయి. 2023 జూలై నికర జీఎస్టీ ఆదాయంతో జూలై 2025 జీఎస్టీ ఆదాయాన్ని పోల్చి చూస్తే.. (రెండేళ్ల కాలంలో) కేవలం 6.3 శాతమే వృద్ధి మాత్రమే న మో దైంది. 2023 జూలై నికర జీఎస్టీ వసూళ్ల రూ. 2,755 కోట్లు కాగా, జూలై 2025 జీఎస్టీ వసూళ్ల రూ.2,930 కోట్లు. అంటే ఏడాదికి సగటున 3.13 శాతం వృద్ధి మాత్రమే నమోదైంది. అదేవిధంగా, స్థూల జీఎస్టీ ఆదాయం వృద్ధి కేవలం 2.88 శాతం మాత్రమే. చాలా తక్కువ వృద్ధి నమోదైంది.

### ఎంబీబీఎస్ మొదటి విడత కౌన్సిలింగ్ రిజిస్ట్రేషన్ గడువు పొడిగింపు

**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** ఎంబీబీఎస్ ఆల్‌ఇండియా కోటా మొదటి విడత కౌన్సిలింగ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ గడువును మెడికల్ కౌన్సిలింగ్ కమిటీ (ఎంసీసీ) పొడిగించింది. మొదటి రౌండ్‌కు సంబంధించి ఆగస్టు 6వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు రిజిష్టరు చేసుకోవచ్చు. రుసుం లేకుండా 6 గంటల్లోగా చెల్లింఆలి. ఐచ్చికాలు 7వ తేదీ ఉదయం 8 గంటల్లోగా పెట్టుకోవాలి. సీట్ల కేటాయింపు వివరాలు 9న విడుదల చేస్తారు. సీట్లు వచ్చిన విద్యార్థులు ఆయా కళాశాలల్లో 9 నుంచి 18వ తేదీ లోగా చేరవచ్చు.విజయవాడ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయంలో జరుగుతున్న ఎంబీబీఎస్/బీడీఎస్ కన్వీనర్ కోటా ప్రవేశాలకు వచ్చిన దరఖాస్తులను మొదటి విడత పరిశీలన పూర్తయ్యింది.

# తిరుమల సమాచారం

## నారాయణగిరి శ్రీవారి పాదాలకు ఛత్రస్థాపనం



**తిరుమల,ఆగస్ట్ 6ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠం నుండి కలియుగవైకుంఠం శేషాచలంలోని నారాయణగిరిశిఖరంపై తొలిసారి పాదం మోపిన శ్రీవేంకటేశ్వర స్వామి పాదాలకు బుధవారం ఛత్రస్థాపనోత్సవం వేడుకగా జరిగింది. ఉదయం తిరుమల శ్రీవారి ఆలయంనుండి మంగల వాయిద్యాల నడుమ పూజాసామాగ్రి, పుష్పాలు, నైవేద్యం, గొడుగుతో ఆలయ మాఢవీధుల మీదుగా అర్చకులు మేదరమిట్టకు చేరుకున్నారు. అక్కడ నుండి నారాయణగిరికి విచ్చేశారు. ముందుగా శ్రీవారి పాదాలకు శాస్త్రోక్తంగా పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరిజలంతో అభిషేకం చేశారు. అలంకారం, పూజ చేసి నైవేద్యం సమర్పించారు. వేదపారాయణదారులు ప్రబందశాత్తుమొర వినిపించారు. భక్తులకు ప్రసాద వితరణ చేయడంతో పాదాలకు ఛత్రస్థాపనోత్సవం ముగిసింది. ఈ కాలంలో గాలులు ఎక్కువగా వీస్తాయి కావున పాదాలకు రక్షణ కల్పించాలని వాయుదేవుని ప్రార్థిస్తూ ఇక్కడ గొడుగును ప్రతిష్టిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ పారుపత్తేదార్ హిమత్‌గిరి,ఆలయ అర్చకులు,భక్తులు పాల్గొన్నారు.

## శ్రీవేంకటేశ్వరస్వామి మూలవిరాట్టుకు పవిత్రమాలలు



**తిరుమల,ఆగస్ట్ 6ప్రభాత వార్తప్రతినిధి:** అఖిలాం డకోటి బ్రహ్మాండ నాయకుడు ఏడు కొండల శ్రీవేంకటేశ్వర స్వామి మూలవిరాట్టుకు పవిత్రోత్సవాల్లో రెండోరోజు బుధవారం ఉదయం పవిత్ర మాలలు సమర్పిం చారు. ఆలయంలోపల ఆనంద నిలయం విమాన వేంకటేశ్వరునికి. ధ్వజస్తంభానికి, ఉపఆలయాల్లో స్వామివార్లకు, ఉత్సవమూర్తులకు, బేడి ఆంజనేయస్వామికి పవిత్రమాలలు సమర్పించారు. ప్రతి ఏడాది మూడురోజులుపాటు జరిగే పవిత్రోత్సవాల్లో రెండవరోజు బుధవారం ఉదయం ఆలయంలోపల సంపంగిప్రాకారంలోని కల్యాణోత్సవమండపం యాగశాలలో వేడుకగా శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవమూర్తులకు హోమాలు వైదిక కార్యక్రమాలను ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. పాలు,పెరుగు, తేనె, చందనం, పసుపు, కొబ్బరిజలంతదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా ఉత్సవమూర్తులకు అభిషేకం చేశారు. అనంతరం వేదఘోష,మంగళవాయిద్యాల నడుమ వెంకన్న మూలవిరాట్టుకు, ఉత్సవమూర్తులకు, జయవిజయులకు, గరుడాళ్వారుకు, వరదరాజస్వామికి, విశ్వక్సేనులకు, యోగనరసింహస్వామికి, వకుళమాత అమ్మవారికి, భాష్యకార్లకు ,పోటుతాయారుకు ,ధ్వజస్తంభం, బలిపీఠంకు పవిత్రమాలలు సమర్పించారు. సాయంత్రం ఉభయదేవేరులతో మలయప్పస్వామి పవిత్రమాలలుతోనే ఆలయ నాలుగుమాఢవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో పెద్దజీయ్యంగారు,చిన్నజీయ్యంగారు,టిటిడి ఇఒ జె.శ్యామలరావు దంపతులు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం , ఆలయ పేష్కార్ రామకృష్ణ, పారుపత్తేదార్ హిమత్‌గిరి, విజిలెన్స్ వింగ్ విఎస్ఒ నెట్టం తులసీ వెంకటరామ్‌కుమార్, విఎస్ఒ అల్లం సురేంద్ర,ఆలయ ఏవిఎస్ఒ రాజశేఖర్, ఆలయఅర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## ఎస్వీఅన్నప్రసాదంకు రూ.10లక్షలు విరాళం



**తిరుమల,ఆగస్ట్ 6ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులకు ఆకలి అనేది తెలియకుండా రుచిగా శుచిగా నిరంతరాయంగా అన్నప్రసాదాలు అందిస్తున్న అన్నప్రసాదం ట్రస్ట్‌కు ఓ దాత విరాళాలందించారు. ఈ ట్రస్ట్‌కు భక్తులైన దాతలు తమవంతుగా విరాళాలందించి భక్తులకు ఇతోధికంగా సేవలందించేందుకు సహకరిస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం హైదరాబాద్ వాసి లీలాకుమార్ వెంకటనారాయణ కాజా ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు 10క్షలు రూపాయలు చెక్కు ను టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజేశారు.

## నిబంధనల ఉల్లంఘన ! ఇద్దరు ఉద్యోగులు సస్పెన్షన్, ఇద్దరికి షోకాజ్ నోటీసులు



**తిరుపతి,ఆగస్ట్ 6ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతిదేవస్థానం నిబంధనలు ఉల్లంఘించి విధుల నిర్వహణలో అతిక్రమించిన ఇద్దరు ఉద్యోగులను సస్పెండ్ చేయడం, మరో ఇద్దరికి షోకాజ్ నోటీసులు జారీచేయడం పెద్ద హాట్‌టాఫిక్‌గా మారింది. టిటిడిలో ఇటీవల వరుసగా అన్యమత ఆచారాలను పాటిస్తున్న పలువురిపై వేటు వేసిన విషయం విదితమే. ఇప్పుడు ఏకంగా సంస్థ నిబంధనలు అతిక్రమించడం ఉద్యోగుల విచ్చలవిడి తనాన్ని తెలియజేసింది. దీన్ని తీవ్రంగా పరిగణించిన పాలకమండలి, టిటిడి ఉన్నతాధికారులు ఆ నలుగురి తప్పిదాలను బహిరంగంగా పేర్కొంటూ చర్యలు తీసుకుంది. టిటిడిలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న రాము కొందరు ప్రైవేట్ వ్యక్తులతో కలిసి వ్యాపారాలు నిర్వహించారనే ఆరోపణలు. దీనిపై విచారణ చేసిన టిటిడి ఆధారాలు రావడంతో అతనిపై సస్పెన్షన్ వేటువేసింది. ఇంకా ఏకంగా తన వసతి గృహాన్ని ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వడమేగాక ఆర్థిక లావాదేవీలు చేశాడనే కోణంలో ఆఫీస్ సబార్డినేట్ ఎన్. శంకర్‌ను కూడా సస్పెన్షన్ చేసింది. ఇదిలా ఉండగా గతంలో ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పర్యటనలో తన కార్యాలయం విధులు విస్మరించి ఆయన సేవలో ఉన్నాడనే ఆరోపణలపై మరో జూనియర్ అసిస్టెంట్, టిటిడి ఉద్యోగుల బ్యాంకు డైరెక్టర్ చీర్లకిరణ్‌కు షోకాజ్ నోటీసు జారీచేసింది. మరో అర్చకుడికి ఇదే ఆరోపణలపై షోకాజ్ నోటీస్ జారీకావడం టిటిడిలో హాట్‌టాఫిక్‌గా మారింది. ఇప్పుడు ఉద్యోగులు తమ బాధ్యతలు ఏంటనేది ఆలోచనలో పడ్డారు.

## స్వామి దర్శనం ఆనందాన్నిచ్చింది - తిరుమలలో ప్రముఖులు

**తిరుమల,ఆగస్ట్ 6 ప్రభాతవాం పతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనం చేసుకోవడంతో ఆనందంగా ఉందని, స్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షిం చారు. బుధవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో సిక్కిం ముఖ్యమంత్రి ప్రేమ్‌సింగ్, కర్నాటక హోంమంత్రి పరమేశ్వర కుటుంబ సభ్యులతో వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
బహిరంగ టెండర్ ప్రకటన
నం.8632/S(1)స్టోర్స్/2025, తేది: 05.08.2025
విజయవాడ ఇంజనీర్-ఇన్-చీఫ్ (R&B) Admn. యొక్క కార్యాలయానికి 31.03.2026 వరకు అవసరమైన స్టేషనరీ ఐటమ్‌ల సరఫరా నిమిత్తం ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా కొటేషన్‌లు కోరబడుతున్నవి. సుమారు కొనుగోలు యొక్క ధర: రూ.7,00,000/-. బిడ్ యొక్క ప్రారంభ తేది: 11.08.2025 ఉ.11.00 గం. వద్ద. తదుపరి వివరాలకు www.eprocurement.gov.in.
సం/- డిప్యూటీ ఇంజనీర్-ఇన్-చీఫ్
DIPR.No.17221/CL/Advt/1/1/2022-23, తేది: 06.08.2025

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY
Lenin Center, Governorpet, Vijayawada – 520002 (A.P.)
E-Procurement Short Tender Notice

| NIT Number | Name of the Work |
|---|---|
| 63/MAU61- ADMN0IS (INSS)/7/2025-IS, Dt:05.08.2025 | Supply and Installation of Solar Surveillance Cameras with allied equipment for theft monitoring @ 29 no's of Strategic Locations in Amaravati |

The bid can be downloaded on AP e-procurement portal from 07.08.2025 to 12.08.2025 up to 14.00 Hrs. Due date for submission of Bid is 12.08.2025 up to 15.00 Hrs, Technical bid opening 12.08.2025 @16.00Hrs. For further details Please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in
Sd/- Addl.Commissioner, APCRDA, Vijayawada

కొట్టినప్పుడు వినిపించే ధ్వనిని బట్టి ఆ పాత్ర గట్టిదా, ఒట్టిదా అనే సంగతి తెలిసిపోయినట్లే మనుషులు బుద్ధిమంతులా, మూర్ఖులా అనే విషయం వారి ఉపన్యాసం ద్వారా తెలిసిపోతుంది.

-డెమొస్తనీస్

# ప్రకృతితో చెలగాటమా?

భరత భూమికైనా, విశ్వక్షేత్రానికైనా ప్రకృతి బీభత్సాలు ఉత్పాతాలు కొత్తేమీకాదు. కానీ శరపరంపరగా ఒకదాని వెంట ఒకటి తరుము కొస్తున్నట్లు ఉరుములు మెరుపులతో ఉత్పాతాలు మీదకొచ్చి పడ్తుంటే బాధపడని వారుండరు. యేటా ప్రకృతి బీభత్సాలు జన సందోహాన్ని అతలాకుతలం చేయడం, ప్రభుత్వాలు ఆదుకోవడం సర్వసాధారణంగా జరిగేదే. చడీ చప్పుడు లేకుండా, ఎలాంటి సంకేతాలు అందకుండా అమాంతం ముందుకొచ్చే ఆకస్మిక వరదలు మరీ ప్రమాదం. కార్చిచ్చులూ అంతే ప్రమాదం. ఉత్తరాఖండ్‌పై మంగళవారం విరుచుకుపడిన భారీ వరదలతో ఉత్తరకాశీ అల్లకల్లోలమైంది. గంగోత్రికి వెళ్లే మార్గంలో ఉన్న 'ధరాలీ' గ్రామం తుడిచిపెట్టుకుపోయింది. కుంభ వృష్టికి తోడు మంచు పర్వతాల గ్రేషియర్లు వేడెక్కి కరిగిపోగా పెద్దఎత్తున బయటపడే నీటి ప్రతాపంతో దాదాపు పరిసర ప్రాంతాలన్నీ జలదిగ్బంధంలో చిక్కుకుంటాయి. అక్కడి నైసర్గిక స్వరూపం, వాతావరణ పరిస్థితులు ఇందుకు కారణం. మృతుల సంఖ్య ఐదుగురే అయినా వందలాది మంది వరదల్లో చిక్కుకున్నారు. ఉత్తరాఖండ్ అనగానే వరదలకు ప్రసిద్ధి. వర్షాకాలం, గ్రేషియర్‌ల కరుగుదల, పర్వత ప్రాంతాల్లో అనియంత్రిత అభివృద్ధే భారీ వరదలకు కారణం. ప్రస్తుతం ఎదుర్కొంటున్న భారీ వరదల విషయంలో ముందస్తు హెచ్చరికలు లేవు. పర్యావరణ పరిరక్షణకు తీసుకునే చర్యలేమీ కనపడవు. ఎగువ ప్రాంతాల నుంచి ఒక్కసారిగా ముంచెత్తిన కారణంగా అధికార్లు చేతులెత్తేసారు. ఉత్తరాఖండ్ యేటా ఇలాంటి ప్రకృతి విలయాలను ఎన్నో చూసినా ఈసారి అతిపెద్ద ఉత్పాతాన్నే ఎదుర్కొంది. దేశవ్యాప్తంగా ఇటీవల వచ్చిన సునామీ సంకేతాలు భూకంపాలు, తాజాగా భారీ వర్షాలు, వరదలతో ఆయా ప్రాంతాలు ఇప్పట్లో తేరుకునే పరిస్థితి లేదు. ఉత్తరాఖండ్ విలయంతో 'ధరాలీ' నగరం దాదాపు కనుమరుగైనట్లుగానే ఉంది. శిథిలాల కింద మరికొన్ని ప్రాణాలు కొట్టుమిట్టాడుతున్నాయి. ఖీర్ గంగానది పరివాహక ప్రాంతంలో మంగళవారం ఉదయం మేఘ విస్ఫోటంతో అమాంతం వరదొచ్చి పడింది. బోలెడంత బురదనూ మోసుకొచ్చింది. వరద ఉధృతికి 3,4 అంతస్థుల భవనాలు కుప్పకూలాయి. దాదాపు పాతిక హోటళ్లు కుప్పకూలి, వాటి సామాగ్రి వరదల్లో కొట్టుకుపోయింది. వరదల్లో గల్లంతైన వారి సమాచారం తెలియడం లేదు. వారి ఆవేదన తెలుసుకుని సహకరించే పరిస్థితులు కరువయ్యాయి. హెలికాప్టర్‌ల మీద వెళ్లి ఆహార పదార్థాలు, ప్యాకెట్లు అందించే ఏర్పాటు చేసేందుకు వాతావరణం సహకరించలేనందున సహాయ కార్యక్రమాలు ముందుకు సాగలేదు. కుండపోత వర్షాలతో కొండచరియలు విరిగి పడడంతో 163 రోడ్లు దారులు మూసుకుపోయాయి. దాంతో ఇరుగుపొరుగు రాష్ట్రాలకు వెళ్లే వాహనాలు ఇబ్బందికి గురయ్యాయి. విపత్తులు సంభవించినప్పుడు ఆందోళన పడేవారిని రక్షించడానికి విపత్తుల సంస్థలున్నా, నష్టపరిహారమో, ఆర్థిక సహాయమో అందించగానే ప్రభుత్వ బాధ్యత తీరిపోదు. ప్రకృతి బీభత్సాలను తట్టుకునే స్థాయిలో ఆలోచించాలి. అలాంటి నిర్మాణాలను చేపట్టాలి. అంత తప్ప ఉపద్రవాల నేపథ్యంలో ఊరించే మాటలు చెప్పి ఆనక ఆర్థికభారం సాకుతో మడమ తిప్పటం ఏ మాత్రం మంచిది కాదు. గత యేడాది జూలై 2024లో కేరళ రాష్ట్రం వయనాడ్‌లోనూ ఇలాంటి విలయమే సంభవించింది. కొండచరియలు విరిగిపడ్డాయి. ఎన్నో ప్రాణాలను కబళించింది. 600మందికిపైగా ప్రాణాలు హరించుకుపోయాయి. 2013లో ఉత్తరాఖండ్ వరదలకు భయంకర పరిస్థితులను ఎదుర్కొవాల్సి వచ్చింది. కేదారనాథ్‌ఆలయ సమీపంలోని గ్లేషియర్ సరస్సు ఒక్కసారిగా కూలిపోవడం వల్ల పెద్ద ఎత్తున వరద తాకిడి ఆ ప్రాంతాన్ని ముంచేసింది. 5,700 మందిని పొట్టన పెట్టుకుంది. ఇంకా ఎంతో మంది ఆచూకీ తెలియలేదు. ప్రకృతి బీభత్సాలను ఆపలేం. ప్రాంతమేదైనా భూమ్యాకాశాల మధ్య ఏర్పడే వాతావరణ అలజడులను పరిగణనలోకి తీసుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకోగలిగితేనే అధిక ప్రాణనష్టాన్ని నివారించవచ్చు. సరిగ్గా 20రోజుల నాడు రష్యా కకమ్ చాట్కాలో పెద్దఎత్తున రెక్టర్ స్కేలుపై 8.8 శక్తివంతమైన భూకంపం జరిగింది. జపాన్, హవాయి, రష్యా దేశాలకు సునామీ హెచ్చరికలు వచ్చాయి. వీటి అలలకు ఆయా ప్రాంతాల ఇల్లు నేలమట్టమయ్యాయి. వీటి పునర్నిర్మాణం విషయంలో ప్రభుత్వాలు వంతులుపోతున్నాయని ఆ ప్రాంత సామాజిక వాతావరణ పర్యావరణ విశ్లేషకులు చెప్తున్నారు. ముందు జాగ్రత్త చర్యగా కొన్ని విషయాల్లో జాగ్రత్తలు పడితేనే రాబోయే రోజుల్లో ధన, ప్రాణ నష్టం జరుగకుండా కాపాడుకోవచ్చును. వయానాడ్ ప్రళయం నేర్పిన అనుభవాలు కానీ ఉత్తరాఖండ్ విలయాల నుండి విపత్తు దళాలు, అధికార్లు నేర్చుకున్న అనుభవాలు కానీ మున్ముందు ప్రమాదాలు తప్పించుకోవడానికి ఉపకరిస్తాయి. వాటిని ఆసరాగా ఆధునిక రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి. వచ్చినప్పుడు చూద్దాంలే అన్న ధోరణి ఎవరికీ మంచిది కాదు. కాలయాపన జరిగిన ప్రతిచోట మానవ తప్పిదాన్నే తప్పుపట్టాల్సి ఉంటుంది. అలాంటి పరిస్థితులు తలెత్తకుండా ముందుగానే ఆధునిక భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరముంది. అంతే కాదు 2075నాటికి దక్షిణాది రాష్ట్రాలు, మరికొన్ని ఉత్పాతాలను విలయాలను చూస్తాయని వాటిని తట్టుకోలేకపోవచ్చునని కొందరు శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. ఏమైనా కానీ ప్రత్యేక విపత్తు దళాలను ఏర్పాటు చేసుకోవడం మంచిది. ఆధునిక విధానాల్లో 'రిస్క్యూ' ఆపరేషన్లు నిర్వహించి ప్రజల్ని కాపాడే బాధ్యత తీసుకోవాలి.

ఒక పని అంటే గానీ, లేదా దాని వల్ల కలిగే ఫలితాలంటే గానీ భయపడి, ఆ పని చేయడాన్ని మానుకోవడం చాలా చిన్నతనం.



మహాత్మా గాంధీ

భగవద్భక్తి పుస్తకాలు చదవడం వల్ల రాదు. అందులో చెప్పబడినట్టి ధర్మాలు ఆచరిస్తేనే సార్థకత.



రామకృష్ణ పరమహంస

# ‘చితి’కిపోతున్న చేనేతలకు దిక్కెవరు?

***తెలంగాణలో చేనేత ఉత్పత్తి వెయ్యి కోట్లు ఉంటుంది. ఐదు శాతం జీఎస్టీ భరిస్తే రాష్ట్ర ప్రభుత్వంపై కేవలం 50కోట్ల వరకు భారం పడుతుంది. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని ఈ ప్రభుత్వం నిలబెట్టుకోదా? చేనేత పద్మశాలి వివిధ కార్పోరేషన్లు ఏర్పాటు చేస్తామన్న ముఖ్యమంత్రి ఇప్పటివరకు ఎందుకు చేయడంలేదు. రాష్ట్ర శాసనసభలో 2024-25లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో 187కోట్లు మాత్రమే ఇందులో ఉద్యోగుల జీతభత్యాలు, కార్యాలయాల ఖర్చులు పోను మిగిలేది అంతంత మాత్రమే! ఇలా అయితే చేనేతరంగం ఎలా అభివృద్ధి చెందుతుంది? లిక్కర్ పాలసీ ఏర్పాటు చేసిన ప్రభుత్వం చేనేత రంగానికి ప్రత్యేకపాలసీ, చేనేత సంక్షేమ నిధి, చేనేతకు సం॥36 వేల పెట్టుబడి సహాయం అందించాలి.***



డా॥ చిక్కా దేవదాసు

పడుగు, పేకల బతుకులు విచ్ఛిన్నమై విలవిల్లాడుతున్నాయి. పట్టించుకునేవారి కోసం ఎదురుచూస్తున్నాయి. విదేశీ వస్త్రాలను బహిష్కరించి స్వదేశీ వస్త్రధారణను ప్రోత్సహించాలనే సదుద్దేశంతో ప్రభుత్వాలు జాతీయచేనేత దినోత్సవాలను జరుపుతున్న వేళ చేనేతల ఆక్రందనలను గుర్తించి చేనేతల బతుకులను బాగు చేయాల్సిన అవశ్యకత ఉంది.

వ్యవసాయ రంగం తర్వాత లక్షలాది ప్రజలకు ప్రత్యక్షంగా పరోక్షంగా చేనేత రంగం దేశంలో 30 లక్షల చేనేత మగ్గాలపై దాదాపు కోటిమంది చేనేత కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఉంది. ఎలాంటి విద్యుత్ వినియోగం లేకుండా మానవ శ్రమ సృజనాత్మక ఆలోచనతో మనిషి తన చేతుల ద్వారానే పనిచేస్తూ వస్త్రాని తయారు చేస్తారు. పత్తి ద్వారా నూలు వడికి సహజ రంగుల అద్దకంతో పూర్తిస్థాయి ప్రకృతి సహజ సిద్ధమైన సృజనాత్మకత పెట్టుబడిగా చేనేత కార్మికులు తమ సున్నితమైన చేతులతో వేలాది దారాలను క్రమపద్ధతిలో పేర్చి వస్త్రాన్ని తయారు చేస్తారు. చేనేతరంగం కేవలం వస్త్రాల తయారీకి కాకుండా పర్యావరణాన్ని రక్షించ దానికి చేనేత కార్మికుడు ఎంతగానో దోహదపడతాడు. చేనేత కార్మికులను పర్యావరణవేత్తలుగా గౌరవించాల్సిన సమయం ఆసన్నమైంది. చేనేత వస్త్రాల తయారీలో సహజ నూలు ఉపయోగించటం వలన సింథటిక్ బట్టల తయారీలో ఉపయోగించే హానికరమైన రసాయనాలు చేనేత వస్త్రాలకు అవసరం ఉండదు. తద్వారా పర్యావరణ కాలుష్యం తగ్గుతుంది. చేనేత వస్త్రాలు నేలలో సులభంగా కలిసిపోతాయి. దేశ వస్త్ర ఉత్పత్తులలో తెలంగాణ చేనేత వస్త్రోత్పత్తులకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. రంగుల అద్దకం, ప్రింటింగ్, డిజైన్లు మొదలైన నైపుణ్యతతో ఆధునిక మార్కెట్లో సైతం పోటీ పడుతున్నారు. తెలంగాణ చేనేత కార్మికులు తరతరాల వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని ప్రజల అవసరాలు, అభిరుచులకు అనుగుణంగా వస్త్రోత్పత్తులు చేస్తూ తమ నైపుణ్యాన్ని ద్విగుణీకృతం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కాకతీయుల పరిపాలనతోపాటు అనేక సంస్థానాల మూలంగా చేనేత వస్త్రోత్పత్తులకు చేనేత కళకు మంచి ప్రోత్సాహం లభించింది. ఆ తరువాత నిజాం పరిపాలన చేనేత వస్త్రాల ఉత్పత్తులలో అనేక మార్పులు తెచ్చి అరబ్ దేశాలకు ఎగుమతి చేయడానికి తేలియా రుమాళ్లను ప్రోత్సహించింది. నూలు సరఫరా కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయబడ్డాయి. అగ్గిపెట్టెలో ఇమిడే ఆరు గజాల చీర అతి సున్నితంగా వస్త్రం తయారు చేయగల నైపుణ్యం, ఎటువంటి చిత్రాన్నైనా చూసి దానిని వస్త్రంపై నేయటం తెలంగాణ చేనేత నేతగాళ్ల సొంతం. తెలంగాణ రాష్ట్రంలో చేనేతన్నల జీవితాలు అత్యంత దుర్భరంగా, దయనీయంగా మారిపోయాయి. నేడు చేనేత రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటుంది. చేనేత మగ్గాన్ని నమ్ముకొని బతుకీడుస్తున్న నేతన్నలు పని లేక పస్తులుంటూ, ఆకలిచావులు ఆత్మహత్యలకు గురిఅవుతూ తరతరాల నుంచినమ్ముకున్న చేనేతమగ్గం నేతన్నల పాలిట ఉరిగా మారింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినాక చేనేత రంగం చేనేతన్నల కుటుంబాల జీవితాలలో వెలుగులు నిండుతాయని, ప్రభుత్వం ద్వారా అభివృద్ధి చెందుతామని కోటి ఆశలతో చేనేత కార్మికులు ఎదురుచూశారు. కానీ ఆ విధంగా జరగకపోగా వారి పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. పాలకుల అలసత్వం, అవినీతి, వివక్షతో పూర్తిగా చేనేత రంగాన్ని సమస్యల సుడిగుండంలో నెట్టివేయబడినది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం తమ ఇమేజ్ గొప్పతనం పెంచుకోవడానికే ఉపయోగించుకున్నది తప్పితే చేనేతరంగానికి చేసింది ఏమీలేదు. తెలంగాణ రాష్ట్రంలో చేనేతరంగం ప్రస్తుతం కొనఊపిరిలో ఉంది.



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే చేనేత రంగం చేనేత కార్మికుల బతుకులలో వెలుగులు నిండుతాయి అనుకుంటే గత బిఆర్ఎస్ ప్రభుత్వం బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వానికి చేనేత కార్మికులపై చిత్తశుద్ధి ఉంటే చేనేతను జౌళిశాఖ నుండి విడదీసి చేనేతకువెంటనే ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేసి రెండువేల కోట్లు బడ్జెట్లో ప్రవేశపెట్టి విడుదలచేయాలి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20నెలలు గడుస్తున్నా నేతన్నల ఉపాధి కల్పన కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలోనే ఆర్థిక ఇబ్బందులతో పాటు ఉపాధి లేకపోవడం వలన దాదాపు 36 మంది చేనేత కార్మికులు బలవన్మరణాలకు పాల్పడ్డారు. ఇప్పటివరకు బాధిత కుటుంబాలకు ప్రభుత్వం సహాయం అందజేయలేదు. ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు తక్షణమే పది లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలి. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 36 నెలలు ఉన్న 'చేనేతకు చేయూత పొదుపు' పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు నెలలుగా నిలిపివేసి నేడు 24 నెలలకు కుదించి కొత్తగా 'థ్రిఫ్ట్ పథకం' ప్రవేశపెట్టినట్లు ప్రకటించడం, గత ప్రభుత్వహయాంలో ఉన్న 'నేతన్న బీమా' పథకాన్ని 'నేతన్న భద్రత' పథకంలో వయో పరిమితి పొడిగించిందే తప్ప చేసింది ఏమీలేదు. పథకం పేరు మారిందంతే. గత బిఆర్ఎస్ ప్రభుత్వం యారన్ (నూలు) సబ్సిడీ పథకంలో ఉన్నలోపాల కారణంగా నగదు బదిలీ ద్వారా నేతకార్మికులకు 2000 రూపాయలు, అనుబంధ కార్మికుడికి 500రూపాయల చొప్పున గత ప్రభుత్వం 2024 అక్టోబర్, నవంబర్ నెలలు ఇచ్చింది. కానిఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 2024 డిసెంబర్ నుండి 2025 డిసెంబర్ వరకు సంవత్సర కాలం నుండి నూలు నగదు పథకాన్ని నిలిపివేసింది. ఇప్పుడు కొత్తగా చేనేత కార్మికుడికి 18 వేల రూపాయలు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం హాస్యాస్పదంగా ఉంది. గతంలో సంవత్సరానికి రూ.24 వేలు వచ్చే పథకాన్ని రూ.18 వేలకు తగ్గించి కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికులను మరోమారు మోసం చేసింది. అయినా ఈపథకం ఇప్పటివరకు అమలు కాలేదు. ప్రభుత్వం ప్రకటించిన 'చేనేత అభయ హస్తం' పథకాలు కొత్తవి కావు. గతంలో ఉన్న పథకాల పేరు మార్చి కోతలు విధించి పాత సీసాలో కొత్త సారా అన్న చందాన గొప్పలు చెప్పుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను, అధికారంలోనికి వచ్చిన తర్వాత ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ చేనేత రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న నేతన్నలకు ఉపాధి కల్పన కోసం మహిళా స్వయంసహాయక గ్రూపులో ఉన్న మహిళలకు సంవత్సరానికి రెండు చీరలు చొప్పున ఇస్తామని వాటిని తెలంగాణ రాష్ట్రంలోనే ఉత్పత్తి చేయించి కార్మికులకు ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి ఇంతకాలం గడిచినా ఎందుకు ఆ పథకాన్ని అమలుచేయలేదు. చేనేత కార్మికులపై ఉన్న రూ.33 కోట్లు రుణాలను మాఫీచేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి సంవత్సర కాలం గడిచినా రుణాలు మాఫీ చేయలేదు? చేనేత కార్మికులకు లక్షరూపాయల రుణమాఫీ ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలి. 12సంవత్సరాలు గడిచిపోతున్నా ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు టెస్కోకు ఎన్నికలు నిర్వహించి పాలకవర్గాలను ఏర్పాటు చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు ఎన్నికలు నిర్వహించి పాలకమండళ్ళను ఏర్పాటు చేయడం లేదు? భారత్ జోడోయాత్రలో భాగంగా రాహుల్ గాంధీ జడ్చర్ల బహిరంగ సభలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి రాగానే చేనేత కార్మికులపై, ఉత్పత్తులపై పడే జీఎస్టీని ప్రభుత్వమే భరిస్తుందనిచెప్పిన ముఖ్యమంత్రిరేవంత్‌రెడ్డి ఎందుకు విస్మరించారో. తెలంగాణలో చేనేతఉత్పత్తి వెయ్యి కోట్లు ఉంటుంది. ఐదుశాతం జీఎస్టీ భరిస్తే రాష్ట్ర ప్రభుత్వంపై కేవలం 50కోట్ల వరకు భారం పడుతుంది. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని ఈ ప్రభుత్వం నిలబెట్టుకోదా? చేనేత పద్మశాలి వివిధ కార్పోరేషన్లు ఏర్పాటు చేస్తామన్న ముఖ్యమంత్రి ఇప్పటివరకు ఎందుకు చేయడంలేదు. రాష్ట్ర శాసనసభలో 2024-25లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో 187 కోట్లు మాత్రమే ఇందులో ఉద్యోగుల జీతభత్యాలు, కార్యాలయాల ఖర్చులు పోను మిగిలేది అంతంత మాత్రమే! ఇలా అయితే చేనేతరంగం ఎలా అభివృద్ధి చెందుతుంది? లిక్కర్కు పాలసీ ఏర్పాటు చేసిన ప్రభుత్వం చేనేత రంగానికి ప్రత్యేకపాలసీ ఏర్పాటుచేయాలి. ప్రభుత్వం మనదేశంలో మాత్రం చేనేతను ప్రోత్సహించడంలో నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తోంది. దేశవిదేశాల్లో గౌరవప్రదమైన జీవితాన్ని గడిపే అవకాశాన్నిచ్చేందుకు ప్రభుత్వామే ముందుకు రావాలి. చేనేతల అభివృద్ధికి నడుం కట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ●

# మానసిక వికలాంగులకు రాయితీలు కల్పించాలి

ఆళవందార్ వేణు మాధవ్

భారత పార్లమెంట్ ద్వారా ప్రజల హక్కులను కాపాడటానికి చట్టాలు రూపొందించబడినవి. వీటిలో కార్మికులు స్త్రీలు, బాలలు, వృద్ధులకు ప్రత్యేక హక్కులు కల్పించబడినవి. వికలాంగుల హక్కుల చట్టం ప్రకారం సమాన హక్కులు, సమాన అవకాశాలు, గౌరవం, వివక్షత నిరోధించడానికి "వికలాంగుల హక్కుల చట్టం2016ను పార్లమెంట్ ఆమోదించింది. ఈచట్టం ప్రకారం అంధత్వం, దృష్టి లోపం, కుష్టు, వినికిడి లోపం, చలనం లేని వైకల్యం, మానసిక వైకల్యం, మానసిక అనారోగ్యం లాంటి లోపాలు గుర్తించబడినవి. ఈ లాంటి లోపాలున్న వ్యక్తులకు ప్రభుత్వాలు, ప్రభుత్వ సంస్థలు వారికి సమాజంలో ప్రత్యేక గుర్తింపు కల్పించే బాధ్యత కలదు. 2014 సంవత్సర ఒక నివేదిక ప్రకారం తెలంగాణ మొత్తం రాష్ట్ర జనాభాలో 12.2శాతం వికలాంగుల సంఖ్య ఉందని ఒక అంచనా. వికలాంగులు మానసికంగా కృంగి పోకుండా వారి మనో వికాసం కొరకు, రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక పునరావాసం కొరకు పింఛన్, ఇతరులపై ఆధారపడకుండా ఉన్నత విద్యలో రిజర్వేషన్లు, రైలు, బస్సులలో ప్రత్యేక రాయితీలు, బ్యాంక్, పోస్ట్ ఆఫీసులలో ప్రత్యేక క్యూలైన్ వసతి కల్పించింది. వికలాంగులు అనగానే ప్రజల మనస్సులో తళుక్కున మెరిసేవారు అంధులు, బధిరులు మాత్రమే. పుట్టుకతో కొంతమంది మానసికంగా శారీరక ఎదుగుదల లేని చాలామంది సమాజం, కుటుంబంలో ఆదరణ లేక ఇతరులకు చెప్పుకోలేని స్థితిలో జీవిస్తున్నారు. ఇలాంటివారిని ప్రభుత్వం, ప్రభుత్వ సంస్థలు గుర్తించి వారికి అవకాశాలు కల్పిస్తున్నాయి. మానసిక వికలాంగులలో మానసిక వైఫల్యం, మానసిక అనారోగ్యం అనే రెండు రకాలు. వీటిలో మానసిక వైఫల్యం పుట్టుకతోవచ్చేది. రెండవది వారు జీవించే స్థితిలో ఉంది. నేడు ఎక్కువగా మానసిక అనారోగ్యంతో బాధ పడుతున్నారు. చదువుల కొరకు తల్లితండ్రులు, విద్యాసంస్థల ఒత్తిడి, ప్రేమ వైఫల్యం, నిరుద్యోగం, పేదరికం, ఐ.టి రంగాల్లో పనిభారం, మాదక ద్రవ్యాల సేవనం, రోడ్డు, రైలు ప్రమాదాల వలన కూడా మానసిక అనారోగ్యం పాలై ఎటువంటి గుర్తింపు, ఆదరణ లేక జీవచ్ఛవాలుగా జీవిస్తున్నారు. వీరికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఎటువంటి సౌకర్యాలు లభించుట లేదు. రైల్వేలలో అన్ని రకాల వికలాంగులతో పాటు వారి అనుచరులకు కూడా రాయితీలు కల్పిస్తున్నారు. తెలంగాణా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సులలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, విద్యార్థులకు వికలాంగులకు, విలేఖరులకు, బస్‌పాసులు ఇస్తూ రాయితీలు ఇస్తుంది. నగరాల్లో ఉన్న నిపుణుల వద్దకు మానసిక రోగులు చికిత్సకొరకు రావడం ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. పార్లమెంట్ ఆమోదించిన వికలాంగుల చట్టం2016 ప్రకారం మానసిక అనారోగ్యంతో బాధ పడే వారికి రాయితీలు ఇవ్వాలి. దేశంలో అత్యున్నత పార్లమెంట్‌లో ఆమోదించిన చట్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖచ్చితంగా అమలు పరచాలి. కావున తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నడిపే బస్సులలో మానసిక వైకల్యం గల వారితో పాటు మానసిక అనారోగ్యంతో బాధ పడే వారికి కూడా ప్రత్యేక పాసులు, రాయుతీల్చి ఆదుకోవాలి. ●

# ప్రజావాక్కు



## కార్టూన్‌లతోనే సినిమాలు బావున్నాయి

ఆస్తులు అమ్మి, వస్తువులు తాకట్టు పెట్టి ఒక భక్తికి సంకేతంగా నిష్ఠతో, మన ధర్మం గొప్పతనాన్ని అద్భుతంగా మలచిన ఇతివృత్త సంచలనమే ఈ మహావతార్ నరసింహ చిత్రం. ఆమధ్య ఇలాంటి చిత్రమే హనుమాన్. నిజంగా పెద్ద పెద్ద డైరెక్టర్లు తియ్యలేని విధంగా ఈ యువ డైరెక్టర్ అశ్విని కుమార్ అద్వితీయంగా మలిచాడు. కొన్ని కొన్ని చిత్రికరణలు చాలా బావున్నాయి. భూదేవి ఆవిర్భావం, నృసింహ స్వామి యుద్ధం, ముద్దులొలుకు ప్రహల్లాదుని భక్తి, పాటలు, ఒక విభాగం ఏమిటి అన్ని విభాగాలలో ఫస్టు ప్రైజ్ కొట్టేసింది. ఇది సకుటుంబంగా మన వళ్లతో కూడా చూసే చిత్రం అనడంలో సందేహం లేదు. హీరోలతో కాకుండా ఈలా కార్టూన్‌లతోనే బావున్నాయి అనిపించిందనుటలో సందేహము లేదు.

- గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

## దొంగకంపెనీల పేరుతో మోసం

దొంగ కంపెనీ పేర్లతో హెచ్‌వన్‌బి వీసాలు, అనేక లక్షలు తీసుకుని అక్కడ ఎమ్ఎస్‌లు చేయించి చివరికి జాబ్ దగ్గర వచ్చేసరికి చేతులుఎత్తి జారిపోయే జనాలు. మొన్న టార్గెట్ అనే అమెరికన్ మాల్‌లో పద్నాలుగు వందల సరుకు దొంగిలించి పట్టుబడి బేడీలు రుచి చూసిన మహాతల్లులూ, డాక్టర్ అయినా డ్రగ్ మాదిరి మందులిస్తూ దొరికి కటకటాలు లెక్కపెట్ట పోయే మహానుభావుల్లు అమెరికాలో తయారౌతుంటే "మీరు మాకొద్దు.. మీ దేశానికి పోండి" అని పంపించారు. ఇవే ఇలాగే కొనసాగితే అందర్నీ షిప్పుల్లో పంపడం తథ్యం.

- ఎం.రంగరాజు, నల్గొండ

## ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలి

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని పాత వ్యవసాయ మార్కెట్ ఆవరణలో 2021లో అప్పటి ప్రభుత్వం సుమారు మూడు కోట్ల రూపాయల నిధులతో మంజూరు చేసిన ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ కాంప్లెక్స్ నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయింది. గతంలో శంకుస్థాపన చేసిన ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభమైనప్పటికీ, మధ్యలోనే ఆగిపోవడంతో మొత్తం పిచ్చి మొక్కలతో నిండిపోయినిరుపయోగంగా మారింది. ఈప్రాంతం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతోంది.

- కామిడి సతీష్ రెడ్డి, జమ్మికుంట

## పిఎం కిసాన్ కార్యక్రమాలను పటిష్టం చేయాలి

పీఎం కిసాన్ లాంటి కార్యక్రమాలను మరింత పటిష్టంగా అమలు చేయడం అవసరం. మరింత సహాయత రైతన్నలకు అవసరం. ఇంకా చెప్పాలి అంటే పీఎం కిసాన్ లాంటి కార్యక్రమంను మరింత విస్తృతం చేయాలి. అందులోని సాంకేతిక సమస్యలను తొలగించి మరింత మందికి సహాయం చేయాలి. ఇక దానితో పాటు పీఎం గోకుల్‌మిషన్‌ను మరింత ప్రోత్సాహకాలు అందించి మరింత పాడిని పెంచాలి. ఇవి చేయడంతో ప్రాథమిక రంగం అందులో వ్యవసాయ రంగం ఎక్కువ వృద్ధి చెందే అవకాశం ఉంటుంది. ప్రాథమిక రంగ అభివృద్ధే దేశ ప్రగతికి సోపానంగా నిలువనుంది.

-భారత అవినాష్, జనగామ

## చిన్నారులపై లైంగిక దాడులను అరికట్టాలి

సమాజంలో చిన్నారులు భవిష్యత్తు పౌరులు మాత్రమే కాదు, నేటి బాధ్యతగా కూడా భావించాలి. కానీ ఇటీవల చిన్నారులపై లైంగిక దాడుల సంఖ్య ప్రమాదకరంగా పెరుగుతోంది. యునిసెఫ్ నివేదిక ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 53శాతం బాలికలు లైంగిక వేధింపులకు గురవుతుండగా, వాటిలో 90శాతం దాడులు కుటుంబసభ్యులు లేదా పరిచయస్తులచే జరుగుతుండటం మన మానవత్వాన్ని కలవరపెడుతోంది. ఇలాంటి దాడులు పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని బాగా దెబ్బతీస్తున్నాయి. బాధితులు భయంతో మౌనంగాఉంటూ జీవితాంతం ఆ గాయాలతోనే బతకాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. అంతేకాదు, మత్తు పదార్థాలు, అసభ్య వీడియోలు, సోషల్ మీడియా వల్లనూ బాలబాలికలు ప్రమాదంలో పడుతున్నారు. పోక్సో చట్టం వంటి చట్టాలున్నా, అమలు లోపం వల్ల నేరగాళ్లకు శిక్షలు పడటం అరుదుగా మారింది. న్యాయ వ్యవస్థ వేగంగా స్పందించాలి. సమస్య పరిష్కారానికి కొన్ని కీలక చర్యలు అవసరం.

-సి. హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## తెలంగాణకు నీళ్ల శాతం పెంచాలి


గోదావరి బనకచర్ల వివాదం ముదిరి పాకాన పడుతోంది. ఈ బేసిన్‌ల గురించి రైతులు కూడా తెలుసుకుంటున్నారు. చైతన్యవంతులు అవుతున్నారు. అది తెలంగాణ ఉద్యమం ద్వారా వారికి వచ్చిన చైతన్యం ఎందుకంటే ఉద్యమ నినాదమే నీళ్ళ, నిధులు, నియామకాలు కావున ఈ నీళ్లు తెలంగాణకే ప్రాణావసరం. తెలంగాణలో గోదావరి 79 శాతం కృష్ణ 68 శాతం పారుతుంది. పారకం ఆధారంగా నీళ్లు ఇచ్చిన తెలంగాణలో గోదావరిలో నీటి వాటా ఎక్కువగా దక్కాలి.

-కె.రామకృష్ణ, హైదరాబాద్

# అట్టడుగు వర్గాలకూ రిజర్వేషన్ ఫలాలు

యం.అర్జున్

చారిత్రకంగా భారతీయ సమాజం కుల వ్యవస్థ ఆధారంగా శతాబ్దాలుగా నిర్మితమై ఉంది. ఇది సామాజిక, ఆర్థిక, రాజకీయ గతిశీలతలను ప్రభావితం చేస్తున్నది. ఈ వ్యవస్థను ప్రస్తుతం ఓపెన్ కేటగిరీ (ఒసి), వెనుకబడిన కులాలు (బిసి లేదా ఓబిసి), షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) అనే వర్గాలుగా విభజించారు. బ్రిటిష్ పాలనా కాలంలో 1881 నుండి 1931 వరకు నిర్వహించిన జనగణనలు కుల ఆధారిత జనాభా వివరాల్ని సేకరించాయి. కానీ స్వాతంత్రం వచ్చిన నాటి నుండి 2011 వరకు జరిగిన జనాభా లెక్కల్లో కులాల వివరాల్ని నమోదుచేయలేదు. కాబట్టి ఆయా సామాజిక వర్గాల వారీగా ఖచ్చితమైన జనాభా శాతాలపై స్పష్టత లేదు. స్వాతంత్ర్య అనంతరం భారత ప్రభుత్వం కుల గణనను నిలిపివేసి, పదేళ్ళకోసారి చేసే జనగణనలో ఎస్సీ, ఎస్టీ గణనపై దృష్టి సారించింది. దీని వల్ల ఒసి, ఒబిసి జనాభా డేటా లభ్యత పరిమితమైందని చెప్పవచ్చు. ఒసి, బిసిల గుర్తింపు సామాజిక, ఆర్థిక స్థితిగతులపై ఆధారపడి ఉంటుంది. ఒసి కేటగిరి సాధారణంగా బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులతో పాటు రిజర్వేషన్ ప్రయోజనాలు పొందని ఇతర కులాల్ని కూడా సూచిస్తుంది. బిసి లేదా ఒబిసిలు సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతులుగా రాజ్యాంగం ఆర్టికల్ 15(4) కింద నిర్వచించబడ్డాయి. కానీ, కుల వర్గీకరణలో కొంత సంక్లిష్టత నెలకొని ఉంది. కేంద్ర జాబితాలో ఒబిసిలుగా గుర్తించబడిన కొన్ని కులాలు వివిధ రాష్ట్రాలలో ఒసి, ఎస్సీ, లేదా ఎస్టీలుగా వర్గీకరించడ్డాయి. ఉదాహరణకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1970వ దశకంవరకు బిసి జాబితాలో లంబాడా సామాజిక వర్గాన్ని ఎస్టీజాబితాలో చేర్చడం జరిగింది. ఒబిసిలను ఏ, బీ, సీ, డీ, ఈ గ్రూపులుగా విభజించారు. తెలంగాణలో మున్నూరు కాపులు బిసి జాబితాలోఉంటే ఆంధ్రప్రదేశ్‌లో కాపులు ఒసి జాబితాలో ఉన్నారు. కర్ణాటకలో రెడ్లు బిసి జాబితాలో ఉంటే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఒసిలుగా ఉన్నారు. ఇలా వివిధ కులాలు కేంద్ర, రాష్ట్రాల జాబితాలు వేర్వేరుగా ఉండటం వల్ల ఒక రాష్ట్రంలో ఒసిలుగా ఉన్నవారు, మరొక రాష్ట్రంలో బిసిలు జాబితాలో ఉన్నారు. ఇక్కడే అసలు దేశంలో ఒసిలెవరు? బిసిలెవరు అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. జన్మ ద్వారా వచ్చిన కులాన్ని మార్చడం సాధ్యం కాదు కానీ, వారి సామాజిక, ఆర్థిక, రాజకీయ వెనకబాటు ఆధారంగా వారికి రిజర్వేషన్ కల్పించి వారి పురోభివృద్ధికి చర్యలు తీసుకోవడం అనివార్యం. అందుకే ప్రభుత్వం కుల, మత, వర్గాలకు అతీతంగా బిసి, ఎస్సీ ఎస్టీ వర్గాలతో పాటు వారి రిజర్వేషన్ ప్రయోజనాలకి భంగం కలగకుండా ఒసిల్లో ఉన్న పేదలకు కూడా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కల్పించింది. రిజర్వేషన్ మినహాయించిన తర్వాత మిగిలిన ఓపెన్ కేటగిరీలో అన్ని సామాజిక వర్గాల వారు సమానంగా పోటీ పడే అవకాశం ఉంటుంది. ఈ అంశంపై సుప్రీం కోర్టులో వాదనలు జరిగినప్పుడు ఈ చట్టానికి అనుకూలంగా తీర్పు రావడం గమనార్హం. 1953



లో ఏర్పాటైన కాకా కలేల్కర్ కమిషన్‌దాదాపు రెండు వేలకు పైగా వెనుకబడిన కులాలను గుర్తించింది. కానీ దాని సిఫార్సులు అమలు కాలేదు. 1979లో ఏర్పాటైన మండల్ కమిషన్ దాదాపు మూడు వేల కులాలను ఒబిసిలుగా వర్గీకరించి, 27శాతం రిజర్వేషన్‌ను కేంద్రప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా సంస్థలలో సిఫారసు చేసింది. 1990లో వి.పి.సింగ్ ప్రభుత్వం ఈ సిఫారసును అమలు చేసింది. ఇది దేశవ్యాప్తంగా రాజకీయ చర్చలకు కేంద్ర బిందువుగా మారింది. 1992లో ఇందిరా సాహ్నీ కేసులో సుప్రీంకోర్టు 27శాతం రిజర్వేషన్‌ను సమర్థించి, క్రీమీ లేయర్‌ను మినహాయించాలని ఆదేశించింది. తదనంతరం, ఈ రిజర్వేషన్ ప్రభుత్వ విద్య, ఉద్యోగ అవకాశాలకు విస్తరించబడింది. రిజర్వేషన్ విధానం ఒబిసిలకు విద్య, ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించింది. అయితే, రాజకీయ రిజర్వేషన్ల విషయంలో ఎస్సీ, ఎస్టీలకు ఉన్నట్లు ఒబిసిలకు చట్ట సభల్లో ప్రత్యేక కోటా లేదు. భారతీయ సమాజంలో ఎస్సీ, ఎస్టీలతో పోల్చితే కొంతవరకు సామాజికంగా, ఆర్థికంగా బిసిలు పురోభివృద్ధి సాధించినందున ఎస్సీ, ఎస్టీ వర్గాలకు దాదాపు జనాభా శాతానికి సమానంగా రిజర్వేషన్ కల్పించినప్పటికీ, బిసి జనాభా దామాషా ప్రకారం వారికి రిజర్వేషన్ కల్పించి ఉండక పోవచ్చు. సమకాలీన సందర్భంలో, కుల గణన అనేది ఒక కీలక అంశంగా మారింది. ఈ సారి జరగనున్న జనగణనలో కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈగణన ఆయా సామాజిక వర్గాల జనాభా, ఆర్థిక స్థితిగతులపై స్పష్టతనిచ్చే అవకాశం ఉంటుంది. ఆయా సామాజిక వర్గాలకి పూర్తిస్థాయిలో రిజర్వేషన్ ఫలాలు అందాలంటే క్రీమీ లేయర్ని పకడ్బందీగా అమలు చేయాల్సి ఉంటుంది. ఆర్థికంగా స్థిరపడిన సామాజిక వర్గాలు తరతరాలుగా రిజర్వేషన్ ప్రయోజనాలను పొందడం వల్ల, నిజంగా వెనుకబడిన సమూహాలకు అవకాశాలు తగ్గుతున్నాయనే విమర్శలు కూడా ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం క్రీమీ లేయర్ ఆదాయ పరిమితిని సమీక్షించడంద్వారా రిజర్వేషన్ ఫలాల్ని అట్టడుగు వర్గాలకు అందించే ప్రయత్నం చేయవచ్చు. రాష్ట్రాలకు ఒబిసి జాబితాలను నిర్వహించే అధికారం 2021లో 105వ రాజ్యాంగ సవరణ ద్వారా పునరుద్ధరించబడింది, కానీ రాజ్యాంగం ప్రకారం జనగణన చేసే అధికారం కేంద్ర ప్రభుత్వం వద్దనే ఉంది. ఒసి, బిసిల గుర్తింపు భారతీయ సమాజంలో సామాజిక న్యాయం, అవకాశాల కల్పనలో కీలకమైన అంశం. వివిధ రాష్ట్రాలలో కుల వర్గీకరణల సంక్లిష్టత, ఓటు బ్యాంకు రాజకీయాలు, క్రీమీ లేయర్ వంటి సవాళ్లు సామాజిక న్యాయ సాధనలో అడ్డంకులుగా ఉన్నాయి. వచ్చే జనగణన ఫలితాలు ఈ సవాళ్లను అధిగమించి, సమానత్వం, సామాజిక న్యాయ సాధనకు దోహదపడాలి. ప్రపంచీకరణ నేపథ్యంలో మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలుగా మారుతున్నాయి. ఈ రోజుల్లో కూడా దేశవ్యాప్తంగా ఒసి వర్గంలో కొన్ని కులాలు, బిసిహోదాను, బిసి వర్గంలో ఉన్నకులాలు ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గంలో చేర్చమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మీద ఒత్తిడి చేస్తున్న సంఘటనలు నిత్యకృత్యమయ్యాయి. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 78 ఏండ్లు అయినా అట్టడుగు ప్రజలకు ఇంకా పూర్తిస్థాయిలో రిజర్వేషన్ ఫలాలు అందట్లేదు అంటే చట్టాలను పున సమీక్షించుకోవడం కన్నా ముందు క్షేత్రస్థాయిలో వాటి అమలు తీరుపైన ప్రభుత్వాలు, పౌర సమాజం దృష్టి సారించాలి. ●

మన వి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# విజయవాడ వార్త

## సిఎం సహాయనిధి ఎల్వోసీలు అందచేత



**గుంటూరు,ఆగస్టు 6,ప్రభాతవార్త ప్రతినిధి :** వైఎస్సార్ కడప జిల్లా చిన్నమండెం మండలం చెందిన షేక్ షాజహాన్ కు అత్యవసర వైద్య చికిత్స అవసరమైన నేపథ్యంలో, రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి చొరవతో జగదీష్ న్యూరో కేర్ ఆసుపత్రిలో చికిత్స కోసం సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.70,000 మంజూరు చేయడం జరిగింది. చెక్కును బాధితుడి కుటుంబ సభ్యులకు మంత్రి క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గారికి షాజహాన్ కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

### విద్యుత్తు సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలి

## స్మార్ట్ మీటర్లను తొలగించాలి

**వత్సవాయి, ఆగష్టు 6, ప్రభాతవార్త :** ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలని స్మార్ట్ మీటర్లను తొలగించాలని వత్సవాయి మండల విద్యుత్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి




అనంతరం వినతిపత్రం అందచేశారు. ఆ క్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు సిహెచ్ హనుమంతరావు సిఐటియు మండల కార్యదర్శి బి.రాము మాట్లాడుతూ ప్రతి ఇంటిలో దోపిడికి ఆస్కారం కలిగించే విధంగా ఆదాని విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగించి ప్రజలపై భారం మోపుతున్నారన్నారు. మోడీ ప్రభుత్వానికి లొంగి స్మార్ట్ మీటర్లకు వైసిపి ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుని అదాని సంస్థకు టెండర్లను కట్టబెట్టి భారీ కుంభకోణానికి పాల్పడినట్లు పేర్కొన్నారు. ఆనాడు స్మార్ట్ మీటర్లను పగులగొట్టాలని పిలుపునిచ్చిన మీరు ఈనాడు మీటర్లను బిగించాలని ఆదేశాలు ఇవ్వడం, ఒప్పందాలను రద్దు చేయకుండా కొనసాగించడం రాష్ట్ర ప్రజలకు నమ్మకద్రోహం చేయడమేనని పేర్కొన్నారు. దీన్ని మేము వ్యతిరేకిస్తున్నాము. పాత మీటర్లను కొనసాగిస్తూ, పాత రీడింగ్ పద్ధతినే అమలు చేయాలని గృహాలకు స్మార్ట్ మీటర్లు పెట్టవద్దని సర్దుబాటు చార్జీలు పూర్తిగా రద్దు చేసి బిల్లులు తగ్గించాలని వారు కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె.కొండయ్య, కౌలు రైతు మండల అధ్యక్షులు కందుల కోటయ్య, వై వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## దేశ ఆర్థిక భద్రతకు ఎల్ఐసి తోడ్పాటు




**తిరువూరు, ఆగష్టు 6, ప్రభాతవార్త :** ఎల్ఐసి శాటిలైట్ కార్యాలయం తిరువూరులో ఏర్పాటు చేసి 17 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం నిర్వహించిన 17వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సీనియర్ డివిజనల్ మేనేజర్ జి సుధాకర్ బాబు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశ ఆర్థిక భద్రతకు ఎల్ఐసి ఎంతో తోడ్పాటు ఇస్తున్నారు. ఎల్ఐసి ఏజెంట్లు కూడా ప్రజల ఆర్థిక అవసరాలకు దండగా నిలుస్తూ దేశాభివృద్ధిలో కీలక భాగస్వాములుగా ఉంటూ ప్రజలతో కలిసిమెలిసి ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఆ క్రమంలో కేక్ కట్ చేసి శాటిలైట్ కార్యాలయం వార్షికోత్సవం సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ రమేష్ ఏర్పాటు చేసిన కాంపిటేషన్‌కు అనుగుణంగా పాలసీలు చేసిన ఏజెంట్లను ఘనంగా సన్మానించారు.

## ఘనంగా దర్గా ఖాదర్ ఔలియా వారి చాన్‌కేదస్ లంగర్ షరీఫ్



**అమరావతి, ఆగష్టు 6, ప్రభాతవార్త :** హుజూర్ హజరత్ ఖాదర్హ ఖాదర్ ఔలియా వారి ఆధ్యాత్మిక వారసులు ప్రియశిష్యులు అలుపెరుగని అన్నదాత నకీబుల్ ఔలియా పీర్ ఓ ముర్షీద్ హుజూర్ హజరత్ సూఫీ ముహమ్మద్ అతాఫుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ బొగ్గాది బాబా వారి దివ్య ఆశీస్సులతో గుంటూరు జిల్లా వేమూరు నియోజకవర్గం జంపని ఎఎపిఎస్‌టిఐ దర్బార్ షరీఫ్ లో హుజూర్ హజరత్ మెహర్ బాబా ఖాదర్హ ఖాదర్ ఔలియా వారి చాన్ కే దస్ లంగర్ షరీఫ్ కార్యక్రమాన్ని ఛైర్మన్ సజ్జాద అల్ ఖాదరియా అతా ముహమ్మద్ ఖ్వాజా నిజాముద్దీన్ నిజామిషాతాజ్ ఖాదరీ బాబా పాల్గొని కులమతాల కతీతంగా దర్బార్‌కు వచ్చిన భక్తులు అన్నదానం లంగర్ షరీఫ్ నిర్వహించారు. రాష్ట్రం దేవం నలుమూలల నుండి బాబా భక్తులు పాల్గొన్నారు.

## అనధికార లే అవుట్లను అపరాధ రుసుం చెల్లించి క్రమబద్ధీకరించుకోండి : కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ కార్పొరేషన్,ఆగష్టు 6,ప్రభాతవార్త:** గత నెల 26న రాష్ట్ర ప్రభుత్వం జిఓఎంఎస్ నెం.134, ద్వారా అనధికార లే అవుట్లు,ప్లాట్ల క్రమబద్ధీకరణ పథకం 2020ని పొడిగించి నవరణ ఉత్తర్వులు జారీ చేసిందని, ఈ పథకం క్రింద రాష్ట్రంలో జూన్ 30 వరకు వేసిన అనధికార లే అవుట్లు,ప్లాట్లను నిర్ణీత అపరాధ రుసుం,14%ఓపెన్ స్పేస్ చెల్లించి క్రమబద్ధీకరించుకునే అవకాశం కల్పించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. అందులో భాగంగా ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం ధరఖాస్తు ప్రక్రియను తెలిపారు. లైసెన్సు సర్వేయర్, ఇంజనీర్లు, ఆర్కిటెక్ట్ ద్వారా అనధికార లే-అవుట్‌లో ఉన్న స్థలం ప్లానులు తయారుచేయించుకొని అపరాధ రుసుంతో 50% లేదా (కనిష్టం రూ.10వేలు) చెల్లించి,26 జూన్ 2025 నుంచి 90 రోజుల లోపు (24-10-2025 లోపు) ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్పొరేషన్ సిబ్బంది క్షేత్ర తనిఖీ తర్వాత మిగిలిన రుసుంలు,14%ఓపెన్ స్పేస్ చెల్లించి క్రమబద్ధీకరించుకో గలరని,ఎల్ఆర్ఎస్ 2020 పథకంలో పెండింగ్‌లో ఉన్న ధరఖాస్తుదారులు బాలన్స్ ఫీజులు డాక్యుమెంట్లు సమర్పించి క్రమబద్ధీకరించుకోవాలన్నారు. క్రమబద్ధీకరించని అనధికార లేఅవుట్లు, ప్లాట్లను నిరంతర నేరంగా పరిగణించి, చట్ట ప్రకారం ఉదాహరణాత్మక జరిమానా విధించబడుతుందని, అటువంటి ప్లాట్లకు విద్యుత్ సరఫరా, నీటి సరఫరా, డ్రైనేజీ,స్వీదా కలువ సదుపాయాలు అనుమతించబడవని అటువంటి ఆమోదం లేని లే అవుట్లను రిజిస్ట్రేషన్ శాఖ యొక్క 'నిషిద్ధ ఆస్తి వాచ్ రిజిస్టర్'లో నమోదు చేయబడతాయన్నారు. అటువంటి స్థలంలో ఏదైనా అమ్మకం, హస్తాంతరం లేదా లావాదేవీలు అనుమతించబడవని, భవన ఆమోద అధికారి ద్వారా అటువంటి ఆమోదం లేని లే-అవుట్లు, ప్లాట్లలో కట్టడ అనుమతులు పరిగణించబడవని పేర్కొన్నారు. కావున అనధికార లే-అవుట్ల ప్లాట్ల యజమానులు వారి ప్లాట్లులను క్రమబద్ధీకరించు కోడానికి గాను ప్లాట్ల యజమానులకు రాయితీ ఉందన్నారు. 14% ఓపెన్ స్పేస్ ఛార్జీలో 50% రాయితీ,45 రోజుల లోపు (తేది 10-9-2025 లోపు) పూర్తి రుసుం చెల్లించిన వారికి పీనలైజేషన్ ఛార్జీలో 10% రాయితీ 45-90 రోజుల మధ్య (24-10-25 లోపు) చెల్లించిన వారికి పీనలైజేషన్ ఛార్జీలో 5% రాయితీ రైల్వే,దక్షిణ శాఖల మార్గదర్శకాలలో పేర్కొన్న షరతులను పాటించాలని, రైల్వే,రక్షణ శాఖల నుండి ముందస్తు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ అవసరం లేదని పేర్కొన్నారు.దేవదాయ,భూమి యజమానులు అనధికార లే అవుట్లు(నాన్ లే అవుట్లు)లో ఉన్న అన్ని ప్లాట్ల వివరాలు,లే అవుట్లను వెంటనే విజయవాడ నగరపాలక సంస్థకు స్వయంగా,ప్రతినిధి ద్వారా సమర్పించాలని, అనధికార లే-అవుట్లు, ప్లాట్ల యజమానులు, ఈ 90 రోజుల్లో ఆన్‌లైన్ ద్వారా క్రమబద్ధీకరించుకోడానికి ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోగలరన్నారు. మరిన్ని వివరాల కోసం నగరపాలక సంస్థ కార్యాలయం లోని ప్లానింగ్ విభాగాన్ని సంప్రదించాలని పేర్కొన్నారు.

### తిరువూరు నియోజకవర్గంలో వైన్స్ షాపుల్లో నిబంధనలకు పాతర

## అనధికార బెల్టు షాపుల జాతర

### అంటీ ముట్టనట్లుగా ఎక్సైజ్ అధికారులు

**ఎ కొండూరు, ఆగష్టు 6, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గంలోని ఎ కొండూరు తిరువూరు విస్సన్నపేట




గంపలగూడెం మండలాల్లో ఏర్పాటు చేసిన సిట్టింగ్‌లను ఏర్పాటు చేసి లిక్కర్ ఎంఆర్పి ధర కంటే ఎక్కువగా విక్రయిస్తున్నారని పలువురు మద్యంబాబులు ఆరోపించారు. ఎ కొండూరు మండలంలో కంభంపాడు, ఎ కొండూరు, మాధవరం గ్రామాల్లోని లిక్కర్ షాపుల వద్ద నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు ఈ లిక్కర్ వారు 4 మండలాల్లో అనేక గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్టు షాపులు ఏర్పాటుకు సహకరించడం పట్ల ఈ సిండికేట్ వైఖరిని నియోజకవర్గ ప్రజలు ఆక్షేపించారు. వైన్స్ షాపుల వద్ద ఎంఆర్పి ధరకంటే ఎక్కువ ధర అలాగే బెల్టు షాపులకు వైన్స్ షాపుల వారు అధిక ధరలకు మద్యం విక్రయించడం తిరిగి ఆ మద్యాన్ని బెల్టు షాపుల వారు క్వార్టర్‌కు అదనంగా రూ.40లకు విక్రయించి తమ జేబులను ఖాళీ చేస్తున్నారని పలువురు మద్యం ప్రియులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నియోజక వర్గంలో వైన్స్ షాపుల వారు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయిస్తూ షాపుల వద్ద అధికార మద్యం విక్రయాలు అనధికార బెల్టు షాపులకు మద్యం విక్రయించి వారిని ప్రోత్సహిస్తున్న సంబంధిత తిరువూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు అంటీముట్టనట్లుగా వ్యవహరించడం మిలియన్ డాలర్ల ప్రశ్నగా ఉందని నియోజకవర్గ ప్రజలు విమర్శించారు. ఒకవైపు సిఎం బెల్టు షాపులు నిర్మూలిస్తే వైన్స్ షాపుల లైసెన్సులు రద్దు చేస్తామని బెల్టు తీసేస్తానని హెచ్చరించిన సిఎం హెచ్చరికను బేఖాతర్ చేస్తున్నారని ఇకనైనా ఈ వైన్స్ బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## చీమలపాడు సహకార సంఘం అధ్యక్షునిగా బెజవాడ శంకర్



**ఎ కొండూరు, ఆగష్టు 6, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు పిఎసిఎస్ అధ్యక్షుడిగా టిడిపి గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు బెజవాడ శంకర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)కి తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుకు బెజవాడ శంకర్ కృతజ్ఞతలు తెలిపారు. బెజవాడ శంకర్‌ను నియమించడం పట్ల నియోజకవర్గంలో మండల టిడిపి వర్గాల ప్రజలు, నన్న చిన్నకారు రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## ఎ కొండూరు పిఎసిఎస్ ఛైర్మన్‌గా ఎం హరిబాబు



**ఎ కొండూరు, ఆగష్టు 6, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పిఎసిఎస్ ఛైర్మన్‌గా టిడిపి సీనియర్ లీడర్ ముతకరాటపు హరిబాబును ఎంపిక చేశారు. ఈ సందర్భంగా హరిబాబు విజయవాడ ఎంపి కేశినేని చిన్నికి తిరువూరు ఎమ్మెల్యే కె.శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపారు. హరిబాబు ఎంపికపట్ల ప్రజలు, రైతులు, తెదేపా శ్రేణులు నాయకులు కార్యకర్తలు హర్షం ప్రకటించారు.

## అమేజాన్‌పే, అమేజాన్ ఇన్‌లో రాఖీస్టోర్‌లో గొప్పడీల్స్

**విజయవాడ, ఆగష్టు 6, ప్రభాతవార్త :** అమేజాన్‌పే, అమేజాన్ ఇన్‌లో రాఖీ స్టోర్లో గొప్ప డీల్స్ అన్వేషించండంటూ అమేజాన్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. తమ సొంత వ్యక్తిగత ఫోటోలు లేదా ఆర్ట్‌వర్క్‌ను అప్‌లోడింగ్ చేయడం ద్వారా గిఫ్ట్‌కార్డును వ్యక్తిగతం చేయడానికి ఈ ఫీచర్ కస్టమర్లకు అనుమతిస్తుందన్నారు. అన్నా చెల్లెళ్ల బంధాన్ని సంబరం చేయడానికి అందంగా డిజైన్ చేసిన రాఖీలు, సంప్రదాయ మిఠాయిలు, ఫ్యాషన్, ఎలక్ట్రానిక్స్, ఇంకా ఎన్నో అందిస్తున్నామన్నారు.

### నగరంలో అక్రమ కట్టడాలపై

## ఉక్కు పాదం

**గుంటూరు తూర్పు, ఆగష్టు 6,(ప్రభాతవార్త) :** నగరంలో భవన నిర్మాణ అనుమతులు లేకుండా మరియు విరుద్ధంగా నిర్మించే ఎటువంటి కట్టడాలనైనను పూర్తి స్థాయిలో కూల్చివేస్తామని కమిషనర్ పులి శ్రీనివాసులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో గత 3రోజుల నుండి పట్టణ ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో పలు ప్రాంతాలలో అక్రమ కట్టడాలను గుర్తించి తొలగించుట జరుగుతుందన్నారు. ఇప్పటికే వార్డు సచివాలయాల వారీగా అనధికారిక మరియు ప్లాన్‌కి విరుద్ధంగా నిర్మించిన భవన యజమానులకు నోటీసులు జారీ చేశామని, నరదు నిర్మాణాలను కూల్చివేయాలని పట్టణ ప్రణాళిక అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఇప్పటికే నగరంలో ఇన్నర్ రింగ్‌రోడ్డులోని భవాని నగర్, శ్రీరామ్‌నగర్ 7వలైను బొంగరాల బీడు,



అరండల్‌పేట ప్రాంతాలలో అక్రమ కట్టడాలను కూల్చామన్నారు. నగరంలోని వివిధ ప్రాంతాలలో గుర్తించి తుది నోటీసులు అందించిన 25అనధికార భవనాలను గురువారం కూల్చివేత చేపట్టాలన్నారు. శుక్రవారం నుండి అనధికార లే అవుట్ల తొలగించాలన్నారు. అనధికార హోర్డింగ్స్‌ని ఉపేక్షించవద్దని, ఫీజులు చెల్లించని ఏ బోర్డునైనా తొలగించాలని, వార్డు ప్లానింగ్ సెక్రటరీలు ప్రతిరోజు వారి నిర్దేశిత ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి అనధికార నిర్మాణాలను గుర్తించి నోటీసులు జారీ చేయాలని, ఫీజులు చెల్లించని హోర్డింగ్‌లు తొలగించాలన్నారు. భవన నిర్మాణ సామాగ్రి రోడ్ల మీద వేసిన వారిపై అపరాధ రుసుము విధించాలన్నారు. నిర్మాణాలు ప్రారంభ దశలోనే గుర్తించి అనధికార నిర్మాణాలు జరగకుండా నియంత్రించాలన్నారు. అందుకు పూర్తి బాధ్యత సంబంధిత వార్డు ప్లానింగ్ సెక్రటరీ మరియు బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ బాధ్యత వహించాలన్నారు. టిపిఎస్‌లు మరియు, ఏసిపిలు వారి వారి వార్డులలో ఉన్న అనధికార కట్టడాలను కూల్చివేయడానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రజలు నగర పాలక సంస్థ అనుమతించిన ప్లాన్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలన్నారు.



## మంగళగిరిలో మెగా జాబ్ మేళాకు విశేష స్పందన



**మంగళగిరి, ఆగష్టు 6, ప్రభాతవార్త :** మంగళగిరి పట్టణంలో ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. నిరుద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని ఉద్యోగాల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. మంగళగిరి నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరుద్యోగులు హాజరవ్వగా ప్రతిభ, అవగాహన సామర్థ్యం ఆధారంగా 508 మందికి ఉద్యోగాలు లభించాయి. నిరుద్యోగ యువతి, యువకుల కోసం దాదాపు ఎంట్రీ, బి.పి.ఓ, రిటైల్, ఈ కామర్స్, ఆటోమోటివ్, వైద్య ఫార్మసీ, ఎలక్ట్రికల్, బ్యాంకింగ్, హీరో మోటార్స్, మస్కర్ మైండ్స్, శ్రీరాం ఫైనాన్స్, ఇన్సూరెన్స్, మెడ్ ప్లస్, సాఫ్ట్‌వేర్, ముత్తూట్ ఫైనాన్స్ రంగాలలో ఉద్యోగ అవకాశాల కల్పనకై మెగా జాబ్ మేళాను విటిజేఎం ఐవిటిఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహించారు.ఏడో తరగతి నుంచి పదో తరగతి వరకు చదివిన వారు, ఇంటర్, డిప్లమా, బి ఫార్మసీ, ఎం ఫార్మసీ, ఎంపీహెచ్‌డబ్ల్యూ నర్సింగ్, హోటల్ మేనేజ్‌మెంట్, బీటెక్, బీటెక్, ఎంటెక్, టీసి, బీఎస్సీ, బీకామ్, ఎంబీఏ, ఎంసీఏ, ఎంఎస్సీ, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్హత కలిగిన నిరుద్యోగ యువతీ, యువకులు హాజరయ్యారు.38 పైగా కంపెనీలలో ఉద్యోగాలకు ఆయా కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. నియామక పత్రాలు పొందిన ఉద్యోగస్తులు మంత్రి నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి మాట్లాడుతూఎంపిక అయిన యువతీ, యువకులను అభినందించారు. మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ప్రతినెల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో స్కిల్ డెవలప్మెంట్ ద్వారా జాబ్ మేళాలు నిర్వహించడం జరుగుతుందని దానిలో భాగంగా ఈరోజు మెగా జాబ్ మేళా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కే. సంజీవరావు, మంగళగిరి మండల అధ్యక్షులు వల్లభనేని శ్రీనివాసరావు, దుగ్గిరాల మండల అధ్యక్షురాలు కేసనేని శ్రీలత, మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, మంగళగిరి మండల ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్, దుగ్గిరాల మండల ప్రధాన కార్యదర్శి తాళ్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.


## సీజనల్ వ్యాధుల నుండి ప్రజలను రక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది : బాపట్ల జిల్లా కలెక్టర్

**బాపట్ల,ఆగష్టు06,ప్రభాతవార్త:** వర్షాకాలంలో వచ్చే వ్యాధుల నుండి ప్రజలను రక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు.బుధవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా అధికారులతో ఆయన విక్షణ సమావేశం నిర్వహించారు.సీజనల్ వ్యాధులు, వైరల్ ఫీవర్‌లపై తీసు కోవాల్సిన జాగ్రత్తలపై ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి గ్రామంలో, మండలంలో మండల ప్రత్యేక అధికారులు, మండల అధికారులు, వైద్యాధికారులు ఒక ప్రణాళిక ప్రకారం నివాస ప్రాంతాలలో ఇంటింటికి వెళ్లి ఫీవర్ సర్వే నిర్వహించాలని ఆయన ఆదేశించారు. నగరం మండలంలో, ఈడుపల్లి గ్రామంలో ఒక డెంగ్యూ మృతి నమోదయిందని ఆయన తెలిపారు. డెంగ్యూ వ్యాధి దోమ కాటు వలన వస్తుందని ఆయన అన్నారు. డెంగ్యూ వ్యాధికి కారణమైన దోమలు వారి సంతానాన్ని మంచినీటి పై వృద్ధి చెందుతాయని ఆయన తెలిపారు. ప్రజలు మంచినీటిని ఐదు రోజుల కంటే ఎక్కువ రోజులు నిల్వ చేయకుండా తగు జాగ్రత్త తీసుకోవాలని ఆయన తెలిపారు. మంచి నీటిని నిల్వ చేయాల్సిన పరిస్థితుల్లో ప్రమ్ముల పై దుస్తులతో మరియు ఇతర వస్తువులతో వాటిని కప్పి ఉంచాలని ఈ ప్రకారం ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ విషయమై సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.పారిశుద్ధ్య కార్మికులు ఇంటింటికి వెళ్లి తడి చెత్త, పొడి చెత్తను సేకరించి వాటిని ఎక్కడపడితే అక్కడ పడవేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవోలకు ఆయన సూచించారు. పట్టణాల్లో, మండలాల్లో, గ్రామాల్లో ఎక్కడా కూడా నీరు నిలువ ఉండకుండా తగు జాగ్రత్త తీసుకోవాలన్నారు. త్రాగి పడవేసిన కొబ్బరి బొండాలు, పాతైపోయిన టైర్లు మొదలైన వాటిలో నీళ్లు నిలవ ఉండకుండా వాటిని తొలగించాలని ఆయన మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రపరిచి నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతంలో ఆయిల్ బాల్స్ ను, దోమల లార్వా వృద్ధి చెందకుండా స్ప్రే పిచికారి చేయాలని ఆయన తెలిపారు. గ్రామాల్లో నీటి సరఫరా సమస్య ఉన్న ప్రాంతీయులను పరిష్కరించి నీటిని విడుదల చేయాలని ఆయన ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. నీటిని విడుదల చేసేటప్పుడు క్లోరినేషన్ జరిగిందా లేదా, నీటి సాంద్రతను పరిశీలించి విడుదల చేయాలన్నారు.నీటిని నిలువ చేసే పరిస్థితి లేకుండా సమయానుకూలంగా నీటిని విడుదల చేయాలని ఆయన అధికారులకు సూచించారు. గ్రామాల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు, జిల్లా పంచాయతీ అధికారులు, మండల అధికారులు ఒక ప్రణాళిక ప్రకారం బుధవారం నుండి శనివారం లోపు ప్రతి నివాస స్థలమునకు వెళ్లి అక్కడ ఉండే సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించాలని ఆయన తెలిపారు. అధికారులు ఏ రోజు ఏ గ్రామానికి వెళ్లారు, అక్కడ ఉన్న సమస్యలు, వారు తీసుకున్న చర్యలపై ఒక నివేదిక తయారు చేసి ప్రతిరోజు సాయంత్రం ఆయనకు అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా ఒక్క జ్వరం వచ్చినట్లు తెలిసిన వారి బ్లడ్ శాంపిల్స్ సేకరించి వాటిని పరీక్షలకు పంపి వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆయన తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులను ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, డి ఆర్ డి ఎ పిడి శ్రీనివాసరావు, సిపిఒ, బ్యాప్ ప్రభాకర్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ అనంతరాజు, మండల ప్రత్యేక అధికారులు, డి ఎల్ డి వో లు, మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండల ఎంపీడీవోలు పాల్గొన్నారు.



## రోటరీ ఆధ్వర్యంలో ఉచిత కృత్రిమ చేతుల పంపిణీ

**మంగళగిరి, ఆగష్టు 6, ప్రభాతవార్త :** మంగళగిరి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జర్మనీలో తయారు చేసిన జి.ఈ.ఎం.ఎం.కె-1 కృత్రిమ చేతులను ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రమోట్ చేయడం జరిగింది. స్థానిక గణపతి నగర్‌లోని వి.జె. డిగ్రీ కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రోటరీ డిస్ట్రిక్ట్ 3150 గవర్నర్ డా. ఎస్.వి. రామ్ ప్రసాద్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి క్లబ్ అధ్యక్షుడు పెగడ రాజశేఖర్ అధ్యక్షత వహించగా, పి.డి.జి అన్నే రత్న ప్రభాకర్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. గతంలో భారత్‌లో మొట్టమొదటిసారిగా జర్మనీ నుంచి దిగుమతి చేసిన ఈ కృత్రిమ చేతులు మంగళగిరి రోటరీ క్లబ్ ద్వారా దివ్యాంగులకు అందించబడ్డాయి. ఇప్పుడు మరలా ఈ అవకాశాన్ని కల్పించడంతో అనేక మంది దివ్యాంగుల జీవితాల్లో మార్పు వస్తుందని నిర్వాహకులు తెలిపారు.డా. రామ్ ప్రసాద్ ప్రోజెక్ట్ ఆవిష్కరించి, సోషల్ మీడియా ద్వారా ఈ సమాచారం అవసరమైన వారికి చేరేలా చేయాలని సూచించారు.



**ప్రపంచ శాంతి కోసం ర్యాలీ :** ఈ సందర్భంగా రోటరీ సభ్యులు, రోటరాక్టర్లు, విద్యార్థులు కలిసి వి.జె. కళాశాల నుండి శాంతి ర్యాలీ నిర్వహించారు. హిరోషిమా అణు దాడి, పహల్గాం ఉగ్రవాద దాడి లాంటి ఘటనలపై అవగాహన కల్పించేందుకు ఫ్లాష్ మాబ్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని క్లబ్ సెక్రటరీ పొరెపల్లి నిరంజన్ గుప్తా పర్యవేక్షించారు. అనేక మంది రోటరీ, రోటరాక్ట్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.


SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచ్, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయబడినది.

[illegible]

స్థిరాస్తి వివరములు

[illegible]

తేది: 30-05-2025 ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# మార్కెట్‌యార్డ్ చైర్మన్, మునిసిపల్ చైర్మన్‌లను కలిసి సమస్యలు పరిష్కరించాలని కోరిన ఓల్డ్ బ్యారన్ నగర్ వ్యాపారులు



చిలకలూరిపేట,ఆగస్టు6,ప్రభాతవార్త: ఓల్డ్ బ్యారన్‌నగర్‌కు చెందిన చిరు వ్యాపారులు బుధవారం మార్కెట్‌యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీలను కలిసి తమ సమస్యలపై వినతిపత్రం అందించారు. గత 20 సంవత్సరాలుగా ఓల్డ్ బ్యారన్‌నగర్‌లో వ్యాపారం చేసుకుంటున్నామని, మున్సిపల్ అధికారులు తమ షాపులను తొలగిస్తామని నోటీసులు అందచేశారని, ప్రత్యామ్నాయం చూసుకోకుండానే ఎటువంటి సమాచారం లేకుండా షాపులు తొలగిస్తామని పోలీస్ బందోబస్త్‌తో బుధవారం ఉదయం షాపులవద్దకు వచ్చి హడావుడి చేశారని వారు యార్డ్ చైర్మన్, మున్సిపల్ చైర్మన్‌లకు వినతిపత్రం అందించారు. వారు మాట్లాడుతూ ఈ విషయాన్ని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు దృష్టికి తీసుకువెళ్లి తమకు కొంత సమయం ఇచ్చేందుకు కృషి చేయాలని వారిని కోరారు. తప్పకుండా ఎమ్మెల్యే ప్రత్తిపాటితో మాట్లాడి సమస్యను సానుకూలంగా పరిష్కరించేవిధంగా చర్యలు తీసుకుంటామని మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీలు ఓల్డ్ బ్యారన్‌నగర్ వ్యాపారులకు హామీ ఇచ్చారు.

# ఘనంగా ఎమ్మెల్యే మాధవి జన్మదిన వేడుకలు

## -పెద్దఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించిన పార్టీ నేతలు

గుంటూరు క్రైమ్,ఆగష్టు 6,ప్రభాతవార్త : పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి జన్మదిన వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్డీయే కూటమి నేతలు,కార్పొరేట్లు ,అభిమానులు ఘనంగా నిర్వహించి,పెద ఎత్తున సేవా కార్యక్రమాలు చేపట్టారు ప్రధానంగా పశ్చిమ నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి సుఖవాసి ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు పిపి కిట్లు,గ్లాసులు, మాస్కులు పంపిణీ చేశారు.ఫాతిమా పురం మున్సిపల్ స్కూల్లో కేక్ కట్‌చేసి విద్యార్థులకు ఉచిత అన్నదానం చేశారు.36వ డివిజన్ అధ్యక్షులు తెలంగాణా శ్రీను ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు పుస్తకాలు,పెన్నులు అందజేశారు. వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో



శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను ఎన్డీయేకూటమి నేతలు కట్‌చేసి, తినిపించుకున్నారు.నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో హజరత్ కాలే మస్తాన్ వలిబాబా దర్గాలో ముస్లీం సోదరులు ఎమ్మెల్యే మాధవి సుఖసంతోషాలతో ఉండి,ఉన్నత స్థాయిలో ఉండాలని కోరుతూ ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.గాలం వెంకటేశ్వర రావు,నన్నే,తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో చుట్టుగుంట సెంటర్ నుండి భారీ కేక్ ర్యాలీ నిర్వహించి వందలాది మందికి అన్నదానం నిర్వహించారు.భాషా హోటల్ సెంటర్ బుడే,28వ డివిజన్ అధ్యక్షులు అప్పారావు యాదవ్‌ల ఆధ్వర్యంలో అన్నదానం,కేక్ కటింగ్ నిర్వహించారు.22వ డివిజన్ అధ్యక్షులు చింతకాయల సాయి ఆధ్వర్యంలో వెంకటేశ్వరస్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కటింగ్ చేశారు.గుజ్జనగుండ్లలోమైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుస్తుంబాబు ప్రభుత్వ ఆస్పత్రి వద్ద అన్నదానం చేశారు.ఇలా అన్ని డివిజన్‌లలో భారీ ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....గళ్ళా మాధవి జన్మదినాన్ని సేవా రూపంలో జరుపుకోవడం ఆమె ప్రజాసేవ పట్ల అంకితభావాన్ని ప్రతిబింబిస్తుందని, సాంప్రదాయ వేడుకలకు భిన్నంగా,ఈ వేడుకలు సమాజానికి ఉపయోగపడే దిశగా కొనసాగిన వన్నారు.గల్లా మాధవి ఎమ్మెల్యే గా ఎన్నికైనప్పటి నుంచి గుంటూరు పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తూ,ప్రజల మౌలిక అవసరాలకు శాశ్వత పరిష్కారాలు అందిస్తున్నారు .రోడ్లు,డ్రైనేజీ,బిటి రోడ్ల నిర్మాణం,స్ట్రీట్ లైట్లు ఏర్పాటు మహిళా సంక్షేమం కోసం గృహరుణాలు,ట్రైనింగ్ సెంటర్ల ఏర్పాటు చేశారని నాయకులు కొనియాడారు.ప్రజల సమస్యలు తెలుసుకొని,వాటి పరిష్కారానికి ప్రాధాన్యం ఇచ్చే నాయకురాలిగా గళ్ళా మాధవి ప్రజల హృదయాల్లో నిలిచారని తెలిపారు.

# తల్లిపాలతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది

విజయపురిసౌత్, ఆగస్టు 6 ప్రభాతవార్త: తల్లిపాల వారోత్సవాలను మాచర్ల మండల పరిధిలోని చింతలతండా గ్రామంలో ఘనంగా



నిర్వహించారు. గ్రామంలోని నాలుగు అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలు, బాలింతలు, గర్భిణులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు జూనూతల మహాలక్ష్మి మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు గంటలోపు తల్లిపాలు పడితే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. తల్లిపాలు తాగే పిల్లల్లో శారీరక, మానసిక వికాసం ఎక్కువగా ఉంటుందన్నారు. బిడ్డకు టీకాలు వేసినప్పుడు, తల్లికి, శిశువుకు జ్వరం వచ్చినప్పుడు కూడా తల్లిపాలు పట్టించవచ్చన్నారు. బిడ్డకు పాలివ్వడం ద్వారా తల్లులు రొమ్ము క్యాన్సర్ నిరోధకంగా పనిచేస్తుందన్నారు. తల్లి పసుపు రంగులోని చిక్కటి పాటు (ముర్రుపాలు) బిడ్డకు అమృతం లాంటివన్నారు. అంతేకాకుండా పుట్టిన బిడ్డకు తల్లిపాలు ముద్దు, డబ్బాపాలు వద్దు అంటూ తల్లిపాలతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మాళవత్ అఖిల, పాంగోత్ రూప, మూడావత్ శారద, భూమిక, సరస్వతి, లక్ష్మీకళ, ఆశా వర్కర్లు గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాలకు తనిఖీ చేసిన డీసీహెచ్‌ఎస్ ప్రసూన

గురజాల, ఆగస్టు6, ప్రభాతవార్త: పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలను బుధవారం జిల్లా హాస్పిటల్ సర్వీసెస్ సమన్వయకర్త ఎం ప్రసూన బుధవారం తనిఖీ చేశారు. ముందుగా హాస్పిటల్‌లోని అన్ని విభాగాలను పరిశీలించి రోగులను అందుతున్న



వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పేద ప్రజల ఆరోగ్యం కోసం అధిక ప్రాధాన్యతనిస్తూ మెరుగైన ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. అనంతరం వైద్యులు, సిబ్బందితో ఎఫ్ఆర్ఎస్, మాతా శిశు సేవలు, రిఫరల్, ఎన్టీఆర్ వైద్య సేవలుపై రివ్యూ సమావేశం నిర్వహించి తగు సూచనలు చేశారు. స్త్రీ, ప్రసూతి వైద్య నిపుణులు లేకపోవడతో స్థానికంగా ఎంవోయు చేసుకొని నియమించుకోవాలన్నారు. అనంతరం ప్రసూనను వైద్యులు దుశ్శాలువలు, పుష్పగుచ్ఛాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుధీర్, ఇతర స్పెషాలిటీ వైద్యులు వాసు, సాయికర్ణ, సురేష్, హెడ్ స్టాఫ్ జయ, సిబ్బంది పాల్గొన్నారు.

# పుట్టిన పిల్లాడికి ముర్రు పాలు పట్టించాలి

పెద్దకూరపాడు,ఆగస్టు 6, ప్రభాతవార్త: గ్రామంలోని 5,6వార్డులలో బుధవారం ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు పర్యటించారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా తల్లులకు ముర్రుపాలు అందించడం వల్ల జరిగే లాభాలను వివరించారు. సిహెచ్ఓ అనుపమ మాట్లాడుతూ బిడ్డ ఎదుగుదలకు



తల్లిపాలు ఎంత అవసరమని ఆమె అన్నారు. ఏఎన్ఎం అనూష, సాయి తిరుమల, అంగన్వాడి కార్యకర్త బీవీ సామ్రాజ్యం, స్రవంతి, ఆశా కార్యకర్తలు తల్లులు పాల్గొన్నారు.

# ఫెర్ఫార్మింగ్ ఆర్ట్స్‌లో కలరిపట్టుపై కళాత్మక శిక్షణ

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఆగస్ట్6, ప్రభాతవార్త: వర్సిటీలోని థియేటర్ ఆర్ట్స్ విభాగం , యడ్లపాడు వేధిక నాటక విభాగాలు సంయుక్తంగా వారం రోజుల కలరిపట్టుపై కళాత్మక శిక్షణ



కార్యక్రమాన్ని ప్రారంభించాయి. థియేటర్ ఆర్ట్స్ విభాగంలో డాక్టర్ ముత్తవరకు సురేష్ బాబు కళావేదికపై ఈ శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. కలరిపట్టు అంటే కేరళ రాష్ట్రం యొక్క యుద్ధ విద్య. దీనిపై ఈ శిక్షణా తరగతులు జరుగుతున్నాయి. శిక్షకులుగా కర్ణాటక నుంచి ఉదయకుమార్, ఏపి నుంచి కుంగ్ ఫూ ఫణీంద్ర, తమిళనాడు నుంచి డాక్టర్ రూపలు వ్యవహరిస్తున్నారు. ప్రారంభ కార్యక్రమానికి నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా బెంగళూరు చాప్టర్ డైరెక్టర్ వీణ శర్మ, సుశీల్ శర్మ, వేధిక థియేటర్ నుంచి డాక్టర్ ముత్తవరపు సురేష్‌బాబు, వరగాని నాగేశ్వరరావు, పద్మారావులు పాల్గొన్నారు. ఈ శిక్షణలో యుద్ధవిద్య ఆవశ్యకతలో నటుడు పూర్తిస్థాయిగా తన శరీరాన్ని మలుచుకునేందుకు ఈ శిక్షణా ప్రదర్శనలు దోహదపడతాయన్నారు. కలరిపట్టు శారీరక అభ్యాసాల ప్రదర్శనలు వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేయడానికి సుముఖత వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా విభాగాధిపతి ఆచార్య ఎల్.వి.భూషణరావు మాట్లాడుతూ ఈ శిక్షణా తరగతులకు 20మంది విద్యార్థులు పాల్గొనడం జరిగిందన్నారు. తరగతుల నిర్వహణకు తాత్కాలిక వీసి ఆచార్య కె.గంగాధరరావు పూర్తి సహకారం అందించారని పేర్కొన్నారు. రంగస్థల నటులు డాక్టర్ యంఎస్ చౌదరి, లహరిలు, ఉదయకుమార్, ఫణీంద్రకుమారి ప్రదర్శనలు చేశారన్నారు.

# వీరులకు ఘన నివాళి

పెద్దకూరపాడు,ఆగస్టు6 ప్రభాతవార్త: హిరోషిమా డే సందర్భంగా పెదకూరపాడు జడ్పీ హైస్కూల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు కొవ్వొత్తులు వెలిగించి, మృతి వీరులకు నివాళులర్పించారు. హెచ్‌ఎం




రమణ మాట్లాడుతూ రెండో ప్రపంచ యుద్ధంలో అమెరికా జపాన్‌లోని హీరోసీమ నగరంపై అణుబాంబు ప్రయోగించి లిటిల్ బాయ్ అనే బాంబు పేల్చినట్లు తెలిపారు. లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయినట్లు చెప్పారు. విశ్వశాంతి కోసం అందరూ సహనం, శాంతియుతంగా జీవించాలని పిలుపునిచ్చారు.

# ఖాళీ స్థలాలను గుర్తించి భూ హక్కు కల్పిస్తాం

## కార్యదర్శినాగరాజు

అమరావతి,ఆగస్టు 6 ప్రభాతవార్త: మండల పరిధిలోని అత్తలూరు గ్రామంలో బుధవారం స్వామిత్వ 11 ద్వారా ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మమైన కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శి



నాగరాజు ఇంటింటికి తిరిగి వివరించారు. కాళ్ల స్థలానికి సంబంధించిన యజమాలను గుర్తించి వారికి హక్కులు కనిపిస్తుందని ఆయన అన్నారు. పంచాయతీ సర్పంచి వార్డు మెంబర్లు మండల పరిషత్ సభ్యులు గ్రామాల్లో పర్యటించి కాళీ స్థలాలను గుర్తించి స్వామిత్వ పథకం ద్వారా కాళీ స్థలాల యజమానుల హక్కుదారులను గుర్తించి ప్రభుత్వ పన్నును విధించి పంచాయతీ ఆదాయాన్ని పెంపొందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్లు ఆశ వర్కర్లు అంగన్వాడీ కార్యకర్తలు స్థానిక ప్రజలు ఉన్నారు.

# సంవత్సరాల కాలంగా పెండింగ్‌లో ఉన్న మున్సిపల్ షాపుల అద్దెలు వసూలు కార్యక్రమం చేపట్టిన రెవెన్యూ అధికారులు

చిలకలూరిపేట,ఆగస్టు6,ప్రభాతవార్త: పట్టణ పరిధిలో పేరుకుపోయిన మున్సిపల్ షాపు రూముల అద్దెబకాయిలను వెంటనే వసూలు చేయాలని మున్సిపల్ కమీషనర్ పి శ్రీహరిబాబు మున్సిపల్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఆదేశాల మేరకు బుధవారం రెవెన్యూ అధికారులైన పి సుబ్బారావు, గిరిబాబులు ఆయా షాపుల దగ్గరకు వెళ్లి అద్దెలు వసూలు చేశారు. కొన్ని షాపుల యజమానులు 15నుంచి 20 నెలల వరకు కూడా బకాయిలు




ఉన్నారు. రెవెన్యూ సిబ్బంది అడిగినా కూడా వాయిదాలు వేస్తూ కాలయాపన చేస్తున్నారు. చివరిసారిగా రెవెన్యూ అధికారులు షాపుల వద్దకు వెళ్లి నిర్లక్ష్యంగా సమాధానం చెప్పిన షాపుల తాళాలు వేస్తున్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ మున్సిపల్ షాపుల అద్దెలు చెల్లిస్తేనే మున్సిపాలిటి ఆదాయం పెరిగి అభివృద్ధి పనులు చేయడానికి వీలుంటుందని కావున అద్దెదారులందరూ దీనిని దృష్టిలో ఉంచుకొని వెంటనే బకాయిలు చెల్లించాలని కోరారు. ఆగస్టు నెలాఖరువరకు బకాయిలు లేకుండా షాపుల అద్దెలు చెల్లించినవారికి మాత్రమే ఆ షాపులలో కొనసాగటానికి వీలుంటందని,అద్దెలు చెల్లించనివారిని రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని రెవెన్యూ అధికారులు తెలిపారు.

# కోడిపందేల స్థావరాలపై పోలీసుల దాడులు

యడ్లపాడు,ఆగస్టు6, ప్రభాతవార్త : మండల పరిధిలోని వంకాయలపాడు గ్రామ శివారులో బహిరంగంగా కోడిపందేలు నిర్వహిస్తున్న వారిని బుధవారం పోలీసులు పట్టుకున్నారు. ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న 3150రూపాయల నగదు, మృతి చెందిన కోడి స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై టి శివరామకృష్ణ తెలిపారు.

# గోశాల నిర్వాహకులపై గుర్తు తెలియని వ్యక్తుల దాడి

యడ్లపాడు, అగస్టు 6, ప్రభాతవార్త : మండల పరిధిలోని కొండవీడు గోశాల నిర్వాహకులపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి గాయపరిచారు. పోలీసుల కథనం మేరకు కొండవీడు గోశాల స్థలంలోని బుధవారం గేదెలు ప్రవేశించాయి. గోశాల నిర్వాహకులు గేదెలను బయటకు తోలే క్రమంలో సదరు గేదెలకు సంబంధించిన ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు ఓ మహిళ గోశాలలోకి ప్రవేశించి రక్షణ కంచెను ధ్వంసం చేశారు. అక్కడ పని చేస్తున్న పుష్పరాయ్, బ్రజిత్ బర్మన్‌తో వాగ్వాదానికి దిగి వారిపై దాడి చేశారు. గాయపడిన వారిని గోశాల నిర్వాహకులు చిలకలూరిపేట ప్రభుత్వ అసుపత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై టి శివరామకృష్ణ తెలిపారు.

# దొంగిలించబడిన 8 సెల్‌ఫోన్లను రికవరి చేసి బాధితులకు అప్పగించిన పట్టణ సిఐ పి రమేష్

చిలకలూరిపేట,ఆగస్టు6,ప్రభాతవార్త: పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో



పోయిన, దొంగిలించబడిన 8 సెల్‌ఫోన్లను పట్టణ సిఐ పి రమేష్ ఆధ్వర్యంలో పట్టణ ఎస్ఐ చెన్నకేశవులు బృందం రికవరీ చేసింది. కాగా వాటిని బుధవారం సిఐ కార్యాలయంలో పట్టణ సిఐ పి రమేష్, పట్టణ ఎస్ఐ చెన్నకేశవులు బాధితులకు అప్పగించారు.

# కొలిశెట్టి రమణమ్మ భౌతిక కాయానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

చిలకలూరిపేట,ఆగస్టు6,ప్రభాతవార్త: పట్టణంలోని రాగన్నపాలెంకు చెందిన కొలిశెట్టి సుబ్రహ్మణ్యం మాతృమూర్తి రమణమ్మ బుధవారం మృతిచెందారు. విషయం తెలుసు కున్న శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ వారి నివాసానికి వెళ్లి రమణమ్మ భౌతికకాయాన్ని సందర్శించి పూల మాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరా మర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. రాజశేఖర్‌తో పాటుమర్రి లలితమ్మ, సోమేపల్లి వెంకటసుబ్బయ్య, సోమేపల్లి శ్రీనివాసరావు, గేరా లింకన్, ఎవియం సుభాని, బైరా వెంకటకోటి, సాతులూరి కోటి, ఇమ్మడి జానకీపతి, షేక్ అబ్దుల్లా, పమిడి శ్రీనివాస్, నార్నె హనుమంతరావు, కొండెబోయిన ఆంజనేయులు, జాలాది సుబ్బా రావు, గడిపూడి దశరథరామయ్య, గ్రంధి ఆంజనేయులు, దార్ల ఏలియా, చుక్కా డేవిడ్, నిడమానూరి హనుమంతరావు, జె వెంకట్రావు, నరేంద్రరెడ్డి, కళ్యాణ్, విజయ్, మస్తాన్, విజయ్‌యాదవ్, అఖిల్, వేణులు పాల్గొని నివాళులు అర్పించారు.



# రోటరిక్లబ్ ఆధ్వర్యంలో చైతన్య లిటిల్స్ స్కూల్ విద్యార్థులకు సీడ్‌బాల్స్ తయారీ విధానంపై అవగాహన

చిలకలూరిపేట,ఆగస్టు6,ప్రభాతవార్త: చిలకలూరిపేట రోటరిక్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని చైతన్య లిటిల్స్ స్కూల్ ఆవరణలో బుధవారం ఆ స్కూల్‌లో చదువుతున్న విద్యార్ధిని, విద్యార్ధులకు సీడ్‌బాల్స్ తయారీ విధానాన్ని నేర్పించారు. రోటరిక్లబ్ డైరెక్టర్ దండా లక్ష్మీనారాయణ చిలకలూరిపేట పరిసర ప్రాంతాలలో వివిధ రకాల పండ్లు, చెట్ల విత్తనాలను లక్షలకొద్ది సేకరించారు. వాటన్నింటిని సీడ్‌బాల్స్‌గా తయారుచేయించి



పాఠశాలల ఆవరణలు, పలు ప్రాంతాలలో ముఖ్యంగా రోడ్లు ప్రక్కన చల్లడం, నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. దీనికి సంబంధించి ఆ బాల్స్ తయారీని చైతన్యలిటిల్ స్కూల్ ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట రోటరిక్లబ్ అధ్యక్షుడు ఉప్పుటూరి ప్రసాద్, రోటరి డైరెక్టర్లు ఈదర వెంకటగిరీష్‌బాబు, గళ్లా సాంబశివరావు, తొట్టెంపూడి వెంకటేశ్వరరావు, పాఠశాల ప్రిన్సిపల్ డివి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యపనులు, మురుగుకాలువల నిర్వహణ మెరుగుపరచాలి : మునిసిపల్ కమిషనర్

చిలకలూరిపేట,ఆగస్టు6,ప్రభాతవార్త: పట్టణంలోని 1వ డివిజన్ పరిధిలో బుధవారం మురుగుకాలు వలలో పూడికతీత పనులను మున్సిపల్ కమీషనర్ పి శ్రీహరిబాబు ఆదేశాల మేరకు పారిశుధ్య కార్మికులు చేపట్టారు. బోస్‌రోడ్, చలివేంద్రం బజార్, మెయిన్‌రోడ్, చౌత్రా సెంటర్, కోమలవిలాస్ సెంటర్, సూర్యటీ స్టాల్ ప్రాంతాలలో ఈ పారిశుధ్య పనులు చేపట్టారు. వీటిని పారిశుధ్య అధికారి సిహెచ్ రమణరావు పర్యవేక్షించారు. ఆయా ప్రాంతాల లో చెత్తసేకరణ, మురుగుకాలు వలను పరిశీలించి వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని కాలువలలో నీరు పారుదలకు ఎటువంటి ఆటంకం లేకుండా వెళ్లేదానికి, కాలువలో పేరుకు పోయిన చెత్త, ప్లాస్టిక్ కవర్, వేస్ట్ మేటీరియల్‌ను తీసివేస్తున్నారు. పనులు నిర్వహణలో అలసత్వం వహించినా, నిర్లక్ష్యం వహించినా వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని శానిటరీ సిబ్బందికి, మేస్త్రీలకు కమీషనర్ సూచనలు చేశారు. వార్డుల పరిధిలో పారిశుధ్య నిర్వహణలపై పిర్యాదులు లేకుండా సచివాలయ కార్యదర్శులు కూడా చర్యలు చేపట్టాలని కమీషనర్ ఆదేశించారు.



# సొసైటీ చైర్మన్‌గా కడియం శివ నాగేశ్వరావు

క్రోసూరు,(పెద్దకూరపాడు),ఆగస్టు6 ప్రభాతవార్త: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ చైర్మన్‌గా కడియం శివ నాగేశ్వరరావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. రైతుల అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. రుణాలు కోసం వచ్చే రైతులను ఇబ్బందులు పెట్టకుండా సరైన సమయం సూచించి వారిని పంపించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు అన్ని మండలాల సొసైటీ చైర్మన్‌లు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే నసీర్ అహమ్మద్ పై దుష్ప్రచారాలను ఖండించిన పెద్ద కరిముల్లా

సత్తెనపల్లిటౌన్,ఆగస్టు6,ప్రభాతవార్త: పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు సయ్యద్ పెద కరీముల్లా ప్రకటన లో తెలుపుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహమ్మద్ పై వైసీపీ పేటియం బ్యాచ్ ఏ ఐ మార్ఫింగ్ వీడియోలు పెట్టి దుష్ప్రచారం చేయ టాన్ని తీవ్రంగా ఖండించిన 20 సంవత్సరాల తరువాత గుంటూరు తూర్పు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జండాను రేపరేపలాడించిన నసీర్ అహమ్మద్, గెలిచిన నాటినుండి నియోజకవర్గంలో సుడిగాలి పర్యటనలు చేస్తూ పార్టీలకు అతీతంగా ప్రజల కష్టసుఖాలు తెలుసుకుంటూ, వారి సమస్యలను తీరుస్తూ, అభివృద్ధి లో నియోజకవర్గాన్ని పరుగులు పెట్టిస్తున్నారు.సొంత తల్లి, చెల్లినే తన అనుచరులతో దుష్ప్రచారం చేయించిన జగన్ కుశాసన సభ్యులుగా రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ అసెంబ్లీ ముస్లిం కమిటీ చైర్మన్ తన బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజలలో మమేకమై మంచి పేరున్న నాయకునిగా ఎదుగుతున్న ఎమ్మెల్యే నసీర్ అహమ్మద్ ను టార్గెట్ చేసి తన పేటియం బ్యాచ్ తో ఫేక్ వీడియోలు సృష్టించి, ఒక ముస్లిం ఎమ్మెల్యే ను బి,సి మహిళను కించ పరిచే విధంగా వ్యక్తిత్వ హననం చేస్తూన్న జగన్ పేటియం బ్యాచ్ కు ప్రజలే తగిన బుద్ధి చెపుతారుఒక ముస్లిం ఎమ్మెల్యే గెలిచి అంకిత భావంతో పనిచేస్తూ గుంటూరు నియోజకవర్గాన్ని ప్రథమ స్థానంలో నిలపాలనే తపనతో ఉన్న నసీర్ అహమ్మద్ పై వైసీపీ వారు లేని పోనీ అసత్య ప్రచారాలు ఫేక్ వీడియో లు చేస్తే ముస్లింలు చేస్తూ ఊరుకోరని తెలిపారు.



# పాలేటి మహేష్‌కు నివాళులర్పించిన వైకాపా సమన్వయకర్త డాక్టర్ గజ్జ

సత్తెనపల్లిటౌన్,ఆగస్టు6,ప్రభాతవార్త: సత్తెనపల్లి రూరల్ మండలం బుధవారం భీమవరం గ్రామానికి చెందిన పాలేటి మహేష్ అనారోగ్య కారణంగా పరమపదించారు. సమాచారం తెలుసుకున్నత్తెనపల్లి



నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డి భీమవరం గ్రామంలోని మహేష్ నివాసానికి వెళ్లి వారి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆర్థిక సాయం అందించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ అన్నప్రసాద వితరణ

సత్తెనపల్లిటౌన్,ఆగస్టు6,ప్రభాతవార్త: సత్తెనపల్లి పట్టణంలోని ఏరియా హాస్పిటల్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం డొక్కా సీతమ్మ అన్నప్రసాద వితరణ పథకం జనసేన పార్టీ నాయకుడు అప్పా పురపు నరేంద్ర ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ అన్నప్రసాద వితరణ పథకం 73 వ సారి జరిగిందితెలిపారు . దాత బాపనపల్లి వెంకటేశ్వరరావు ధర్మపత్ని అనురాధ పెళ్లిరోజు సందర్బంగా140 మంది నిరుపేద ఓపి రోగులకు ప్రత్యేకంగా గర్భిణీ స్త్రీలకు మరియు నిరుపేదల రోగుల సహాయకులకు ఉచితంగా భోజనం పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎవరైనా ఆర్థిక సహకారం అందించాలనుకుంటే 9059447414 నంబర్ ద్వారా సంప్రదించాలని కోరారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా




విచ్చేసిన డా.గిరిరాజు. డా.అనూష మాట్లాడుతూ డొక్కా సీతమ్మ అన్న ప్రసాద వితరణ పేరుతో జనసేన నాయకులు అప్పాపురపు నరేంద్ర ఈ కార్యక్రమానికి రూపకల్పన గావించి నిస్వార్ధంగా చేస్తున్న సేవకు ప్రతిఫలంగా దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా సాగిస్తున్నందుకు అప్పాపురపు నరేంద్రను అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అప్పాపురపు సూర్యకుమారి కట్టమూరి అప్పారావు సురె రామ కోటేశ్వరరావు కటకం కాశీ విశ్వనాథంపోతుగంటి నరసింరావు పులిపాటి శ్రీరామమూర్తి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వంగిపురంలో పొలం పిలుస్తోంది

ప్రత్తిపాడు ఆగస్టు 6 (ప్రభాతవార్త): మండలం పరిధిలోని వంగిపురం గ్రామములో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో మండల వ్యవసాయాదికారిణీ ఎస్.కె సుగుణ



బేగం మరియు గుంటూరు వ్యవసాయ సహాయ సంచాలకుల వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రైతులకు కౌలు రైతు కార్డుల ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. కౌలుకు వ్యవసాయం చేస్తున్న రైతులు అందరు తమ గ్రామంలో ఉన్న రైతు సేవా కేంద్రం సిబ్బంది లేదా వీఆర్వోని సంప్రదించి కౌలు రైతు కార్డును పొందాలని తెలియజేసారు. డిజిటల్ క్రాప్ సర్వే గురించి తెలియజేసారు.మీ గ్రామాలలో ఉన్న ప్రతి ఒక్క రైతు పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని తెలియచేసారు. ప్రభుత్వం ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పంట నమోదు తప్పనిసరి అని తెలియజేశారు.కిసాన్ డ్రోన్స్ 80 శాతం సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయని ఆసక్తి గలవారు రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించి అప్లై చేసుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమానికి రైతు సేవా కేంద్రం సిబ్బంది మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.ప్రధానమంత్రి ఫసల్ బీమా ద్వారా రైతులు వరి పైరు ఎకరాకు రూ.800 ప్రీమియం చెల్లించి వంట బీమా చేయించుకోవాలని తెలిపారు.దీని ద్వారా ప్రకృతి నష్టములు సంభవించి నప్పుడు ప్రభుత్వం రైతులకు బీమా నష్టపరిహారం చెల్లిస్తుందన్నారు. రైతులు రాబోయే ఖరీఫ్,రబీ కాలంలో వరి పైరు, అపరాల పైర్లు బీమా ప్రీమియం చెల్లించి బీమా రక్షణ పొందాలని సూచించారు.ఈ కార్యక్రమానికి రైతు సేవ కేంద్ర సిబ్బంది మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# స్టేట్ టీచర్ అవార్డులకు దరఖాస్తులకు ఆహ్వానం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఆగస్ట్6, ప్రభాతవార్త: వర్సిటీ నుంచి 2025 కు గాను యూనివర్సిటీ టీచర్‌లు స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఉన్నత విద్యామండలి జాయింట్ డైరెక్టర్, సెక్రటరి(ఎఫ్ఏసి) టి.వి.శ్రీకృష్ణ మూర్తి వర్సిటీలకు లేఖ పంపారు. ఫ్యాకల్టీల వారీగా స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డులకు దరకాస్తు చేసుకోవాలని సూచించారు. ఈనెల 18వ తేదీలోగా దరఖాస్తులను వర్సిటీ నుంచి దరఖాస్తుల చేసుకునేందుకు ఆఖరు తేది లేఖలో పేర్కొన్నారు. వర్సిటీలో ఆయా అభ్యర్థుల జాబితాలను ఈనెల 21లోగా ఉన్నత విద్యామండలి కార్యాలయానికి అందేలా పంపాల్సి ఉంది. మొత్తం 16 విభాగాల్లో 42 అవార్డులను అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

## మానుకొండవారిపాలెం, దండమూడి గ్రామాలలో పొలం పిలుస్తోంది

**చిలకలూరిపేట,ఆగస్టు6,ప్రభాతవార్త:** మండలం లోని మానుకొండవారిపాలెం, దండమూడి గ్రామాలలో వ్యవసాయశాఖ వారు బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో రైతులతో ఏర్పాటుచేసిన సభలలో స్దానిక వ్యవసాయశాఖ



అధికారిణి సిహెచ్ సరిత మాట్లాడుతూ శనగ వేసే రైతులు భూమిని ఖాళీగా ఉంచుకోకుండా తక్కువ కాలవ్యవధిలో పంట చేతికివచ్చే పెసలు, లేదా మినుములు వేసుకున్నట్లుయితే త్వరితగతిన పంట తీసుకోవచ్చునని తెలిపారు లేని పక్షంలో ఆ పంటను దున్నినట్లయితే పచ్చిరొట్టె ఎరువుగా ఉపయోగపడుతుందని వివరించారు. కౌలు చేయు రైతులు తప్పనిసరిగా కౌలు రైతు గుర్తింపు కార్డులు పొందాలని ఆమె వివరించారు. ప్రధానమంత్రి పసల్‌భీమా యోజన పథకం ఆగస్టు 15వ తేదివరకు పొడిగించడం జరిగిందని,దీనిని కంది,మిరప,వరి వేయు రైతులు ఉపయోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్ ప్రవీణ్, యంపిఈఓ శాంతి, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## గణపవరం అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలపై అవగాహన

నాదెండ్ల,ఆగస్టు6,ప్రభాతవార్త: మండలంల ోని గణపవరం గ్రామంలో సచివాలయం2 పరిధిలోకల అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలోగణపవరం సెక్టార్ సూపర్‌వైజర్ సిహెచ్ పార్వతి, ప్రాధమిక ఆరోగ్యకేంద్రం



డాక్టర్ ప్రసాద్‌నాయక్, యంపిహెచ్‌ఓ, హెచ్‌ఈ, ఎన్‌యంలు, అసిస్టెంట్లు పాల్గొని గర్భవతులు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బాగంగా గర్భవతులకు సామూహిక శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు.

## విద్యుత్‌షాక్‌తో టివి మెకానిక్ షాపులో పనిచేసే మహ్మద్ అమీర్ మృతి



**చిలకలూరిపేటటౌన్,ఆగస్టు6,ప్రభాతవార్త:**పట్టణంలో గడియారస్దంభం సెంటర్ వద్ద ఒక టీవి మెకానిక్‌షాప్‌లో పనిచేస్తున్న షేక్ మహ్మద్ అమీర్ విద్యుత్‌షాక్‌కు గురై మరణించాడు. గత కొద్దినెలలుగా టివి షాపులోమహ్మద్ అమీర్ మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. మరణించిన యువకుడు షేక్ అమీర్ పసుమర్రు గ్రామానికి చెందినవాడు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నాడు.

## హోమ్‌గార్డ్ శ్రీనివాసరావుకు సిఆర్‌క్లబ్ తరుపున రూ 50వేలు ఆర్ధిక సహాయం

చిలకలూరిపేట,ఆగస్టు6,ప్రభాతవార్త: పట్టణంలో ఇటీవల కాలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన హోమ్‌గార్డ్ శ్రీనివాసరావుకు సిఆర్ క్లబ్ తరుపున ఆర్ధిక సహాయం అందించారు. బుధవారం క్లబ్ కోశాధికారియం నరసింహరావు ఈ ఆర్ధిక సహాయాన్ని పట్టణ సిఐ పి రమేష్‌బాబు చేతులమీదుగా శ్రీనివాసరావుకు అందించారు. ఈ సహాయం అందించిన సిఆర్ క్లబ్ కార్యవర్గానికి పట్టణ సిఐ రమేష్‌బాబు అభినందనలు తెలియచేశారు.



## స్మార్ట్ మీటర్లకు,విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా సాగే ఉద్యమాల్లో అందరూ పాల్గొనాలి

**గుంటూరు కల్చరల్,ఆగష్టు 6,ప్రభాతవార్త :** విద్యుత్ సంస్కరణల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏకపక్షంగా రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న స్మార్ట్ మీటర్లు,మోపుతున్న విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ప్రజాగ్రహం పెల్లుబికుతోందని సామాన్య,మధ్యతరగతి ప్రజలు,విద్యుత్ వినియోగదార్లు ఈ ఉద్యమాల్లో స్వచ్ఛందంగా పాలొ ్గనాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.స్మార్ట్ మీటర్ల బిగింపుకు అయ్యే ఖర్చు సింగిల్ ఫేస్‌కి రూ.9వేలు త్రీఫేస్‌కి రూ.18వేలు చొప ్పన 93నెలలు వినియోగదారుల నుండి రాబోయే బిల్లుల్లో వసూలు చేయనున్నారని,బిల్లులు ఇకనుండి చాలా ఎక్కువగా వస్తాయని వినియోగదారులు చైతన్యంతో వ్యవహరించి మహోద్యమానికి సిద్ధం కావాలని ప్రభుత్వానికి తమ వ్యతిరేకతను తెలియజేయాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

## అణు వినాశనపు నూతన శకంలోకి అడుగులు వేస్తున్న ప్రపంచం

**గుంటూరు కల్చరల్,ఆగష్టు 6,ప్రభాతవార్త :** జపాన్‌లోని హిరోషిమా పై దాడి జరిగిన 80ఏళ్ళ తర్వాత మనం మన నడవడికను సరిదిద్దుకోక పోగా అణువినాశనపు నూతనశకంలోనికి అడుగులు వేసే పెద్ద పొరపాట్లు చేస్తూనే ఉన్నామని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన సభలో పాల్గొన్న వక్తలు ఆవేదన వ్యక్తంచేశారు.స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో హిరోషిమా పై దాడి జరిగి 80ఏళ్ళు పూర్తయిన సందర్భంగా "మృత్యువు ముంగిట మానవాళి" అన్న అంశంపై సభ జరిగింది.సభలో యోగాచార్యులు అచ్యుత ఇందుశేఖర్ మాట్లాడుతూ ప్రపంచ దేశాల మధ్య జరుగుతున్న యుద్దాలు,దురాక్రమణలు,పట్టుదలతో ఈ భూగోళం అణుయుద్ధపు అత్యంత ప్రమాదాన్ని ఎదుర్కొబోతుందని అర్ధమవుతుందన్నారు.సీనియర్ సిటిజన్స్ నాయకులు నారపరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం వివిధ దేశాల వద్ద 12,000అణ్వాయుధాలు ఉన్నట్లు అంచనా ఉందన్నారు.హిరోషిమా నాగసాకిలపై జరిగిన అణుబాంబుల దాడుల్లో 2,40,000మంది మరణించారని,10లక్షల మంది రేడియో ధార్మికత ప్రభావంతో నరకం చూశారన్నారు.సభలో విద్యావేత్త రవిబాబు,న్యాయవాది అవధానుల హరి,మురళీకృష్ణలు ప్రసంగించారు.

## పొగాకు బానిసలు వ్యసనం నుంచి బయటకు రావాలి

### -కెఎల్‌యు విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ కెఆర్‌ఎస్ ప్రసాద్

**తాడేపల్లి,ఆగష్టు 6,ప్రభాతవార్త :** పొగాకు ఉత్పత్తులకు బానిసలైనవారు ఆ వ్యసనం నుంచి బయటపడి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని కెఎల్‌యు విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ కెఆర్‌ఎస్ ప్రసాద్ సూచించారు.కేంద్ర యువజన వ్యవహారలు మరియు స్పోర్ట్స్ మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు కెఎల్‌యు ఎన్‌ఎస్‌ఎస్ ఎంసీఏ విభాగం జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమాల్లో భాగంగా దుగ్గిరాల



మండలంలోని రేవేంద్రపాడు గ్రామంలో పొగాకు ఉత్పత్తుల వలన కలిగే అనర్ధాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. బిడీ,సిగరేట్,గుట్కా,ఖైనీ తదితర పొగాకు ఉత్పత్తులు వాడకం వలన నోరు,గొంతు తదితర అవయవాలకు క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని గుండె,ఊపిరితిత్తులకు అనారోగ్య సమస్యలు వస్తాయని ఎంసిఏ విభాగాధిపతి డాక్టర్ సిహెచ్ కిరణ్‌కుమార్ వివరించారు.పొగాకు మానాలనే దృఢమైన నిర్ణయంతోపాటు నికోటిన్ రీప్లేస్‌మెంట్ థెరఫీ తీసుకోవడం,మెల్లగా తగ్గిస్తూ మానేయడం మానసిక ఒత ్తిడిని తగ ్గించేందుకు యోగ,ధ్యానం, వ్యాయామం చేయడం,కుటుంబ సభ్యుల మద్దతుతో పొగాకు ఉత్తత్తుల వ్యసనం నుంచి బయటపడవచ్చని విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి సలహాదారులు డాక్టర్ హబీబుల్లా ఖాన్ తెలియజేశారు.ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.సురేష్,ఎన్‌ఎస్‌ఎస్ ప్రొగ్రాం ఆఫీసర్ డాక ్టర్ డి.ఉషారాణి వాలంటీర్లను యూనివర్సిటీ విసి డాక్టర్ జి.పార్ధసారధి వర్మ,ప్రోవిసీలు డాక్టర్ ఏవిఎస్ ప్రసాద్,డాక్టర్ ఎన్.వెంకట్రామ్, కె.రాజశేఖరరావు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రొగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్‌రెడ్డి తదితరులు అభినందించారు.

## వెంకట్రావుకు తెదేపా శ్రేణుల ఘన సత్కారం

**తాడేపల్లి,ఆగష్టు 6,ప్రభాతవార్త :** రాష్ట్ర విద్యా,ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో తెలుగుదేశం పార్టీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులుగా రెండోసారి నియమితులైన టిడిపి తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావును స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి రాష్ట్ర బిసి సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్ ఇతర టిడిపి నాయకులు పుష్పగుచ్ఛం అందించి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.అలాగే టీడిపి సీనియర్ నాయకులు మేకా పుల్లారెడ్డిని కూడా ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా దానబోయిన సుందరరావుయాదవ్ మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గంలో మంత్రి నారా లోకేష్ దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న సుమారు 3వేల మందికి మొదటి విడతగా శాశ్వత పట్టాలు ఇచ్చారన్నారు.రెండో విడతలో ఇళ్ళ పట్టాల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.రైల్వే, కాల్వ,ఆటవీ,దేవాదాయ భూముల విషయంలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు.టిడిపి నాయకులు కళ్ళం బాపిరెడ్డి,కేళి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఏడాదిలోపే సుపరిపాలన అందించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు చూపిన చొరవ,కూటమిలో మిగతా పక్షాలకు ప్రాధాన్యత ఇస్తూ ఒకేమాట-ఒకేబాట అనేలా పాలన సాగిన విషయాన్ని తాడేపల్లి పట్టణంలో టిడిపి తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారని తెలిపారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు మున్నంగి సంజీవరెడ్డి,పుల్లెపు భాస్కరరావు, కళ్ళం బాపిరెడ్డి,ఇట్టా పెంచలయ్య,కేళి వెంకటేశ్వరరావు,అద్దంకి మురళీ,మండవ గోపాలరావు,కొర్రపాటి విజయకుమార్,తాడిబోయిన భాస్కర్,వంగర శంకర్రావు,దాసరి పాండు,తాడిబోయిన గోపి,నక్క నవీన్‌రాజా,అడపా నరేష్,షేక్ నాగూర్ వలి,దేవుళ్ళ ప్రసాద్,సింకా శ్రీనివాసరావు,తురక దుర్గారావు,సూరగాని కిరణ్,కంభం సాయిచంద్,దర్శి రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి యోగ పోటీలకు తిరుమల ఇంజనీరింగ్ విద్యార్థిని ఎంపిక

రొంపిచర్ల, ఆగస్టు 6 ప్రభాతవార్త : రాష్ట్రస్దాయి యోగ పోటీలకు తిరుమల ఇంజనీరింగ్ కళాశాల విద్యార్దిని పి ఏసు మరియమ్మ ఎంపికయ్యారు. వివరాలను మంగళవారం కళాశాలలో జరిగిన విద్యార్దిని అభినందన కార్యక్రమంలో



ప్రిన్సిపాల్ డాక్టర్ వైవి నారాయణ తెలిపారు. యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ వారు స్దానిక సరస్వతి శిశుమందిర్‌లో ఆగస్టు 3న నిర్వహించిన జిల్లా స్దాయి పోటీలలో మరియమ్మ పాల్గొని ఉత్తమ ప్రతిభ చూపి రాష్ట్ర పోటీలకు ఎంపిక కావటం జరిగిందన్నారు. 300మంది వివిధ కళాశాలల నుండి పాల్గొన్నపోటీలలో తమ విద్యార్దిని ప్రతిభతో విజయం సాధించేందుకు కృషి చేసిన ప్రొఫెసర్ కె రంగలక్ష్మిని ప్రిన్సిపాల్ డాక్టర్ వైవి నారాయణ అభినందించారు.

## ఎస్ఐ నరహరిని కలిసిన కూటమి నేతలు

**ప్రత్తిపాడు ఆగస్టు 6, (ప్రభాతవార్త):** శాఖా పరమైన బదిలీలలో భాగంగా నియోజకవర్గ కేంద్రం ప్రత్తిపాడుకు ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన నరహరిని మండల టిడిపి పార్టీ



అధ్యక్షుడు గింజుపల్లి శివరాంప్రసాద్ ఆధ్వర్యంలో కూటమినేతలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా తను మాట్లాడుతూ వివిధ సమస్యలపై స్టేషన్ కు వచ్చే మండల ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను సత్వర పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాకినేని జగన్ మోహనరావు,కాకాని సురేష్,కుర్రి సుబ్బారెడ్డి,డక్కుమల్ల భాగ్య రావు, వెలివెళ్ళి సుబ్బారావు,కాట్ర బాపయ్య చౌదరి,గోరిజవోలు శ్రీనివాసరావు, చెన్నుబోయిన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## 22న సామూహిక కుంకుమార్చనలు

**పొన్నూరు, ఆగస్టు 6,ప్రభాతవార్త:** శ్రావణ మాసం చివరి శుక్రవారమైన ఈ నెల 22వ తేదీన శ్రీ సహస్రలింగేశ్వర స్వామివారి దేవాలయంలో సామూహిక కుంకుమార్చనలు నిర్వహించనున్నట్లు కార్యనిర్వహణాధికారి గద్దె వెంకట అమర్నాథ్ తెలిపారు. దేవాలయంలో వేంచేసియున్న శ్రీ పార్వతీ అమ్మవారికి భక్తులచే ఉచిత సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గోత్ర నామాలతో పూజలు చేయించుకోవాల్సినవారు ముందుగా దేవాలయంలో పేర్లను మోదు చేసుకోవాలన్నారు. శ్రావణమాసం హిందువులకు అత్యంత పవిత్రమైన మాసమన్నారు. ఈ మాసంలో అమ్మవారికి పూజలు నిర్వహిస్తే అంతా మంచి జరుగుతుందన్నారు. శ్రావణమాసంలో అమ్మవారికి ఎక్కువ మంది భక్తులతో కుంకుమార్చనలు చేయిస్తే లోక కళ్యాణార్ధం బాగుంటుందనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.



## వరి వెదసాగుతో ఖర్చులు తగ్గించుకోవచ్చు

### మండల వ్యవసాయాధికారి ఆర్.వెంకటేశ్వరరావు

పొన్నూరు, ఆగస్టు 6,ప్రభాతవార్త: రైతులు వరి వెదసాగు చేపట్టడం ద్వారా వ్యవసాయంలో ఖర్చులు బాగా తగ్గించుకోవచ్చని మండల వ్యవసాయాధికారి ఆర్.వెంకటేశ్వరరావు సూచించారు. మండల పరిధిలోని మన్నవ, దొప్పలపూడి గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుతం వరి వెదసాగు చేస్తున్న



పొలంలో ఒక తేలికపాటి నీటి తడి ఇవ్వాలన్నారు. 20-25రోజుల పైరులో కలుపు నిర్మూలన యాజమాన్యం గురించి వివరించారు. ఊద గడ్డి జాతి కలుపు నివారణకు బెస్ పైరిబాక్ సోడియం ఎకరాకు 100-120ఎంఎల్ పిచికారి చేయాలన్నారు. వెడల్పాకు ఆకు కలుపు నివారణకు 2-4డి సోడియం సాల్ట్ ఎకరాకు 400గ్రాములు పిచికారి చేయాలన్నారు.భూసార పరీక్షలను అనుసరించి ఎరువులు వినియోగించాలన్నారు. ఎకరాకు 50కిలోల డిఏపి, యూరియా 30కిలోలు తొలిసారిగా వాడాలన్నారు. ప్రతి రైతు సీసీఆర్సీ కార్డులు పొందాలన్నారు. ఈ పంటనమోదు చేయించుకోవాలన్నారు. సీసీఆర్సీ కార్డులు తీసుకొని ఫసల్ బీమా వరి పైరుకు రూ.800లు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణాధికారి ఐ.శ్రీకాంత్, గ్రామ వ్యవసాయ సహాయకుడు కె.పవన్, ఎంపీఈఓ ఎస్.సురేష్‌బాబు, మండల పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి బాబూరావు, రైతులు పాల్గొన్నారు.

## హిమాలయ బేబీకేర్ బ్రెస్ట్‌ఫీడింగ్ కాంపెయిన్ ప్రారంభం

**విజయవాడ, ఆగస్టు 6, ప్రభాతవార్త :** తల్లులు తమ పిల్లలకు ఎప్పుడైనా, ఎక్కడైనా పాలు పట్టడమే లక్ష్యంగా హర్కదమ్ హర్మాకేసాత్ పేరిట కాంపెయిన్ ప్రారంభించినట్లు హిమాలయ వెల్నెస్ కంపెనీ బేబీకేర్ డైరెక్టర్ ఎన్వీ చక్రవర్తి తెలిపారు. కేవలం బేబీకేర్ ఉత్పత్తులకే పరిమితం కాకుండా తల్లులకు శారీరకంగా, సామాజికంగా తోడ్పడం లక్ష ్యంగా తమ సంస్థ పనిచేస్తుందన్నారు. 500 పైగా హ ్యపీ ఫీడింగ్ రూంస్ ద్వారా బిడ్డలకు ఫీడింగ్‌ను తల్లులు అందించే ఏర్పాటు చేశామన్నారు. ఆగస్టు 1 నుండి 7 వరకు వరల్డ్ బ్రెస్ట్ ఫీడింగ వీక్ సందర్భంగా పలు రకాలుగా ప్రచారం చేస్తున్నామన్నార.

## పట్టణంలో పారిశుద్ధ్య పనులను పరిశీలించిన ఎమ్మెల్యే చదలవాడ

**నరసరావుపేట, ఆగష్టు 6 ప్రభాతవార్త :** పురపాలక సంఘ పరిధిలో పారిశుధ్య పనులను బుధవారం శాసనసభ్యులు డాక్టర్ చదలవాడఅరవిందబాబు పరిశీలించారు. కమీషనర్ జస్వంత్‌రావు ఆయా పారిశుధ్య పనులకు సంబంధించి వివరాలను ఎమ్మెల్యేకు తెలిపారు. గుంటూరు రోడ్డులోని పలు వీధులలో వారు పర్యటించారు. ప్రధాన రహదారి వెంట గ్రీనరీకి సంబంధించి పలు సూచనలు చేసారు. పట్టణం పరిశుభ్రంగా ఉంచేందుకు నిరంతర పర్యవేక్షణ పారిశుధ్యంపై ఉంచాలన్నారు. ఇటీవల స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుల్లో పురపాలక సంఘానికి స్టార్ వన్ ర్యాంకు సాధించటం విశేషమన్నారు. చారిత్రాత్మక ఘనత మున్సిపాలటీ సాధించటంలో అధికారులు, పారిశుధ్య కార్మికులు,ప్రజల సహకారం ఉందన్నారు.ఇదే స్ఫూర్తితో నరసరావుపేట గ్రీన్ అండ్ క్లిన్ సీటీగా తయారు చేసుకోవలన్నారు. రాబోయే రోజుల్లో పరిశుభ్రత కోసం నిర్వహించే



కార్యక్రమాలను అమలు చేయాలని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకులు చేసే విమర్శలు పట్టించుకోవద్దని మున్సిపల్ అధికారులకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు సూచించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు , పురపాలక సిబ్బంది ఉన్నారు.

## ప్రజాసంఘాల ఆందోళన,ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేత

**నరసరావుపేట, ఆగష్టు 6 ప్రభాతవార్త :** విద్యాసంస్దలలో ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలకు ప్రవేశం లేదని రాష్ట్ర ప్రభుత్వం జీవోవిడుదల చేయటం దారుణమని ప్రజా సంఘాల నాయకులు విమర్శించారు. తక్షణమే ఈ జీవోను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ స్దానిక ఆర్డీవో కార్యాలయంలో వారు బుధవారం వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో నాయకులు చిలక చంద్రశేఖర్, వై వెంకటేశ్వరరావు, నల్లపాటి రామారావు, జి రామకృష్ణ, వినుకొండ పేరయ్య, బాదుగున్నల శ్రీను తదితరులు పాల్గొని మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు మేలుచేసేందుకు ఇలాంటి జీవోలు తెచ్చిందని విమర్శించారు. విద్యార్దులు మేలు కోరి రాజకీయా



పార్టీలు, ప్రజా సంఘాలు విద్యార్దులకు జరిగే అన్యాయాలను ప్రభుత్వం,అధికారుల దృష్టికి తీసుకుని రావటం జరుగుతుందన్నారు. దీని వలన ప్రభుత్వం తిరిగి ఇటువంటి నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేసారు.

## సిపిఐ 26వ మహాసభలు జయప్రదం చేయండి

### సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ

పొన్నూరు, ఆగస్టు 6,ప్రభాతవార్త: భారత కమ్యూనిస్టు పార్టీ, సిపిఐ 26వ మహాసభలను జయ ప్రదం చేయాలని నియోజకవర్గ సిపిఐ పార్టీ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ కోరారు. స్థానిక



సిపిఐ పార్టీ కార్యాలయంలో అందుకు సంబంధించిన గోడపత్రికలను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ, ఆరేటి రామారావు మాట్లాడుతూ ఈ నెల 17,18తేదీలలో గుంటూరులోని కొత్తపేట మల్లయ్య లింగం భవన్, సిపిఐ కార్యాలయం వద్ద ఉన్న విజయటాకీస్ స్థలములో జరుగుతా యన్నారు. మధ్యాహ్నం 3గంటలకు ప్రారంభమయ్యే సభలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. 17న బ్రహ్మానందరెడ్డి స్టేడియం వద్ద నుంచి ప్రదర్శన బయలుదేరి సభ జరిగే ప్రదేశానికి చేరుకొంటుందన్నారు. అక్కడ బహిరంగ సభ జరుగుతుందన్నారు. 18వ తేదీన కార్యాలయంలో ప్రతినిధుల సభ ఉదయం 10గంటలకు ప్రారంభమవుతుందన్నారు. మహాసభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర సిపిఐ కార్యదర్శి కె.రామకృష్ణ, సహాయ కార ్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు పాల్గొంటారన్నారు. సిపిఐ వందేళ్ళ ప్రస్థానంలో గుంటూరు జిల్లా సిపిఐ పార్టీ చేపట్టిన కార్యక్రమాలు సాధించిన విజయాల గురించి తెలియజేయడం జరుగుతుందన్నారు. అనంతరం నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. నూతన కార్యవర్గం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాట పందాల తీర్మానం జరుగుతుందన్నారు. గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో ఏడుకొండలు, గోవిందరాజులు, మీనుగ సత్యనారాయణ, కూచిపూడి రత్నబాబు, రాఘవులు, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడమే ప్రభుత్వ ధ్యేయం

### వ్యవసాయ సహాయ సంచాలకురాలు రామకోటేశ్వరి

**పొన్నూరు, ఆగస్టు 6,ప్రభాతవార్త:** వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకే ప్రభుత్వం వ్యవసాయ అనుబంధ శాఖలతో కలిసి పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఎడిఏ వి.రామకోటేశ్వరి అన్నారు. చేబ్రోలు మండల పరిధిలోని చేబ్రోలు, వడ్లమూడి గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రియదర్శిని మాట్లాడుతూ వరి పంట సాగులో వచ్చే పోషక లోపాలు, కలుపు మందుల యాజమాన్యంపై రైతులు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. రైతులు పండించిన పంటలను తప్పని సరిగా పంట నమోదు యాప్‌లో నమోదు చేయాలన్నారు. పంటల బీమా చెల్లించినట్లయితే ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు నష్టపరిహారం పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. మండల వ్యవసాయాధికారి పి.ప్రియదర్శిని మాట్లాడుతూ రైతులకు ఎరువుల కొరత లేకుండా చూసే ందుకు అన్ని రైతు సేవా కేంద్రాలలో ఎరువులు నిల్వ ఉండే విధంగా ప్రణాళికలను రూపొందించామన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. రైతులు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకానికి మండల పరిధిలో ఉన్న రైతులు అర్హత



ఉందని భావిస్తే రైతు సేవా కేంద్రంలో అర్జీతోపాటు సంబంధిత పత్రాలు సమర్పించాలన్నారు. కౌలు రైతులు తప్పని సరిగా సీసీఆర్సీ కార్డులు పొందాలన్నారు. రైతులు ఖరీఫ్ సీజన్‌కి వరి పంట సాగు చేసే రైతులు పిఎంఎఫ్‌బివై పథకం కింద ఒక ఎకరానికి రూ.800చెల్లించాలన్నారు. ఆగస్టు 15వ తేదీ లోపు చెల్లించే విధంగా రైతులు ఆలోచన చేయాలన్నారు. రైతులు ఎరువులు వాడేటప్పుడు నత్రజని, భాస్వరం, పొటాష్ ఏ సమయంలో ఎంతెంత మోతాదులో వాడాలి అనే విషయాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు వ్యవసాయాధికారి రాజవంశీ, శాస్త్రవేత్తలు దయాన, పుష్పరేఖ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నూరుశాతం అక్షరాశ్యత సాధించాలి

**బాపట్ల,ఆగస్టు6,ప్రభాతవార్త:** రాష్ట్రంలో నూరు శాతం అక్షరాశ్యత సాధించాలని వయోజన విద్యా శాఖ ఉప సంచాలకులు కే. ఆంజనేయులు అన్నారు.బుధవారం బడిచదువుకునోచుకోని15 ఏళ్ల దాటిన వయోజనులలో చదువురాని వారికి చదవడం, రాయడం



నేర్పించడంతో పాటు, ఆర్ధిక అక్షరాశ్యత మరియు డిజిటల్ అక్షరాస్యతలను నేర్పించడం కోసం వయోజన విద్య శాఖ అమలు జరుపుతున్న ఉల్లాస్ వయోజన అక్షరాస్యతా కార్యక్రమమ్ము రెండవ దశ ఉల్లాస్‌అక్షర ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా మండల స్థాయి కమిటీ సభ్యులైన ఎంపిడివోలు, ఎంఈవోలు, ఎపిఎంలు, ఎపిఓలు, సీఎంఎలకు జిల్లా కలెక్టరు జె. వెంకట మురళి ఆదేశముల మేరకు, బాపట్ల విస్తరణ శిక్షణా కేంద్రము నందు ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ శిక్షణా కార్యక్రమమును వయోజన విద్యా శాఖ ఉప సంచాలకులు కే. ఆంజనేయులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్షరాశ్యతలో మన రాష్ట్రం దేశంలో చాలా రాష్ట్రాల కంటే వెనక బడి ఉన్నందున 2029 సంవత్సరం నాటికి నూరు శాతం అక్షరాశ్యత సాధించాలని మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశముల మేరకు జిల్లాలో ఉన్న ఇతర ప్రభుత్వ శాఖల సహకారంతో బాపట్ల జిల్లాలో ఈ కార్యక్రమం త్వరలో ప్రారంభం కానున్నదన్నారు.ఈ సందర్భంగా ఈ శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.డిఆర్డిఏ మరియు మెప్మా లలో ఉన్న స్వయం సహాయక బృందాల మహిళలు మరియు ఉపాధి హామీ కూలీలలో ఉన్న చదువురాని వారిని గుర్తించి, వారికి చదువు చెప్పడానికి ప్రతి పది మందికి ఒక వాలంటీర్ టీచరు చొప్పున మొత్తం 85,558 మంది చదువురాని వారిని ఎంపిక చేయాలన్నారు, ఆ వివరాలను అందజేయవలసిందిగా వారికి సూచించారు. గుర్తించబడిన టీచర్లకు మండల స్థాయి కమిటీలు వారి మండలాలలో ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.ఈ శిక్షణ అనంతరం టీచర్లు వారికి కేటాయించబడిన అభ్యాసకులకు క్రియాత్మక, ఆర్ధిక మరియు డిజిటల్ అక్షరాస్యతను అందించాలన్నారు. బాపట్ల జిల్లా నోడల్ అధికారి మధుసూదనరావు మాట్లాడుతూ గ్రామ స్థాయి లో కార్యక్రమం విజయవంతంగా అమలు పరచడం లో ప్రతీ అధికారి తమ వంతు సహకారాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమానికి కొణిదల మనోరంజన్ బాబు రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో వివిధ మండలాల మునిసిపల్ కమీషనర్ లు ఎంపిడివోలు, ఎంఈవోలు, ఎపిఎం లు, ఏపీవో లు, మెప్మా సిఎంఎం లు, వయోజన విద్యా శాఖ పర్యవేక్షకులు హాజరయ్యారు.

## విద్యార్థులకు శక్తి యాప్ పై అవగాహన

**పిట్టలవానిపాలెం,ఆగస్టు6,ప్రభాతవార్త:** శక్తి యాప్ గురించి విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని చందోలు ఎస్సై ఎం వెంకట శివకుమార్ అన్నారు.బుధవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బాపట్ల డిఎస్పి ఆధ్వర్యంలో బాపట్ల రూరల్ సర్కిల్ సీఐ ఉత్తర్వుల మేరకు చందోలు ఎస్సై మరియు బాపట్ల శక్తి సబ్ డివిజన్ టీం ఆధ్వర్యంలో పిట్టలవానిపాలెం జూనియర్ కాలేజీ లో శక్తి యాప్‌ను ఎలా ఉపయోగించాలో విద్యార్థులకు అవగాహనకార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులతో సంభాషించి శక్తి యాప్ ద్వారా విద్యార్థులచే శక్తి టెస్ట్ కాల్స్ చేసి చూపించటం ద్వారా ప్రత్యక్షంగా విద్యార్థులకు శక్తి యాప్ గురించి అవగాహన కల్పించారు.శక్తీ వాట్స్ యాప్ కంప్లైంట్స్ ప్రాధాన్యత, గుడ్ టచ్ అండ్ బాడ్ టచ్, సెల్ఫ్ డిఫెన్స్ మరియు సోషల్ మీడియా ద్వారా ఫొటోస్ మార్ఫింగ్, ఫేక్ వీడియోస్ ఎలా ఎదుర్కోవాలి, యాంటీ డ్రగ్స్, సైబర్ నేరాలు పట్ల విద్యార్థులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల శక్తి సబ్ డివిజన్ టీం, చందోలు పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రతి ఎకరాను ఇ-పంటలో వెంటనే నమోదు చేయించుకోవాలి

### మండల వ్యవసాయాధికారి పోట్ల నరసింహారావు

**కారంపూడి, ఆగస్టు 6 ప్రభాతవార్త:** కారంపూడి మండలంలోని అన్ని గ్రామాల రైతులు పంట సాగు చేస్తున్న ప్రతీ ఎకరాను వెంటనే ఇ-పంటలో నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి పోట్ల నరసింహారావు తెలిపారు. మన గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లోని వ్యవసాయ సహాయకులను సంప్రదించి వెంటనే ఇ-పంటలో నమోదు చేసుకోవాలని చెప్పారు. ఇప్పటి వరకు రైతులు పొలాల్లో సాగు చేస్తున్న ప్రతీ ఎకరం పత్తి, వరి, ఇతర పంటలన్నింటినీ వెంటనే క్రాప్ బుకింగ్ చేసుకోవాలన్నారు. ఇ-పంటలో నమోదు చేసుకుంటేనే రైతులకు పంట బీమా వర్తిస్తుంది. పండిన పంటను అమ్ముకోవాలన్నా, పంటల నష్టం జరిగినప్పుడు పంట నష్టపరిహారం అందాలన్నా, పత్తి, వరి, ధాన్యం, కందుల పంటను అమ్ముకోవాలన్నా, కచ్చితంగా రైతులు వెంటనే పంటను ఇ-పంటలో నమోదు చేసుకోవాలని సూచించారు.

# ఎనలేని సంతృప్తి ఇచ్చే రక్తదానం : చిరంజీవి




**రక్తదానం** ఎనలేని సంతృప్తిని ఇస్తుంది. రక్తదానం అనగానే నా పేరు గుర్తుకు రావడం ఎన్నో జన్మల పుణ్యఫలం: మెగాస్టార్ చిరంజీవి 79వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకుని ఫీనిక్స్ ఫౌండేషన్, చిరంజీవి ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా మెగా బ్లడ్ డొనేషన్ డ్రైవ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సూపర్ హీరో తేజా సజ్జా, హీరోయిన్‌సంయుక్త అతిథులుగా హాజరయ్యారు. ఈరోజు నిర్వహిస్తున్న రక్తదాన కార్యక్రమంలో 800 మంది రక్తదానం చేస్తున్నారు. సేకరించిన రక్తాన్ని ఇండియన్ ఆర్మీకి డొనేట్ చేయనున్నారు. ఈ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ, ఈ అద్భుతమైన కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక నమస్కారాలు. నాకు అత్యంత ఆప్తుడైన సురేష్ చుక్కపల్లి వారు చేస్తున్న అనేక సామాజిక కార్యక్రమాలతో పాటు గత రెండేళ్లుగా ఈ బ్లడ్ డొనేషన్ కూడా మొదలుపెట్టి నా హృదయానికి మరింత దగ్గర అయ్యారు. ఇంత చక్కటి కార్యక్రమం చేస్తున్న నా మిత్రుడు సురేష్‌కి నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ కార్యక్రమానికి విచ్చేయడమే కాకుండా బ్లడ్ డొనేట్ చేసిన బిడ్డ లాంటి తేజకి హృదయపూర్వక ధన్యవాదాలు. ఇప్పుడే కాదు తన ఎన్నోసార్లు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన సంయుక్తకి, చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మాధవికి మిగతా అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. రక్తదానం చేస్తున్న దాతలు అందరికీ నేను శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. రక్తదానం చేయడం అనేది ఎనలేని సంతృప్తిని ఇస్తుంది. దాని వలన ఒక ప్రాణం నిలబడుతుంది. నేను ఇది ఎన్నో ఏళ్లుగా అనుభవిస్తున్న గొప్ప ఫీలింగ్. రక్తదానం గురించి నేను ఎన్నోసార్లు చెప్పాను. కానీ కొత్త జనరేషన్ కొత్త యువత వస్తుంది కాబట్టి ఈ విషయాన్ని మళ్లీ మళ్లీ చెప్పాల్సిన ఆవశ్యకత ఉంది. ఒక జర్నలిస్ట్ రాసిన ఆర్టికల్ చదివిన తర్వాతే నాకు బ్లడ్ బ్యాంక్ పెట్టాలనే ఆలోచన వచ్చింది.

ఆయనను ఇప్పటివరకూ చూడలేదు కానీ, ఎప్పుడూ గుర్తుచేసుకుంటూనే ఉంటాను. దాదాపు 27 ఏళ్ల క్రితం రక్తం దొరకక అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిసిన తర్వాత ఎందుకు రక్తం దొరకడం లేదు అనే ఒక ఆలోచన నన్ను ఎప్పుడు తొలుస్తూ ఉండేది. మన అభిమానుల్ని బ్లడ్ డొనేషన్ వైపు మళ్లించగలిగితే గనుక ఒక అత్యంత శక్తివంతమైన సామాజిక సేవ వైపు నడిపినట్లుగా ఉంటుందని, దాని ద్వారా వారికి కూడా ఒక మంచి సంతృప్తి వస్తుంది కదా, ఒక మంచి పనికి నాంది పలికిన వాడిని అవుతానని ఆరోజు ఇచ్చిన పిలుపు.. ఈరోజు లక్షల మంది రక్తదానం వైపు కదిలించింది. ఇది నాకు చాలా గర్వకారణంగా ఉంది. రక్తదానం అనగానే నా పేరు స్ఫురించడం అనేది దేవుడు నాకు ఇచ్చిన గొప్ప అవకాశం గా భావిస్తున్నాను. ఎన్నో జన్మలుగా చేసిన పుణ్యఫలంగా భావిస్తున్నాను. హీరో తేజ సజ్జామాట్లాడుతూ, మెగాస్టార్ చిరంజీవికి, ఈ కార్యక్రమానికివిచ్చేసిన అందరికీ నమస్కారం. ఇంత అద్భుతమైన కార్యక్రమాన్ని చేపట్టిన సురేష్ చుక్కపల్లికి హృదయపూర్వక ధన్యవాదాలు. రక్తదాతలందరికీ ధన్యవాదాలు అన్నారు. హీరోయిన్ సంయుక్త మాట్లాడుతూ, అందరికి నమస్కారం. ఇంత అద్భుతమైన కార్యక్రమాన్ని చేపట్టిన నిర్వాహకులకు ధన్యవాదాలు. నేను చిరంజీవి కి పెద్ద అభిమానిని. ఆయనతో ఈ వేదిక పంచుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఈరోజు ఇంతమందిరక్తదానం చేయడానికి మూల కారణమైన చిరంజీవి కి ధన్యవాదాలు. ఫీనిక్స్ గ్రూప్‌చైర్మన్‌సురేష్ చుక్కపల్లి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మాఅన్నచిరంజీవి, తేజ, సంయుక్త అందరికీ ధన్యవాదాలు.



## ప్రభాస్ హారర్ సినిమాకి షాకింగ్ రన్ టైంతో ఫుటేజ్!

**పాన్ ఇండియా** స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ చిత్రాల్లో తన కెరీర్ లో ఫస్ట్ ఎవర్ హారర్ సినిమాగా చేస్తున్న చిత్రం 'ది రాజా సాబ్" కూడా ఒకటి. దర్శకుడు మారుతీతో చేస్తున్న ఈ సినిమా పట్ల కూడా ఇపుడు మంచి హైప్ నెలకొనగా చిత్ర యూనిట్ సినిమా ఆఖరి దశకి తీసుకొస్తున్నారు. అయితే ఇది వరకు తెరకెక్కించిన ఫుటేజ్ మొత్తంపై నిర్మాత రివీల్ చేసిన అంశం ఒకింత షాకింగ్ అని చెప్పాలి. మరి అంత ఫుటేజ్ నుంచి ఎలాంటి సన్నివేశాలు తీసి విడుదల చేస్తారో చూడాలి. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తుండగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై భారీ బడ్జెట్ తో టీజీ విశ్వప్రసాద్ నిర్మాణం వహిస్తున్నారు .

# అందరి హృదయాలు దోచే 'బకాసుర రెస్టారెంట్ '

**వైవిధ్యమైన** పాత్రలతో.. విభిన్న చిత్రాలతో కమెడియన్‌గా, నటుడిగా తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్న నటుడు ప్రవీణ్. ఆయన తొలిసారిగా హీరోగా నటిస్తున్న చిత్రం 'బకాసుర రెస్టారెంట్'. హంగర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం హారర్ థ్రిల్లర్, కామెడీ, ఎమోషన్ అన్నీ రకాల అంశాల మేళవింపుతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఎస్‌జే శివ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో వైవా హర్ష టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు. కృష్ణభగవాన్ ,షైనింగ్ ఫణి, కేజీఎఫ్ గరుడరామ్, ఇతర ముఖ్య పాత్రలో యాక్ట్ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎస్‌జే మూవీస్ పతాకంపై లక్షమయ్య ఆచారి, జనార్ధన్ ఆచారి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ నెల 8న చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతుంది. ఈ సందర్భంగా నటుడు ప్రవీణ్‌తో జరిపిన ఇంటర్వ్యూ ఇది..

**'బకాసుర రెస్టారెంట్' ఎలాంటి క?**

ఈ సినిమా ఐదు పాత్రలతో నడుస్తుంది. ఇందులో కథను నడిపించే పరమేష్ అనే పాత్రలో నేను కనిపిస్తాను. నా పాత్రలో ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు ఎమోషన్ కూడా ఉంటుంది. నా పాత్రకు ఉండే ఓ యాంబిషన్ ఎలా ఫుల్‌ఫిల్ అయ్యింది అనేది ఆసక్తికరంగా ఉంటుంది. మీ పాత్ర చుట్టే కథ నడవడం, మీరు హీరోగా నటించడం వల్ల ఎమైనా ప్రెజర్‌గా ఫీలవుతున్నారా? నిజం చెప్పాలంటే ఇది కొంచెం బరువే. పర్‌ఫార్మెన్స్ వైజ్ నాది రెగ్యులర్ పాత్ర కాదు. కథలో హారర్, థ్రిల్లర్, మైథాలజీ ఇలా అన్నీ మిక్స్ అయ్యాయి. ఐదు పాత్రలున్న కథను నడిపించే పాత్ర కావడంతో కాస్త టెన్షన్‌గానే ఉంది. అయితే సినిమాను దర్శకుడుఎంతో క్లారిటీగా తెరకెక్కించాడు. అయితే సినిమానుమంచి ప్రమోషన్‌తో బయటికి తీసుకరావాల్సిన బాధ్యత నాపై ఉంది. ఈ విషయంలోనాకుసినీపరిశ్రమలోని అందరూ సహకరిస్తున్నారు.




**ఈ సినిమాలో మీ పాత్రలోఎంటర్‌టైన్‌మెంట్ ఉంటుందా?**

ఎంటర్‌టైన్‌మెంట్‌తోపాటుఎమోషన్‌కూడా ఉంటుంది. నా పాత్రలో ఎమోషన్‌ను పండించడమే నాకు చాలెంజింగ్‌గా అనిపించింది. ఓ పెయిన్‌ఫుల్ ఎమోషన్‌తోనే ఈ కథ ఎండ్ అవుతుంది.

**తిండిబోతు దెయ్యం మిమ్ములను ఇబ్బంది పెడుతుందా?** ఇదొక కాన్సెప్ట్ కథ. ఆ తిండిబోతు దెయ్యం పెట్టే ఇబ్బంది చాలా ఎంటర్‌టైనింగ్‌గా.. ఎమోషన్‌ల్‌గా ఉంటుంది.

**కమెడియన్‌గా హీరోగామారితే కమెడియన్‌గా అవకాశాలురావని అంటుంటారు?**

-అలాంటిదేమీ లేదు. అసలు నేను హీరోగా ఫీలయితే అలాంటి ఫీలింగ్ అందరిలో వస్తుంది. **దిల్ రాజు ఈ సినిమాను పంపిణీ చేస్తున్నారని తెలిసింది?**

-శిరీష్ సినిమా చూసి మంచి కథను ఎంచుకున్నారు అన్నారు. సినిమా ఆయనకు బాగా నచ్చింది. అందుకే ఎస్వీసీ ద్వారా విడుదల చేస్తున్నాం.

**సినిమాలో ఉండే స్పెషాలిటీ ఏమిటి?**

-ముఖ్యంగా పతాక సన్నివేశాలు చాలా ఎమోషనల్‌గా ఉంటాయి. ఈ కైండ్ ఆఫ్ ఎమోషన్ ఈ సినిమాలో కూడా ఉంటుంది. ఇది అందరి హృదయాలకు హత్తుకుంటుంది.

# 'బ్యాడ్‌గర్ల్స్' టైటిల్ లాంచ్




30 రోజుల్లో ప్రేమించడంఎలా సినిమాతో వంంచి జయాన్ని అందుకున్న డైరెక్టర్మున్నా ధులిపూడి నుంచి వస్తున్నమరో చిత్రం 'బ్యాడ్ గాళ్స్'. కానీ లా మంచోళ్లు అనేది ట్యాగ్ లైన్. అంచల్ గౌడ, పాయల్ చెంగప్ప, రోషిణి, యష్ణ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న ఈ చిత్రంలో రోహన్ సూర్య, ఎమౌయన్ కీలకపాత్రలు పోషిస్తున్నారు. నీలి నీలి ఆకాశం క్రియేషన్స్, ప్రశ్విత ఎంటర్ టైన్‌మెంట్, ఎన్‌వీఎల్ క్రియేషన్స్ బ్యానర్స్‌పై శశిధర్ నల్లా, ఎమ్మాడి సోమ నర్స య్య, రామిశెట్టి రాంబాబు, రావుల రమేష్‌ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఆస్కార్ విన్నర్ లిరిసిస్ట్ చంద్రబోస్ సాహిత్యం అందిస్తున్నఈచిత్రానికి అనూప్‌రూబెన్స్ సంగీతం అందిస్తు న్నారు. ఈచిత్రంటైటిల్ మోషన్ పోస్టంను ప్రసాద్ ల్యాబ్‌లో నిర్వహించిన గ్రాండ్ ప్రెస్‌మీట్‌లో దర్శకులు చందూ మొండేటి, శివ నిర్వాణ, కృష్ణ చైతన్య ముఖ్య అతిథులుగా పాల్గొని రివీల్ చేశారు. డైరెక్టర్ కృష్ణచైతన్య మాట్లాడుతూ ,మున్నా చాలా సరదాగా ఉంటాడు. చాలా కొద్ది మంది దర్శకులే కొత్తవాళ్లని పెట్టుకుని సినిమా చేస్తారు. నా మిత్రుడు మున్నా కష్టానికి తగిన ఫలితం రావాలి. అనూప్ రూబెన్స్ మ్యూజిక్ అద్భుతంగా ఉంటుంది. చంద్ర బోస్ పేరు ఉంటే చాలు. మొయిన్ 15 ఏళ్ల క్రితమే హీరో అవుతా అని చెప్పాడు. డైరెక్టర్ పవన్‌కి అప్పగించి నటుడిని చేశా. అక్కడి నుంచి మంచి క్యారెక్టర్స్ చేస్తూ ఇక్కడి వరకు వచ్చాడు. టీమ్ మొత్తానికి ఆల్ ది బెస్ట్‌శివ నిర్వాణ మాట్లాడుతూ, బ్యాడ్ గాళ్స్ మూవీ మంచి సక్సెస్ సాధించాలి. టీమ్ మొత్తానికి ఆల్‌ది బెస్ట్. నలుగురు కొత్త అమ్మాయిలను పెట్టి చేయడం నిజంగా సాహసమే. ఇంత యంగ్ టాలెంట్‌తో కాన్సెప్ట్ ఫిల్మ్‌ను తీస్తున్న మున్నా ముక్కుసూటి మనిషి. ఈ సినిమా అతడికి మంచి విజయాన్ని అందిస్తుంది. నిర్మాతలందరికీ మంచి డబ్బులు రావాలి. ఈ సినిమాకు రెండు మెయిన్ పిల్లర్స్ అనూప్, చంద్రబోస్. నీలి నీలి ఆకాశం ఎంతగానో వైరల్ అయింది. ఒక పాటతోనే మున్నా అందరికీ తెలిశాడు. అలాంటి పాట ఈ సినిమాలో కూడా ఒకటి ఉంది. ఈసినిమా మంచి విజయం సాధించాలి. కమెడియన్ భద్రం మాట్లాడుతూ, . ఈ సినిమా అందరికీ మంచి గుర్తింపు తీసుకురావాలని కోరుకుంటున్నా అని అన్నారు. డైరెక్టర్ చందూ మొండేటి మాట్లాడుతూ, ఈ సినిమాలో ఈ సినిమా పెద్దహిట్ అవ్వాలి. అందరికీ ఆల్‌ది బెస్ట్ అని అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ అనూప్ రూబెన్స్ మాట్లాడుతూ 30రోజుల్లో ప్రేమించడం ఎలా తర్వాత నేను మున్నాగారితో కలిసి వర్క్ చేస్తున్నా. ఈ సినిమా కూడా అద్భుతమైన చిత్రం అవుతుంది. నీలినీలి ఆకాశం బ్యానర్‌లో మున్నాతో కలిసి పని చేయడం సంతోషంగా ఉంది. ఆల్ ది బెస్ట్ టు అవర్ టీమ్ అని అన్నారు. . ఈ కథను ఐదారుగురు పెద్ద నిర్మాతలకు చెప్పాను. కొత్త అమ్మాయిలతో మార్కెట్ అవుతుందా అని అడిగారు. అందుకే నేను, నా క్లాస్‌మేట్స్ డబ్బులు పెట్టి ఈ సినిమా తీశాం. బాగా చదువుకున్నవాళ్ల కథ ఇది. అమ్మాయిలను పేరెంట్స్ భయంతో పెంచుతాం. అమ్మాయిలను భయంతో కాదు ధైర్యంతో పెంచాలి అని చెప్పే కథ ఇది. అమ్మాయిలను అమ్మోరులా పెంచాలి. స్కూల్లో అమ్మాయిలను తమను తాము కాపాడుకునే సెల్ఫ్ డిఫెన్స్ ఒక సబ్జెక్ట్‌లా పెట్టాలి. మా మూవీ టీమ్ నుంచి అన్ని రాష్ట్రాల సీఎంలకు, కేంద్రప్రభుత్వానికి రిక్వెస్ట్ చేస్తున్నా. ఈ బ్యానర్ పెట్టడానికి కారణం డైరెక్టర్ మారుతి వాళ్ల స్ఫూర్తితోనే బ్యానర్ పెట్టాం. ట్రైలర్, సాంగ్స్ నచ్చితేనే మా సినిమా చూడండి. నీలినీలి ఆకాశంలాంటి సాంగ్ ఉంది. డైరెక్టర్ బుచ్చిబాబుకు ఈ కథ చెబితే ఇది చిన్నసినిమా కాదు చాలా మంచి సినిమా అవుతుందని ప్రోత్సహించాడు. సుకుమార్ గారికి టైటిల్ చెబితే అదిరిపోయిందన్నారు. ఈ నలుగురు అమ్మాయిలను లైఫ్‌లో మర్చిపోలేను. రేణూ దేశాయ్ గారు ఇందులో ఒక మంచి క్యారెక్టర్ చేశారు. నెక్స్ట్ ఈవెంట్స్‌లో ఆమె పాల్గొంటారు.

# 'జీ5 '2025లో మరో సూపర్ హిట్




**'సట్టముం నీతియుం'** సిరీస్‌కు ఇంత పెద్ద విజయాన్ని అందించిన చేసిన తెలుగు ప్రేక్షకులకుథాంక్స్.. సక్సెస్ మీట్‌లో నిర్మాత శశికళ ప్రభాకరన్‌భారతదేశంలోని అతిపెద్దస్వదేశీ ఓటిటి ప్లాట్‌ఫారమ్ అయిన జీ52025లోమరోసూపర్‌హిట్ ప్రీమియర్ తో ఆడియెన్స్ ముందుకు రాబో తోంది. సంక్రాంతికి వస్తున్నం, రాబిన్‌హుడ్, భైరవం వంటి వరుస తెలుగు సూపర్ హిట్‌లను అందించిన తర్వాత జీ5 తెలుగు ఇప్పుడు మరో అద్భుతమైన సిరీస్‌ను అందించింది. శరవణన్ ప్రధాన పాత్రలో నటించిన 'సట్టముం నీతియుం' సిరీస్‌ను జీ5 తెలుగు ప్రేక్షకులకు అందించింది. 18 క్రియేటర్స్ బ్యానర్ మీద ఈ సిరీస్‌ను శశికళ ప్రభాకరన్ నిర్మించారు. షో రన్నర్‌గా సూర్య ప్రతాప్. ఎస్ వ్యవహరించారు. బాలాజీ సెల్వరాజ్ దర్శకత్వంలో వచ్చిన ఈ సిరీస్ తెలుగులో రీసెంట్‌గా స్ట్రీమింగ్ అయి మిలియన్ల స్ట్రీమింగ్ మినిట్స్‌తో దూసుకుపోతోంది. ఈ క్రమంలో 'సట్టముమ్ నీతియుమ్' సక్సెస్ మీట్‌ను మంగళవారం ఘనంగా నిర్వహించారు. శశికళ మాట్లాడుతూ, నిర్మాతగా ఇలా స్టేజ్ మీద మాట్లాడుతుండటం కొత్తగా ఉంది. యాంకర్‌గా ఎన్నో సార్లు మైక్ పట్టుకున్నా కూడా ఈ రోజు ఇలా కొత్తగా అనిపిస్తోంది. ఇదంతా కూడా నా భర్త ప్రభాకరణ్ వల్లే సాధ్యమైంది. ఈ సిరీస్ అందరినీ ఆకట్టుకుంటోంది.

ఈ సిరీస్‌ను ఇంత గ్రాండ్ సక్సెస్ చేసిన అందరికీ థాంక్స్. తెలుగులోనూ ఈ సిరీస్ అద్భుతంగా దూసుకుపోతోంది. ఈ సిరీస్‌కు పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. బాలాజీ ఈ సిరీస్‌ను కేవలం 13 రోజుల్లోనే పూర్తి చేశారు. ఆయన వల్లే ఈ సిరీస్ ఇంత అద్భుతంగా వచ్చింది. ఆర్ట్ డైరెక్టర్ భావన మాకు ఎంతో సపోర్ట్ ఇచ్చారు. శరవణన్ సర్ ఈ సిరీస్‌కు బ్యాక్ బోన్‌లా నిల్చున్నారు. నమ్రత ప్రస్తుతం చాలా బిజీగా మారిపోయారు. ఈ సిరీస్‌లో అందరూ అద్భుతంగా నటించారు. నా భర్త ప్రభాకరణ్‌కు సిరీస్‌లు, సినిమాల పట్ల ఎంతో ప్యాషన్ ఉంటుంది. ఆయనకు ఈ ప్రాజెక్ట్ చాలా ప్రత్యేకం. ఈ సిరీస్ కోసం ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపారు. ఇంత పెద్ద సక్సెస్ చేసిన ఆడియెన్స్‌కు థాంక్స్ అని అన్నారు. బాలాజీ సెల్వరాజ్ మాట్లాడుతూ, నన్ను నమ్మి అవకాశం ఇచ్చిన నా నిర్మాతలు, జీ5 టీంకు థాంక్స్.


నా ఫస్ట్ హీరో శరవణన్ సర్. ఈ సిరీస్‌లో పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. అందరూ ఈ సిరీస్‌ను చూసి ఎంజాయ్ చేస్తున్నారు. అన్నిభాషల్లో మంచి రెస్పాన్స్ వస్తుండటం ఆనందంగా ఉంది అని అన్నారు. లాయిడ్ జేవియర్ మాట్లాడుతూ, మమ్మల్ని మీడియా ఎప్పుడూ సపోర్ట్ చేస్తూనే ఉంటుంది. సట్టముం నీతియుం బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. పది రోజుల్లోనే వంద మిలియన్ల స్ట్రీమింగ్ మినిట్స్‌ను దాటేసింది. 13 రోజుల్లోనే ఇంత మంచి సిరీస్‌ను తెరకెక్కించడం మామూలు విషయం కాదు. పబ్లిక్ డిమాండ్ వల్లే ఈ సిరీస్‌ను ఇతర భాషల్లోకి డబ్ చేశాం. ప్రస్తుతం తెలుగులోనూ ఈ సిరీస్ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ఈ సిరీస్‌ను సక్సెస్ చేసిన ఆడియెన్స్‌కి థాంక్స్ అని అన్నారు. నటుడు శరవణన్ మాట్లాడుతూ, తమిళంలో ఈ సట్టముం నీతియుం సిరీస్ బ్లాక్ బస్టర్ అయింది. తెలుగులోనూ అంతే రెస్పాన్స్ వస్తోంది. ఈ సిరీస్‌ను సక్సెస్ చేసిన ఆడియెన్స్‌కు థాంక్స్ అని అన్నారు. ప్రభాకరన్ మాట్లాడుతూ, 'సట్టముం నీతియుం'సిరీస్‌ను ఆడియెన్స్ బ్లాక్ బస్టర్ చేశారు. మమ్మల్ని నమ్మిన జీ5 టీంకు థాంక్స్. బాలాజీ సెల్వరాజ్ ఈ సిరీస్‌ను అతి తక్కువ రోజుల్లో పూర్తి చేశారు. ఏజీఆర్ సర్‌కి ఫస్ట్ ప్రివ్యూ వేసి చూపించాం. అందరూ సిరీస్‌ను ఆదరిస్తున్నారు. తెలుగులో మా సిరీస్‌కు మంచి రెస్పాన్స్ వస్తోంది. ఈ సిరీస్‌ను సక్సెస్ చేసిన అందరికీ థాంక్స్ అని అన్నారు.

# 'ధూమ్3' మ్యూజిక్ స్ట్రాటజీ వాడుతున్న ఆదిత్య చోప్రా



**ప్రీ రిలీజ్ గ్లింప్స్**తో వెండి తెరపై హృతిక్, ఎన్టీఆర్ డాన్సింగ్ మ్యాజిక్ హైప్‌ను మరింతగా పెంచే ఆలోచనలో మేకర్స్. ఆదిత్య చోప్రా గత ముప్పై ఏళ్లుగా ఇండియన్ ఇండస్ట్రీలో వైవిధ్యమైన, విప్లవాత్మకమైన ఆలోచనలతో కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తూ ఎన్నో భారీ చిత్రాలను అందించారు. తాజాగా 'వార్ 2'కోసం ఆయన తన కజ్రా రే, ధూమ్ 3 రేంజ్‌లో మ్యూజికల్ స్ట్రాటజీని ఫాలో అవ్వాలని ఫిక్స్ అయ్యారు. యశ్‌రాజ్ ఫిల్ నిర్మించిన 'వార్ 2'లో హృతిక్ రోషన్, ఎన్టీఆర్ యాక్షన్, డ్యాన్ చూసేందుకు ఆడియెన్స్ ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఆగస్టు 14 ఎప్పుడెప్పుడు వస్తుందా? అని అభిమానులు, సినీ లవర్స్ అంతా ఆసక్తితో వెయిట్ చేస్తున్నారు. ఈ క్రమంలో యశ్ రాజ్ ఫిల్మ్స్ వార్ 2 నుంచి హృతిక్, ఎన్టీఆర్ డాన్సింగ్ సాంగ్‌కు సంబంధించిన గ్లింప్స్‌ను ఈ వారంలో విడుదల చేస్తున్నారు. ఇలా గ్లింప్స్‌ను విడుదల చేయటానికి గల కారణం. ఇద్దరు మేటి డాన్సర్ చేసే డాన్సింగ్ మ్యాజిక్‌ను సిల్వర్ స్క్రీన్‌పై చూసి ఓ అనిర్వచనీయమైన అనుభూతిని పొందాలనేదే ఆలోచన. ఈ ఏడాదిలోనే అత్యంత భారీ హైప్ వచ్చిన, క్రేజ్ దక్కిన చిత్రంగా 'వార్ 2' నిలిచింది. 'వార్ 2'నుంచి వచ్చిన ప్రతీ అప్డేట్ అందరినీ అలరిస్తూనే ఉంది. ప్రస్తుతం అందరి దృష్టి ఎన్టీఆర్, హృతిక్ డ్యాన్స్ నంబర్ పైనే ఉంది. ఈ విషయం నిర్మాత ఆదిత్య చోప్రాకు తెలుసు. విడుదల వరకు ఈ పాటకోసం హైప్‌ను పెంచేలా మేకర్లు ప్లానింగ్ చేస్తున్నారు. 'వార్ 2'ని బిగ్ స్క్రీన్‌లో చూసినప్పుడు, ఒకేసారి ఎన్టీఆర్, హృతిక్ కలిసి డ్యాన్స్ చేసే ఘట్టాన్ని చూసి ఎక్స్ పీరియెన్స్ చేయాలని దర్శక, నిర్మాతలు భావిస్తున్నారు అని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి."ఇది క్లాసిక్ ఆదిత్య చోప్రా గొప్ప స్ట్రాటజీ. ఇప్పటి వరకు 'బంటీ ఔర్ బబ్', కజ్రా రే వంటి పాటలను నేరుగా తెరపైనే చూపించారు. పైగా 'ధూమ్' పాటలన్నీ నేరుగా సిల్వర్ స్క్రీన్‌పైనే చూపించారు. =. ఇప్పుడు ఆడియెన్స్‌ను ఎన్టీఆర్హృతిక్ డ్యాన్స్ సాంగ్‌ను కూడా యూట్యూబ్‌లో రిలీజ్ చేయకుండా నేరుగా థియేటర్లో చూసి ఆడియెన్స్ ఎక్స్‌పీరియెన్స్ చేయాలనేది ఆదిత్య చోప్రా ప్లాన్.

# హిస్టారికల్ డ్రామా 'డేవిడ్‌రెడ్డి'



**మంచు మనోజ్,** హనుమ రెడ్డి యక్కంటి, వెల్వెట్ సోల్ మోషన్ పిక్చర్స్ పవర్ ఫుల్‌హిస్టారికల్ యాక్షన్ డ్రామా 'డేవిడ్ రెడ్డి ' డైనమిక్ పోస్టర్‌తో అనౌన్స్‌మెంట్ రాకింగ్ స్టార్ మనోజ్‌మంచు తన పాత్రలను, స్క్రిప్ట్ లను సెలెక్టివ్‌గా జాగ్రత్త గా ఎంచు కుంటున్నారు. తన తాజాప్రాజెక్ట్‌హిస్టారికల్ యాక్షన్ డ్రామా. హనుమ రెడ్డి యక్క ంటి దర్శకత్వం వహించగా, వెల్వెట్ సోల్ మోషన్ పిక్చర్స్ బ్యానర్‌పై మోతుకూరి భరత్, నల్లగంగుళ వెంకట్ రెడ్డి నిర్మిస్తు న్నారు. హిస్టరీ, రెబెలియన్‌తో కూడిన ఈ చిత్రం తెలుగు సినిమాకి ఓ మైల్ స్టోన్ కానుంది. డేవిడ్ రెడ్డి అనే టైటిల్‌తో వస్తున్న ఈ సినిమా కథ 1897 నుంచి 1922 వరకూ నడుస్తుంది. ఈ స్టోరీలో మనోజ్ ఎన్నడూ చూడని పవర్ఫుల్ రోల్‌లో కనిపించనున్నారు. కుల వ్యవస్థ ఒత్తిడుల నుంచి తిరగబడి, బ్రిటిష్ సామ్రాజ్యంపై తిరుగుబాటు చేసిన ఓ రెబల్ కథ ఇది. కథ రా, గ్రౌండెడ్, ఎమోషనల్ మాస్ టచ్ తో జనం గుండెల్లో నిలిచిపోయేలా వుంటుంది. 21 సంవత్సరాల క్రితం, ఇదే రోజున మంచు మనోజ్ దొంగ దొంగదితో అరంగేట్రం చేశారు. ఇప్పుడు, సరిగ్గా రెండు దశాబ్దాల తర్వాత, తన న్యూ బ్లాస్టింగ్ వెంచర్ డేవిడ్ రెడ్డిని ప్రకటించడం విశేషం. సినిమా ప్రేమికులకి ఇది మరిచిపోలేని మెమొరబుల్ మూమెంట్. ప్రస్తుతం ప్రీప్రొడక్షన్‌లో ఉన్న ఈ సినిమా టైటిల్ పోస్టర్ ఒక బోల్డ్ స్టేట్‌మెంట్ ఇస్తుంది. తెరపై చూపించే విప్లవానికి టోన్‌ను సెట్ చేస్తుంది. టైటిల్ డిజైన్‌ని మనోజ్ ఫేస్‌లోకి మార్చడం చాలా క్రియేటివ్‌గా వుంది. "మద్రాస్ ప్రెసిడెన్సీలో పుట్టాడు, ఢిల్లీలో పెరిగాడు, ఇప్పుడు బ్రిటిష్ సామ్రాజ్యాన్ని వణికిస్తున్నాడు!" అనే ట్యాగ్‌లైన్ కట్టిపడేసింది. విజువల్‌గా అద్భుతమైన పోస్టర్ సినిమా ఎంత పవర్ ఫుల్ గా వుంటుందో తెలియజేస్తోందన్నారు

# 'పరదా' బ్యూటిఫుల్ జర్నీ సాంగ్ రిలీజ్



**అనుపమపరమేశ్వరన్,** దర్శన రాజేంద్రన్, సంగీత, ప్రవీణ్ కాంద్రేగుల, విజయ్ దొంకడ, ఆనంద మీడియా 'పరదా' నుంచి బ్యూటీఫుల్ జర్నీ సాంగ్ ఎగరేయ్ నీ రెక్కలే రిలీజ్‌సినిమా బండి ఫేమ్ దర్శకుడు ప్రవీణ్ కాంద్రేగుల 'పరదా' అనే మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్ తో వస్తున్నారు. 'ది ఫ్యామిలీ మ్యాన్' సిరీస్ మేకర్స్ రాజ్, డికె మద్దతుఇస్తున్నారు. అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా, దర్శన రాజేంద్రన్‌తో పాటు, సంగీత ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆనంద మీడియా బ్యానర్‌పై శ్రీనివాసులు పివి, శ్రీధర్ మక్కువతో కలిసి విజయ్ దొంకడ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన గ్లింప్స్, టీజర్, సాంగ్స్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేశాయి. ఇప్పుడు మేకర్స్ థర్డ్ సింగిల్ ఎగరేయ్ నీ రెక్కలే పాటని రిలీజ్ చేశారు. ఎగరేయ్ నీ రెక్కలే బ్యూటీఫుల్ జర్నీ సాంగ్.

స్టార్ కంపోజర్ గోపీ సుందర్ మనసు హత్తుకునేలా అద్భుతంగా కంపోజ్ చేశారు. వనమాలి రాసిన లిరిక్స్ మీనింగ్ ఫుల్‌గా వున్నాయి.

రితేష్ జిరావు తన వోకల్స్‌తోమెస్మరైజ్ చేశారు. అనుపమ పరమేశ్వరన్, దర్శన రాజేంద్రన్, సంగీత జర్నీ ఎమోషనల్ అండ్ హార్ట్ టచ్చింగ్‌గా వుంది. అద్భుతమైన లోకేషన్స్‌తో చిత్రీకరించిన ఈ సాంగ్ విజువల్‌గా చాలా గ్రాండ్ గా వుంది. ఈ సాంగ్ ఇన్స్టంట్‌గా హిట్ అయ్యింది. ఈ చిత్రంలో రాగ్ మయూర్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమాకి మృదుల్ సుజిత్ సేన్ సినిమాటోగ్రాఫర్‌గా, ధర్మేంద్ర కాకరాల ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. 'పరదా' ఆగస్టు 22న ప్రేక్షకుల ముందుకు రానుంది.

తారాగణం: అనుపమ పరమేశ్వరన్, దర్శన రాజేంద్రన్, సంగీత, రాగ్ మయూర్‌సాంకేతిక సిబ్బంది:బ్యానర్: ఆనంద మీడియాదర్శకత్వం: ప్రవీణ్ కాంద్రేగుల, నిర్మాతలు: విజయ్ దొంకాడ, శ్రీనివాసులు పివి, శ్రీధర్ మక్కువ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: రోహిత్ కొప్పు, సంగీతం: గోపీ సుందర్, సాహిత్యం: వనమాలి, రచయితలు: పూజిత శ్రీకాంతి, ప్రహస్ బొప్పూడి, స్క్రిప్ట్: డాక్టర్ కృష్ణ, ప్రత్యూష, డీవోపీ: మృదుల్ సుజిత్ సేన్, ఎడిటర్: ధర్మేంద్ర కాకరాల, సౌండ్ డిజైన్: వరుణ్ వేణుగోపాల్, ఆర్ట్ డైరెక్టర్: శ్రీనివాస్ కళింగ, కాస్ట్యూమ్ డిజైనర్: పూజిత తాడికొండపీఆర్వో: వంశీశేఖర్, పబ్లిసిటీ డిజైన్స్: అనిల్ భాను.

7-8Pg5 9th page_7-8Pg5.qxd 8/6/2025 11:34 PM Page 1



# పిల్లల్ని కనండి..రూ.44వేలు పట్టుకోండి!

## చైనాలో యువ దంపతులకు జిన్‌పింగ్ సర్కార్ ఆఫర్



**బీజింగ్, ఆగస్టు 6:** ఒకప్పుడు ఒక బిడ్డకంటే ఎక్కువ ఉంటే 12 లక్షల రూపాయలు జరిమానాలు చెల్లించే చైనా పౌరులు ఇపుడు పిల్లల్ని కనాలని సంతానం పెంచుకోవాలంటూ ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇస్తోంది. గతంలో చైనా ప్రభుత్వం ఇంటికి ఒకే బిడ్డ ఉండాలంటూ హుకం జారీచేయడంతో ఎవ్వరూ ముందుకు రాలేదు. దీనివల్ల చైనాలో వృద్ధ జనాభా పెరుగుతోంది. వారి సంక్షేమభారం కూడా ప్రభుత్వం పైనే ఉంది. ఇందుకోసం శ్రామికశక్తిని అనివార్యంగా పెంచేందుకు చైనా ఇపుడు యువ జనాభాను ఎక్కువ కోరుతోంది. ఇప్పుడు చైనా ప్రభుత్వం యువకులు ఎక్కువ మంది పిల్లలను కనాలని కోరుకుంటోంది. దీనిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం మూడు సంవత్సరాల లోపు వయసున్న ప్రతి బిడ్డకు 3,600యువాన్లు (రూ. 44,000) ఇవ్వనుంది. ఈ పథకం జనవరి 1 నుంచే వర్తిస్తుంది. ఈ ఏడాది 20 మిలియన్ల కుటుంబాలకు సహాయం చేయడానికి బీజింగ్ 90 బిలియన్ యువాన్లు (లక్ష కోట్ల కంటే ఎక్కువ) ఖర్చు చేయాలని యోచిస్తోంది. గతంలో ఇలాంటి సహాయాన్ని కేవలం స్థానిక ప్రభుత్వాలు మాత్రమే అందించేవి. అయితే, దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ఇలాంటి సబ్సిడీ ఇవ్వడం ఇదే మొదటిసారి. ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తున్నప్పటికీ ఇవి జనన రేటును పెద్దగా పెంచకపోవచ్చని నిపుణులు చెబుతున్నారు. జపాన్, దక్షిణ కొరియాలో ఇలాంటి పథకాలు విఫలమయ్యాయి. చైనాలో చాలామంది యువత ఎక్కువ పనిగంటలు, ఖరీదైన ఇల్లు, ఉద్యోగ భద్రత లేకపోవడం వంటి సమస్యల కారణంగా ఒత్తిడికి గురవుతున్నారు. ఈ చిన్న ఆర్థిక సహాయం వారి పెద్ద సమస్యలను పరిష్కరించదు. కొంతమంది తల్లిదండ్రులు ఈ డబ్బును స్వాగతించినా, మరి కొందరు పిల్లలను కనడం గురించి ఇంకా సందేహంలోనే ఉన్నారు. ఒక బిడ్డను పెంచే ఖర్చు చాలాఎక్కువ, సంవత్సరానికి3,600 యువాన్లు కేవలం ఒక చిన్న సహాయం మాత్రమేనని జేన్ లీ చెప్పారు. జేన్‌కు 9 సంవత్సరాలు ఉన్నప్పుడు, అతడి తల్లిదండ్రులు రెండోబిడ్డను కన్నందుకు భారీ జరిమానా చెల్లించారు. ఇప్పుడు 25 సంవత్సరాల వయసున్న జేన్ పిల్లలను కనాలని ఆలోచించడం లేదని చెప్పారు. పిల్లలను కనడం నాకు మరిన్ని కష్టాలను తెస్తుంది. నేను ఒక పెట్టుబడిదారుడిని కాదు, నా బిడ్డకు మంచి జీవితం ఉండకపోవచ్చుఅని జేన్ అన్నారు. చైనా సోషల్ మీడియాలో యువకులు ఒక బిడ్డ పాలసీ సమయంలో వారి తల్లిదండ్రులు కట్టిన జరిమానాల పాత రసీదులను షేర్ చేస్తున్నారు. కష్టపడి చదువుకుంటే జీవితం మెరుగుపడుతుందని చాలా మంది అనుకున్నారు. కానీ ఇప్పుడు వారిలో ఆశలు సన్నగిల్లుతున్నాయని సీఎన్ఎన్ తెలిపింది. ఆస్తుల ధరలు చాలా ఎక్కువగా ఉన్నాయి. మంచి ఉద్యోగాలు బలమైన కుటుంబ పరిచయాలు ఉన్నవారికి మాత్రమే లభిస్తున్నాయి. చైనా ఒక బిడ్డ పాలసీని రద్దు చేసి ఇప్పుడు ముగ్గురు పిల్లల వరకు కనడానికి అనుమతించినప్పటికీ, జనన రేటు పడిపోతూనే ఉంది. గత మూడు సంవత్సరాలుగా చైనా జనాభా తగ్గుతూ వస్తోంది. పీటర్సన్ ఇనిస్టిట్యూట్ ఫర్ ఇంటర్నేషనల్ ఎకనామిక్స్ ప్రకారం 2023లో చైనాలో 9 మిలియన్ల జననాలు, 11.1 మిలియన్ల మరణాలు నమోదయ్యాయి.

జనాభా తగ్గుదల తిరిగి మార్చలేని స్థాయికి చేరుకుంటోందని ఇనిస్టిట్యూట్ పేర్కొంది. చైనాలో ఒక బిడ్డను పెంచడానికి సగటున 5,38,000 యువాన్లు (రూ. 65 లక్షలు) ఖర్చవుతుంది. ఇది దేశ సగటు ఆదాయానికి ఆరు రెట్లు ఎక్కువ. షాంఘై, బీజింగ్ వంటి నగరాల్లో ఈ ఖర్చు కోటిని దాటిపోతుంది. ఇలాంటి అధిక ఖర్చుల కారణంగా చాలా మంది జంటలు పిల్లలను కనడానికి ఆసక్తి చూపడం లేదు.



### తొలగించిన 65 లక్షల

# ఓట్ల వివరాలు వెల్లడించాలి

### ఎన్నికల సంఘానికి సుప్రీం ఆదేశం

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణ తర్వాత సుమారు 65 లక్షల మంది ఓటర్లను లిస్టు నుంచి తొలగించిన విషయం తెలిసిందే. అయితే తొలగించిన ఆ 65 లక్షల ఓటర్ల వివరాలను వెల్లడించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఇవాళ సుప్రీంకోర్టు ఆదేశించింది. ఆగస్టు 12 లేదా 13వ తేదీల్లో బీహార్ 'సర్' ప్రక్రియపై సుప్రీంకోర్టులో మళ్లీ విచారణ జరగనున్నది. ఈ నేపథ్యంలో తొలగించిన ఓటర్ల వివరాలను బహిర్గతం చేయాలని సుప్రీంకోర్టు చెప్పింది. జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ ఉజ్వల్ భూయాన్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలు ఇచ్చింది. డిలీట్ చేసిన ఓటర్ల వివరాలను ఇప్పటికే రాజకీయ పార్టీలకు సమర్పించారని, అయితే ఆ వివరాలను బహిరంగంగా వెల్లడించాలని, ఈ కేసులో పిటీషన్ వేసిన అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్‌కు కూడా ఒకాపీని ఇవ్వాలని ధర్మాసనం ఆదేశించింది. శనివారంలోగా రిప్లై నమోదు చేయాలని, ఎడిఆర్‌కు చెందిన ప్రశాంత్ భూషణ్ దాన్ని పరిశీలిస్తారని, అప్పుడు ఏవిషయాన్ని వెల్లడించాలి, వెల్లడించకూడదో తెలుస్తుందని బెంచ్ తెలిపింది. తొలగించిన 65 లక్షల ఓటర్లు మరణించారా లేక శాశ్వతంగా ఇళ్లు మారారాఅన్న కారణాలు వెల్లడిస్తూ జాబితాను రిలీజ్ చేయాలని ఎడిఆర్ తన అప్లికేషన్‌లో కోరింది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు తాజా ఆదేశాలుఇచ్చింది. డిలీట్‌చేసిన లిస్టులో ఉన్న కనీసం 15 మంది బ్రతికి ఉన్నట్లు నిరూపిస్తే, ఈకేసును తీవ్రంగా పరిగణిస్తామని కోర్టు చెప్పింది.



### రష్యా అధినేత పుతిన్‌తో ట్రంప్ ప్రత్యేక రాయబారి

# స్టీవ్ విట్కాఫ్ సమావేశం

### వెల్లడించిన క్రెమ్లిన్

**మాస్కో, ఆగస్టు 6:** ఉక్రెయిన్‌తో యుద్ధం ముగింపుపై ఓ ఒప్పందానికి రావాలంటూ రష్యాపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒత్తిడి తీసుకొస్తున్నారు. దీనిపై నిర్ణయం తీసుకోకపోతే పెద్ద ఎత్తున సుంకాలతో శిక్షిస్తానని హెచ్చరిస్తున్నారు. ఈ పరిణామాల మధ్య ట్రంప్ ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్ నేడు మాస్కో వేదికగా రష్యా అధినేత పుతిన్‌తో సమావేశమయ్యారు. ఈ విషయాన్ని క్రెమ్లిన్ వెల్లడించింది. ఒప్పందం విషయంలో పుతిన్‌కు ట్రంప్ విధించిన గడువు ముగియనున్న నేపథ్యంలో ఈ భేటీ కీలక ప్రాధాన్యం సంతరించుకుంది. 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర ప్రారంభించిన విషయం తెలిసిందే. ఉక్రెయిన్ సైతం ఎదురు దాడులు కొనసాగిస్తుండటంతో ఇటీవల కాలంలో యుద్ధం తీవ్రత మరింత ముదిరింది. యుద్ధం ముగింపు విషయంలో ఇస్తాంబుల్ వేదికగా ఇరుదేశాల మధ్య జరిగిన మూడు రౌండ్ల చర్చలు విఫలమయ్యాయి. తాను అధికారంలోకివస్తే యుద్ధానికి తెరదించుతానని పేర్కొన్న డొనాల్డ్ ట్రంప్ ఈ మేరకు ప్రయత్నాలు చేస్తున్నారు. యుద్ధంముగింపుపై తొలుత 50 రోజుల్లోపు ఓ ఒప్పందానికి రావాలని రష్యాను హెచ్చరించిన ఆయన ఇటీవల ఆ గడువును మరింత తగ్గించారు. మరోవైపు అమెరికా కాలమానం ప్రకారం బుధవారం సాయంత్రం 4:30 గంటలకు ట్రంప్ ఓవల్ ఆఫీసులో కీలక ప్రకటన చేయనున్నట్లు సమాచారం. ఒకవేళ రష్యా కాల్పుల విరమణకు అంగీకరించకపోతే ఆ దేశంపై ఆంక్షలువిధించే అవకాశాలు కనిపిస్తున్నాయి. భారత్‌పైనా సుంకాలు పెంచుతానంటూ ట్రంప్ పేర్కొన్న విషయం తెలిసిందే.



# పరువునష్టం కేసులో రాహుల్‌కు బెయిల్!

**రాంచి,ఆగస్టు 6:** కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలతో దాఖలైన పరువునష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి బుధవారం ఝార్ఖండ్‌లోని చాయ్‌బాసా ఎంపీఎమ్మెల్యే కోర్టుకు ఆయన హాజరయ్యారు. రాహుల్ గాంధీ హాజరు అనంతరం న్యాయస్థానం ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. 2018లో చాయ్‌బాసాలో జరిగిన ఓ బహిరంగ సభలో అప్పటి బిజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్ షా ప్రతిష్ఠకు భంగం కలిగించేలా రాహుల్ గాంధీ వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ ప్రతాప్ కుమార్ అనే వ్యక్తి ఈ కేసు దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ప్రత్యేక న్యాయస్థానం, రాహుల్ గాంధీ వ్యక్తిగతంగా హాజరు కావాలని గతంలో ఆదేశాలు జారీ చేసింది. వాస్తవానికి జూన్ 26న హాజరు కావాల్సి ఉండగా, ఇతర కార్యక్రమాల కారణంగా తేదీని మార్చాలని రాహుల్ తరఫు న్యాయవాది ఝార్ఖండ్ హైకోర్టులో పిటిషన్ వేశారు. దాంతో ఆగస్టు 6న హాజరుకావాలని హైకోర్టు స్పష్టం చేసింది. కోర్టు ఆదేశాల మేరకు రాహుల్ గాంధీ ఈరోజు విచారణకు హాజరయ్యారు.

# కర్తవ్యభవన్ ప్రారంభించిన ప్రధానిమోడీ




**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** సెంట్రల్ విస్టాలో భాగంగా కొత్తపార్లమెంటు భవనంలోని కేంద్ర ఉమ్మడి సచివాలయ ప్రాజెక్టులోని భాగం అయిన కర్తవ్యభవన్‌ను ప్రధానిమోడీ బుధవారం ప్రారంభించారు. ఈ ప్రాజెక్టుకింద మొత్తం 10 కార్యాలయ భవనాలు నిర్మించనున్నట్లు కేంద్ర గృహనిర్మాణ పట్టణ ప్రజాపనులశాఖ తెలిపింది. సిసిఎస్-3గా పరిగణిస్తున్న కర్తవ్యభవన్‌లోకి కేంద్ర హోంశాఖ, విదేశీ వ్యవహారాలు,పెట్రోలియంశాఖ, ప్రధానమంత్రి ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వయిజర్ కార్యాలయాలు తరలించనున్నారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న సిసిఎస్-2, సిసిఎస్-3 భవనాలు వచ్చేనెలకి పూర్తికానున్నాయి. సిసిఎస్-10వ భవనం వచ్చే ఏడాది ఏప్రిల్ చివరినాటికి, ఆరు, ఏడుభవనాలు వచ్చే ఏడాది అక్టోబరునాటికి పూర్తవుతాయని సంబంధిత మంత్రిత్వ శాఖ ప్రకటించింది. 2019లో ప్రారంభించిన సెంట్రల్ విస్టాప్రాజెక్టులో సిద్ధమైన మొట్టమొదటిభవనం కర్తవ్యభవన్. 1950-1970మధ్య నిర్మించిన శాస్త్రిభవన్; కృషిభవన్, నిర్మాణ్ భవన్, ఉద్యోగ్‌భవన్‌లలో ఉన్న కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలన్నీ సిసిఎస్ ప్రాజెక్టుకింద నిర్మిస్తున్న కొత్తభవనాల్లోకి వచ్చేస్తాయి. నిర్మాణం పూర్తయ్యేవరకూ నాలుగుభవనాలనుంచి పనిచేస్తున్న కార్యాలయాలు రెండేళ్లపాటు కస్తూర్బాగాంధీ మార్గ్, మింట్‌రోడ్, నేతాజీ ప్యాలెస్‌లోని నాలుగు కొత్తభవనాల్లోకి వెళతాయని మంత్రి మనోహర్‌లాల్‌ఖట్టర్ తెలిపారు. కొత్తభవనాల్లో నేషనల్ మ్యూజియం, నేషనల్ ఆర్కైవ్స్, జవహర్ నెహ్రూభవన్, డాక్టర్ అంబేద్కర్ ఆడిటోరియంలున్నాయి. సెంట్రల్ విస్టా పునర్నిర్మాణప్రణాళిక కింద కేంద్రం ఇప్పటికే కొత్తపార్లమెంటుభవనం, ఉపరాష్ట్రపతి ఎన్‌క్లేవ్‌నునిర్మించింది. విజయ్‌చౌక్‌నుంచి ఇండియా గేట్‌వరకూ విస్తరించి ఉన్న కర్తవ్య మార్గాన్ని తిరిగి అభివృద్ధిచేసింది. కామన్ సెంట్రల్ సెక్రటేరియట్‌తోపాటు ప్రభుత్వం ఒక ఎగ్జిక్యూటివ్ ఎంక్లేవ్‌ను కూడా నిర్మిస్తోంది. దీనితో ప్రధానమంత్రి కొత్తకార్యాలయం, కేబినెట్ సెక్రటేరియట్, ఇండియా హౌస్, జాతీయ భద్రతా మండలి సెక్రటేరియట్‌లున్నాయి. ఎగ్జిక్యూటివ్ ఎన్‌క్లేవ్ రెండోదశలో ప్రధాన మంత్రి కొత్తనివాసాన్ని సైతం నిర్మించనున్నారు.

# తండ్రీకొడుకుల ఘర్షణ ఆపేందుకువెళ్లిన ఎస్ఐ దారుణ హత్య

**తిరుప్పూరు, ఆగస్టు 6:** తమిళనాడులోని తిరుప్పూర్ జిల్లాలో దారుణం జరిగింది. తండ్రీ కుమారుల మధ్య గొడవను ఆపేందుకు వెళ్లిన సబ్ ఇన్‌స్పెక్టర్‌ను దారుణంగా నరికి చంపారు. ఉడుమల్‌పేట సమీపంలోని కుడిమంగళం గ్రామంలో సోమవారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. రాత్రి గస్తీలోఉన్న ప్రత్యేక సబ్ ఇన్‌స్పెక్టర్ షణ్ముగవేల్‌కు అత్యవసర కాల్ ఒకటి వచ్చింది. దీంతో వెంటనే ఆయన ఘటనా స్థలానికి వెళ్లారు. స్థానిక అన్నాడిఎంకే ఎమ్మెల్యేకు చెందిన ఒక ప్రైవేట్ ఎస్టేట్‌లో పనిచేసే మూర్తి, ఆయన ఇద్దరు కుమారులు తంగపాండియన్, మణికందన్ మధ్య తీవ్ర వాగ్వివాదం జరుగుతోంది. కొడుకులిద్దరూ కలిసి తండ్రిపై దాడి చేయడంతో షణ్ముగవేల్ జోక్యం చేసుకుని, గాయపడిన మూర్తిని ఆసుపత్రికి తరలించడానికి అంబులెన్స్‌ను పిలిపించారు. ఈ క్రమంలో పెద్ద కొడుకు తంగపాండియన్‌తో షణ్ముగవేల్ మాట్లాడుతుండగా, చిన్న కొడుకు మణికందన్ కొడవలితో ఆయనపై దాడి చేశాడు. ఆ తర్వాత తండ్రి, పెద్ద కొడుకు కూడా ఆ దాడిలో పాల్గొన్నారు. పోలీస్ అధికారిని వెంబడించి నరికి చంపారు. షణ్ముగవేల్ డ్రైవర్ తప్పించుకుని అధికారులకు సమాచారం అందించాడు. ఈ ఘటనలో నిందితులైన ముగ్గురూ ప్రస్తుతం పరారీలో ఉన్నారు. వారికోసం ఐదు ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేశారు.

# ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యాకోసం పాక్, చైనా కిరాయి సైనికులు: జెలెన్‌స్కీ



**క్యీవ్, ఆగస్టు 6:** ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యా తరఫున చైనా, పాకిస్థాన్‌తో పాటు మరికొన్ని దేశాలకు చెందిన కిరాయి సైనికులు పోరాడుతున్నారని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీ సంచలన ఆరోపణలు చేశారు. రష్యా పక్షాన పోరాడుతున్న ఈ విదేశీ కిరాయి మూకలకు తగిన విధంగా బదులిస్తామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.

జెలెన్‌స్కీ కీలకమైన వోవ్‌చాన్స్క్ యుద్ధ క్షేత్రంలో పర్యటించి, అక్కడి సైనికులతో సమావేశమయ్యారు. ఈ పర్యటన అనంతరం జెలెన్‌స్కీ సోషల్ మీడియా వేదికగా ఈ వివరాలు వెల్లడించారు. వోవ్‌చాన్స్క్ ప్రాంతంలో దేశాన్ని రక్షిస్తున్న మన సైనికులను కలిశాను. యుద్ధ క్షేత్రంలోని పరిస్థితులు, రక్షణ వ్యూహాలపై కమాండర్లతో చర్చించాను. ఈ సందర్భంగా, రష్యా పక్షాన చైనా, పాకిస్థాన్, తజికిస్థాన్, ఉజ్బెకిస్థాన్‌తో పాటు కొన్ని ఆఫ్రికా దేశాలకు చెందిన కిరాయి సైనికులు యుద్ధంలో పాల్గొంటున్నట్లు మా సైనికులు నివేదించారు. దీనిపై మేము తప్పకుండా స్పందిస్తామని ఆయన పేర్కొన్నారు. దేశం కోసం పోరాడుతున్న సైనికులకు జెలెన్‌స్కీ కృతజ్ఞతలు తెలిపి, వారికి ప్రభుత్వ అవార్డులను ప్రదానం చేశారు. ఇదిలా ఉండగా, ఉక్రెయిన్ యుద్ధ భూమిలో పోరు తీవ్రంగా కొనసాగుతోంది. ఆగస్టు 5న ఒక్కరోజే రష్యా, ఉక్రెయిన్ దళాల మధ్య 143 సార్లు భీకర ఘర్షణలు జరిగినట్లు ఉక్రెయిన్ సాయుధదళాల జనరల్ తెలిపారు. ముఖ్యంగా పోక్రోవ్స్క్ సెక్టార్‌లో అత్యంత తీవ్రమైన దాడులు జరిగినట్లు ఆగస్టు 6న ఉదయం విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. గత 24 గంటల్లో రష్యాదళాలు రెండు క్షిపణిదాడులు,107 వైమానిక దాడులు చేశాయని, ఉక్రెయిన్ సైనిక స్థావరాలు, జనావాసాలపై 147 గైడెడ్ బాంబులను ప్రయోగించాయని ఆ నివేదిక వివరించింది. రష్యా దాడులకు ప్రతిగా, తమ వైమానిక, క్షిపణి దళాలు రష్యాకు చెందిన 14 లక్ష్యాలను ధ్వంసం చేశాయని ఉక్రెయిన్ సైన్యం తెలిపింది. వీటిలో శత్రువుల కమాండ్ పోస్టులు, సైనిక స్థావరాలు, ఆయుధాగారాలు ఉన్నట్లు స్పష్టం చేసింది.

# భారత్‌లాంటి బలమైన మిత్రుడి బంధం తెంచుకోవద్దు

### ట్రంప్‌కు రిపబ్లికన్‌నేత నిక్కీ హేలీ హితవు



**వాషింగ్టన్, ఆగస్టు 6:** భారత్ లాంటి బలమైన మిత్రుడితో బంధాన్ని తెంచుకోవద్దంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు నిక్కీ హేలీ హితవు పలికారు. భారత సంతతికి చెందిన నిక్కీ హేలీ సౌత్ కరోలినారాష్ట్రానికి గవర్నర్‌గా సేవలందించారు. రిపబ్లికన్ నేత అయిన హేలీ గతేడాది జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో పోటీ కోసం ప్రయత్నించారు. అయితే, చివరకు బరిలో నుంచి తప్పుకొని ట్రంప్‌కు మద్దతిచ్చారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తూ యుద్ధానికి పరోక్షంగా సాయపడుతోందంటూ భారత్‌పై ట్రంప్ అక్కసు వెళ్లగక్కుతున్నారు. చమురు కొనుగోళ్లు ఆపకుంటే భారీ మొత్తంలో టారిఫ్‌లు విధిస్తానని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో నిక్కీ హేలీ స్పందిస్తూ.. భారత్ లాంటి బలమైన మిత్రుడితో విభేదాలు వద్దని ట్రంప్‌కు హితవు పలికారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాలలో భారత్‌కంటే చైనానే ముందు ఉంటుందని గుర్తుచేశారు. అలాంటి చైనాపై విధించిన టారిఫ్‌లకు 90 రోజుల విరామం ప్రకటించిన ట్రంప్ భారత్‌పై మాత్రం టారిఫ్‌ల మీద టారిఫ్‌లు విధిస్తాననడం సరికాదని హేలీ అభిప్రాయపడ్డారు. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయకూడదు కానీ, చైనా చేయొచ్చా అంటూ హేలీ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.

# మొహాలి ఆక్సిజన్ సిలిండర్ ప్లాంట్‌లో భారీ పేలుడు

### ఇద్దరు కార్మికులు మృతి, మరో ముగ్గురికి తీవ్రగాయాలు

**మొహాలి, ఆగస్టు 6:** మొహాలి పారిశ్రామిక ప్రాంతంలో బుధవారం ఉదయం ఆక్సిజన్ సిలిండర్ ఫిల్లింగ్‌కేంద్రాలో భారీ పేలుడు సంభవించింది ఇద్దరు కార్మికులు చనిపోగా మరో ముగ్గురుకి తీవ్ర గాయాలయ్యాయి. ఉద్యోగులు సిలిండర్ ఫిల్లింగ్, లోడింగ్‌లో మునిగి ఉండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ సిలిండర్లు వైద్య రంగంలో ఆక్సిజన్ సిలిండర్లుగా వినియోగిస్తారు. ఒక సిలిండర్ హటాత్తుగా పేలిపోవడంతోనే ఈదుర్ఘటన జరిగింది. దీనితో భారీ ఎత్తున మంటలు చెలరేగి ఇతర సిలిండర్లను తాకడంతో ఫ్యాక్టరీలో భారీపేలుడు సంభవించింది. సమీపంలోని కట్టడాలకు కూడా భారీ నష్టం వాటిల్లింది. అత్యవసర స్పందన దళాలు అగ్నిమాపక యూనిట్లు పోలీసు సిబ్బంది, వైద్య సిబ్బంది హుటాహుటిన స్పాట్‌కువెళ్లారు. గాయాలపాలయిన వారిని వెంటనే ఫేజ్6లోని సివిల్ ఆసుపత్రికి తరలించారు. సిటీఎస్పీ సిరివెన్నెల మాట్లాడుతూ ప్రాథమిక దర్యాప్తులో పేలుడుకు గల కారణాలు నిర్ధారిస్తామన్నారు. బహుశా గ్యాస్ లీకేజి కారణంగా ఈప్రమాదం జరిగిఉంటుందని చెప్పారు. ఆప్రాంతంలోని కంబాలి గ్రామ సరిహద్దులవరకూ కూడా సిలిండర్ శకలాలు గాలిలోకి ఎగిరి పడినట్లు ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. బాధితుల శరీరాలుకూడా ముక్కలుగా తెగిపడ్డాయి.

మృతదేహం విడి భాగాలు పేలుడుస్థలంలో చెల్లాచెదురుగా పడిఉన్నాయి. సమీపం లోని పారిశ్రామిక యూనిట్లలోకూడా ఈ పేలుడుధాటికి స్వల్ప నష్టం జరిగిందని చెపుతున్నారు. ప్రమాదంతో ఈప్రాంతం మొత్తం ఎలాంటి కార్యకలాపాలు లేకుండా నిలిపివేసారు. ఫోరెన్సిక్ బృందాలు, ఫైర్‌సేఫ్టీ అధికారులు, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ నిపుణులు సంఘటన ప్రాంతంలో క్లూలకోసం కృషిచేస్తున్నారు. ఈప్రాంతంలో పేలుడు సంభవించే ప్రమాదకర సామగ్రి ఏదీ లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశాలు జారీచేసారు.

# డోజ్ మాజీ ఉద్యోగిపై ఇద్దరు యువకుల దాడి!

**వాషింగ్టన్, ఆగస్టు 6:** అమెరికా రాజధాని వాషింగ్టన్ డిసిలో జరిగిన ఒక ఘటన ఇప్పుడు దేశవ్యాప్తంగా రాజకీయ దుమారం రేపుతోంది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (డోజ్) మాజీ ఉద్యోగి ఎడ్వర్డ్ కోరిస్టీన్‌పై జరిగిన దాడి కలకల రేపింది. ఈ ఘటనకు సంబంధించి 15 ఏళ్ల వయసున్న ఇద్దరు బాలురను పోలీసులు అరెస్ట్ చేశారు. కోరిస్టీన్ అలియాస్ బిగ్ బాల్స్ డోజ్‌లో గుర్తింపు పొందారు. నగరంలోని లోగాన్ సర్కిల్ పరిసరాల్లో కోరిస్టీన్, ఆయన సహచరిపై దాడిజరిగింది. కొందరు టీనేజర్లు వారి కారును దొంగిలించడానికి ప్రయత్నించారు. ఆ సమయంలో కోరిస్టీన్ తన సహచరిని కారులోకి నెట్టి వారిని ఎదుర్కొన్నారు. దీంతో వారు ఆయనపై దాడికి పాల్పడ్డారు. సమీపంలో పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు జోక్యం చేసుకోవడంతో దుండగులు పారిపోయారు. మెట్రోపాలిటన్ పోలీస్ డిపార్ట్‌మెంట్ మేరీల్యాండ్‌కు చెందిన ఇద్దరు 15 యేళ్ల టీనేజర్లను కార్‌జాకింగ్ ఆరోపణలపై అరెస్టు చేసింది. దీనిపై ట్రంప్ మాట్లాడుతూ డిసి దీనిని త్వరగా సరిదిద్దుకోకపోతే నగరాలను ఫెడరల్ నియంత్రణలోకి తీసుకోవాల్సి వస్తుందని పోస్ట్ చేశారు.

వాషింగ్టన్‌లో నేరాలు నియంత్రణలో లేవని ట్రంప్ ఆవేదన వ్యక్తంచేశారు. వాషింగ్టన్ డిసికి రాష్ట్ర హోదా లేకపోవడంతో ఫెడరల్ పర్యవేక్షణ కొరవడుతోంది. ఫలితంగా నేరాలు పెచ్చుమీరుతున్నాయని చెబుతున్నారు. గతేడాది కూడా 14 ఏళ్ల కుర్రాడు కార్‌జాకింగ్‌లో ఒక లిఫ్ట్ డ్రైవర్‌ను చంపినట్టు ఆరోపణలు ఎదుర్కొన్నాడు. ఈ దాడిపై దర్యాప్తు కొనసాగుతోందని, మరికొంతమంది నిందితుల కోసం గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు.

# సంక్షిప్తంగా..

## కాలిఫోర్నియాలో వేగంగా వ్యాపిస్తున్న భారీ కార్చిచ్చు!



**వాషింగ్టన్, ఆగస్టు 6:** అమెరికాలోని సెంట్రల్ కాలిఫోర్నియాలో ఈ నెల 1న అంటుకున్న భారీ కార్చిచ్చు వేగంగా వ్యాపిస్తోంది. 'గిఫోర్డ్'గా పేర్కొన్న ఈ కార్చిచ్చు ప్రస్తుతం 65 వేల ఎకరాలకు పైగా విస్తరించింది. భారీగా మంటలు ఎగసిపడుతుండటంతో చుట్టుపక్కల దట్టమైన పొగ వ్యాపించింది. లాస్‌ఏంజెలెస్, వెంచురా, కార్న్ వంటి దక్షిణ కాలిఫోర్నియా కౌంటీల్లోని నివాసితులతో పాటు పొరుగున ఉన్న లాస్‌వేగాస్‌లోని ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. గాలి నాణ్యత క్షీణిస్తుండటంతో పలు సూచనలు చేశారు. ప్రభావం ఎక్కువగా ఉండే శాంటామారియా వంటి ప్రాంతాల్లోని వారిని తరలిస్తున్నారు. మరోవైపు మంటలను అదుపు చేసేందుకు అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. సోమవారం నాటికి 3 శాతం మాత్రమే అదుపులోకి వచ్చినట్లు అధికారులు తెలిపారు.

## తమిళనాడు మత్స్యకారులను విడిపించండి: స్టాలిన్



**చెన్నై, ఆగస్టు 6:** శ్రీలంక నౌకాదళం అరెస్టుచేసిన తమిళనాడు మత్స్యకారులను విడిపించేందుకు దౌత్యపరంగా కృషిచేయాలని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ కేంద్ర విదేశాంగమంత్రి ఎస్ జైశంకర్‌కు లేఖరాసారు. శ్రీలంక నావికాదళం 13 మంది తమిళనాడు మత్స్యకారులను తమ జలాల్లోకి ప్రవేశించారని అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం శ్రీలంక అధికారులు మొత్తం 173 ఫిషింగ్ పడవలతోపాటు 80 మంది మత్స్యకారులను అరెస్టుచేసారు. ఈ అరెస్టులవల్ల వారి కుటుంబాల జీవనోపాధి తీవ్రంగా దెబ్బతిన్నదని చెపుతున్నారు. అంతేకాకుండా కుటుంబాల్లో ఆందోళన కూడాప ఎరిగిందని తక్షణమే దౌత్యపరమైన చర్చలు, సంప్రదింపులతో వారి పడవలు, మత్స్యకారులందరినీ విడుదలచేయించాలని కోరారు. అంతకుముందు గతనెలలో కూడా స్టాలిన్ జైశంకర్‌కు ఇదే సమస్యపై మూడు లేఖలు రాసారు.

## సింహంతో చెలగాటమాడితే అంతే!

**భావ్‌నగర్, ఆగస్టు 6:** ఆహారం తింటున్న సింహానికి అత్యంత సమీపంగా వెళ్లి వీడియో తీసుకునేందుకు ప్రయత్నించి ప్రాణాల మీదకు తెచ్చుకున్న యువకుడి సంఘటన వెలుగులోకి వచ్చింది. ఈ వివరాల్లోకి వెళితే గుజరాత్‌లోని భావనగర్ జిల్లాలో ఈ సంఘటన చోటుచేసుకుంది. అడవిలో ఒక సింహం తాను వేటాడిన జంతువును తింటోంది. ఆ సమయంలో ఓ యువకుడు తన ఫోన్ చేతిలో పట్టుకుని నెమ్మదిగా దాని దగ్గరికి వెళ్లాడు. ఆ మృగరాజుతో ఓ క్లోజప్ వీడియో తీయాలన్నది అతని ఉద్దేశం. మొదట తన ఆహారంలో నిమగ్నమైన సింహం, కాసేపటికి తన దగ్గరికి వస్తున్న వ్యక్తిని గమనించింది. వెంటనే తీవ్ర ఆగ్రహానికిలోనైన సింహం, పెద్దగా గర్జిస్తూ ఆ యువకుడి వైపు దూసుకొచ్చింది. దీంతో భయపడిపోయిన ఆ యువకుడు, నెమ్మదిగా వెనక్కి అడుగులు వేస్తూ అక్కడి నుంచి తప్పుకున్నాడు. అదృష్టవశాత్తూ సింహం తన ఆహారం వద్దకు తిరిగి వెళ్లిపోవడంతో అతను సురక్షితంగా బయటపడ్డాడు. ఆ సమయంలో చుట్టుపక్కల ఉన్నవారు భయంతో కేకలు వేయడం వీడియోలో వినిపించింది.

## పక్షి ఢీకొట్టడంతో విమానం క్యాబిన్ మొత్తం పొగలు

**ప్యారిస్, ఆగస్టు 6:** పారిస్ వెళ్తున్న ఒక విమానం ముక్కు భాగాన్ని పక్షిఢీకొనడంతో క్యాబిన్ మొత్తం పొగతో నిండిపోయింది. దీంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. అనంతరం విమానం బయలుదేరిన 20 నిమిషాలకే వెనక్కి వచ్చింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియోను ఆర్‌టిడాట్‌కామ్ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. అందులో ఒక ప్రయాణికుడు ఆక్సిజన్ మాస్క్ పట్టుకుని భయపడుతుండటం కనిపిస్తుంది. ఐబేరియా విమానం ఐబి579 మాడ్రిడ్‌లోని అడోల్ఫో సువారెజ్ మాడ్రిడ్‌బారాజాస్ విమానాశ్రయం నుంచి బయలుదేరింది. గాల్లోకి ఎగిరిన 20 నిమిషాలకే ఒక పెద్ద పక్షి విమానం ముక్కు భాగాన్ని బలంగా ఢీకొంది. దీంతో విమానాన్ని వెనక్కి మళ్లించి అత్యవసరంగా ల్యాండ్ చేయాల్సి వచ్చింది. విమానంలో ఉన్న ప్రయాణికుడు జియాన్‌కార్లో సాండోవల్ ఈ భయానక దృశ్యాన్ని వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. మొదట అది సాధారణ గాలి దుమారం అనుకున్నాం, కానీ తర్వాత భయానక శబ్దాలు వినిపించడం మొదలైంది. ఏదో జరిగిందని మాకు అర్థమైందని ఆయన పేర్కొన్నారు.

7-8Pg6exHMNWJQE_7-8Pg6exHMNWJQE.qxd 8/7/2025 12:26 AM Page 1




# ఎంపి లాడ్స్ నిధులను ఏడాదికి 5 నుంచి 10 కోట్లకు పెంచండి

## - ఎంపి లాడ్స్ పనులకు పూర్తిగా జిఎస్‌టి మినహాయింపు ఇవ్వండి

## - లోక్ సభలో అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ

**అనంతపురం, ఆగస్టు 6 ప్రభాతవార్త బ్యూరో** ఎంపి లాడ్స్ నిధులను ప్రతి ఏటా ఒక్కొక్క ఎంపికి కేటాయించే రూ.5 కోట్లను కేంద్ర ప్రభుత్వం 10 కోట్లకు పెంచాలని అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ బుధవారం లోక్ సభలో కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎంపి లాడ్స్ నిధులతో చేపట్టే అభివృద్ధి పనులపై జిఎస్‌టి మినహాయింపును కూడా ఇవ్వాలని ఆయన కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్‌లో నిబంధన 377 కింద ఎంపి లాడ్స్ పథకంలో తక్షణ మార్పులు చేపట్టాలని బుధవారం పార్లమెంట్ సమావేశాల్లో విజ్ఞప్తి చేశారు. 2011 నుంచి ప్రతి ఎంపికి ఎంపి లాడ్స్ కింద ఏడాదికి 5 కోట్లు నిధులను కేటాయిస్తున్నారన్నారు. పెరిగిన ద్రవ్యోల్బనం, నిర్మాణ వ్యయాల పెరుగుదల, ప్రజా అవసరాలు పెరుగుదలతో నిధులు తక్కువ వస్తున్నాయని అనంతపురం లోక్ సభ వంటి గ్రామీణ నియోజకవర్గాల్లో తాగునీటి కొరత, రహదారుల నిర్మాణం, ఇతర అభివృద్ధి



పథకాలు చేపట్టేందుకు ప్రస్తుతం ప్రాథమిక అవసరాలకే ఎంపి లాడ్స్ నిధులు సరిపోవడం లేదని, అందులో భాగంగా రూ.5 కోట్ల నుంచి 10 కోట్లకు పెంచాల్సిన అవసరం ఉందని ఆయన విజ్ఞప్తి చేశారు. అదే విధంగా ఎంపి లాడ్స్ నిధులతో చేపట్టే అభివృద్ధి పనులపై జిఎస్‌టి మినహాయింపు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రం అమలు చేస్తున్న ఇతర సంక్షేమ పథకాల మాదిరే ఎంపి లాడ్స్ పనులకు జిఎస్‌టి మినహాయింపు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

ఇలాంటి చర్యల ద్వారా వెనుకబడిన రాయలసీమ లాంటి ప్రాంతాల్లో గ్రామీణ అభివృద్ధి చర్యలకు గ్రామీణాభివృద్ధి చర్యలను విస్తృతంగా చేపట్టేందుకు కేంద్రం ఆదుకున్నట్లు అవుతుందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి ఇతర మంత్రిత్వ శాఖలను ఎంపి అంబికా లక్ష్మినారాయణ ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.

ఈ విషయం లోక్ సభలో చర్చనీయాంశంగా మారింది.




కోనసీమ యూత్ సమ్మిట్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న మంత్రి నారా లోకేష్

# యూత్ సమ్మిట్‌ల ద్వారా యువత నైపుణ్యాలను మరింత మెరుగు పరుచుకోవాలి : మంత్రి లోకేష్

**విజయవాడ,ఆగస్టు 6, ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఆగస్టు 12న రాష్ట్ర కార్మిక శాఖామాత్యులు వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో రామచంద్రాపురంలో జరుగనున్న ..కోనసీమ యూత్ సమ్మిట్.. పోస్టర్ ను బుధవారం ఉదయం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో రాష్ట్ర ఐటీ మరియు విద్యా శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ., యువత లో దాగి ఉన్న టాలెంట్ ను, స్కిల్స్ ను రాష్ట్ర భవిష్యత్ అవసరాల కోసం వినియోగించుకునేందుకు కోన సీమ యూత్ సమ్మిట్ వంటి కార్యక్రమాలు దోహద పడతాయన్నారు. యువత తమ ఆలోచనలు వ్యక్తపరచడానికి యూత్ సమ్మిట్ సరి అయిన వేదికగా ఉపయోగపడుతుందని మంత్రి లోకేష్ అభిప్రాయం వ్యక్తం చేశారు. అభివృద్ధి అజండాగా భవిష్యత్ ప్రణాళికలు చర్చించడంతో పాటు, యువత లోని నాయకత్వ లక్షణాలు, పరిస్థితులకు తగినట్లు వేగంగా నిర్ణయాలు తీసుకునే ఆలోచన విధానాలను యూత్ సమ్మిట్ వంటి కార్యక్రమాల ద్వారా యువత అలవర్చు కోవాలని ఆయన సూచించారు. యువతకు ఎంతో ఉపయోగపడే ఇటువంటి కార్యక్రమ నిర్వహణ కు నడుబిగించిన మంత్రి సుభాష్ ను ఈ సందర్భంగా ఐటీ, విద్యా శాఖ మంత్రి లోకేష్ ప్రత్యేకంగా అభినందించారు. కేబినేట్ సమావేశానికి ముందు జరిగిన ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులైన నిమ్మల రామానాయుడు, ఆనం రాం నారాయణ రెడ్డి, కొలుసు పార్థసారథి, సవిత, గుమ్మడి సంధ్యారాణి, అనగాని సత్య ప్రసాద్, రాం ప్రసాద్ రెడ్డి, కొండపల్లి శ్రీనివాస్, జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# బాలాజీనగర్‌వాసులకు చిరుతల భయం !



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** అనాదికాలం నుండి ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి పలు రకాలుగా సేవలందించిన కుటుంబాలు, ఉద్యోగులు ,వ్యాపారులు, స్థానికులు ఇలా సుమారు ఐదువేల వరకు కుటుంబాలు నివాసముంటున్న తిరుమల బాలాజీనగర్ వాసులకు చిరుతల భయం వెంటాడుతోంది. ఇంకా ఏనుగులు, విషసర్పాలు, ఎలుగుబంట్లు,జింకలు కూడా ఈ పరిసరాల్లో ఆహారం కోసం వస్తుంటాయి. ఇలా వచ్చినపుడు ఇతర జంతువులు దాడిచేయడం అరుదుగా జరుగుతుంది. శేషాచలం అటవీప్రాంతం మధ్యలో ఏర్పాటైన బాలాజీనగర్‌లో గత దశాబ్దకాలంగా చిరుతలు, జింకలతో సావాసం చేయాల్సిన దుస్థితి ఉందని స్థానికులు వాపోతున్నారు. పైగా చీకటిపడితే ఎటువైపు నుండి చిరుతలు, పాములు ,ఎలుగుబంట్లు వస్తాయని భయాందోళన చెందుతున్నారు. రెండురోజుల క్రిందట ఏకంగా బాలాజీనగర్ సమీపంలోని గంగమ్మ ఆలయంవద్దకు చిరుతపులి రావడం, ఆ పరిసరాల్లో సంచరించడం సిసికెమెరాల్లో రికార్డయ్యింది. అంతేగాక పిల్లిని వేటాడేందుకు ప్రయత్నించి చివరకు అడవిబాట పట్టింది. బాలాజీనగర్ వాసుల భద్రతకు అటవీసరిహద్దుచుట్టూ కంచే వేస్తామని టిటిడి అధికారులు, తిరుపతి ఎమ్మెల్యే హామీ కూడా కలగానే మిగిలిపోయింది. బాలాజీనగర్‌లో అధికులు పలు రకాల వ్యాపారాలు చేసుకుని, టిటిడిలో విధులు ముగించుకుని అర్థరాత్రి వేళ కూడా ఇళ్ళకు చేరుకుంటారు. ఈ సమయంలో చిరుతపులులు దాడిచేస్తే పరిస్థితి ఏంటనే భయం ఉంది. కొన్ని వీధుల్లో వీధిదీపాలు కూడా సరిగా వెలగడంలేదని ఆవేదన చెందుతున్నారు. గతంలో ఈ ప్రాంతవాసులు కోళ్ళు,కుక్కలను పెంచుకోవడం నిషేధించారు. అయినా ఇళ్ళల్లో వదలిపెట్టిన చెత్తాచెదారం, ఆహారపదార్థాలు కూడా చిరుతలు రావడానికి కారణమని అటవీఅధికారుల వాదన. అటవీప్రాంతానికి సమీపంలోనే ఉన్న బాలాజీనగర్‌వాసులకు రక్షణగా కంచే ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# కృష్ణమ్మ హారతుల్లో పాల్గొన్న ఇఒ దంపతులు

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 6, ప్రభాతవార్త** పవిత్ర కృష్ణవేణి నదీమతల్లికి సమర్పించే హారతుల కార్యక్రమంలో ఇఒ వికె శీనా నాయక్ దంపతులు బుధవారం పాల్గొన్నారు. అనంతరం ఆయన దుర్గమ్మవారి ఆలయ బస్సులో ప్రయాణించి భక్తులతో సౌకర్యాలపై ముచ్చటించారు.

-శాశ్వత అన్నదాన పథకానికి విరాళం: దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి రు.1,01,116ల విరాళాన్ని మరియు బంగారు తాపడం పనులకు రు.1,01,116ల విరాళాన్ని బీమవరంకు చెందిన ఎం రాఘవమ్మ, కుటుంబీకులు బుధవారం అందించారు. అలాగే విజయవాడకు చెందిన మానేపల్లి వేంకట పద్మావతి, వేంకటలక్ష్మి రాజా పేరిట ప్రతిరోజు ఇద్దరికి అన్నదానం జరపడానికి రు.1లక్ష విరాళాన్ని బుధవారం ఆలయాధికారులకు అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

# స్వయం సహాయక సంఘాలకు లోకోస్ యాప్

**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** స్వయం సహాయక సంఘాలకు చెందిన పూర్తి లావాదేవీలు, సమావేశాలు తదితర వివరాలు అన్నీ ఒకేచోట ఉంచేందుకు కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన లోకోస్ యాప్ త్వరలో అందుబాటులోకి రానుంది. అవకతవకలను అరికట్టేందుకు, మహిళలకు పూర్తిస్థాయిలో సమాచారం అందించేందుకు 2023లో దీనిని పోర్టల్ రూపంలో తీసుకొచ్చింది. అయితే రాష్ట్రంలో ఇది పూర్తి స్థాయిలో అమలులోకి రాలేదు.. కూటమి అధికారంలోకి రావడంతో దీంతో క్షేత్రస్థాయి నుంచి దీని నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే జిల్లా, క్లస్టర్, మండల, గ్రామస్థాయిలో శిక్షణ మొదలు పెట్టారు. వీవోల నుంచి అధికారుల వరకు అందరికీ అవగాహన కల్పిస్తున్నారు. పొదుపు సంఘాలకు మంజూరవుతున్న రుణాల్లో కేంద్ర ప్రభుత్వం వాటా 60 శాతం. ఎన్ఆర్ఎల్ఎం(జాతీయ గ్రామీణ లైవ్లీహుడ్ మిషన్) పథకం కింద నిధులు ఇస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో దీనికి అనుబంధంగా ఎస్ ఎన్ఆర్ఎల్ఎం అమలవుతోంది. దీనిని సెర్ప్ శాఖ పర్యవేక్షిస్తోంది. ఇతర రాష్ట్రాల్లోనూ వివిధ విభాగాలు చూస్తున్నాయి. ఈ సందర్భంగా దేశం మొత్తం వివరాలు ఒకేచోట ఉండేలా ప్రణాళికలు చేపట్టారు. ఇందులో భాగంగా ఈ యాప్‌ను అందుబాటులోకి తెచ్చారు.సిబ్బందికి శిక్షణ పూర్తయ్యాక అన్ని వివరాలు ఈ యాప్‌లో కనిపించనున్నాయి. ఆండ్రాయిడ్ ఫోన్ లలో ప్లేస్టోర్ ద్వారా దీనిని డౌన్‌లోడ్ చేసుకోవాలి. అనంతరం ప్రత్యేక లాగిన్ ఐడీల ద్వారా ఎక్కడినుంచైనా వివరాలు చూడొచ్చు. సంఘాలతో పాటు జీవనోపాధుల ఫొటోలు, ఇతర వివరాలన్నీ ఇందులో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని, దీంతో ఆర్థికస్థితిగతులు తెలుస్తాయని డీఆర్డీఏ అధికారులు తెలిపారు,

# చట్టసభల్లో ఒబిసి రిజర్వేషన్లిచ్చే వరకు పోరాడతాం

## ఎంపిలు ఆర్ కృష్ణయ్య, బీద మస్తాన్

**అమరావతి, ఆగస్టు 6, ప్రభాతవార్త :** చట్టసభల్లో స్థానిక సంస్థల్లో జనాభా దామాషా ప్రకారం ఒబిసి రిజర్వేషన్లు సాధించడమే తమ అంతిమ లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వంపై అన్ని వైపుల నుండి ఒత్తిడి తెచ్చి సాధిస్తామని రాజ్యసభ సభ్యులు , బిసి జాతీయ నేతలు ఆర్ కృష్ణయ్య, బీద మస్తాన్‌రావులు అన్నారు.




విజయవాడలోని ఏపి కాన్ఫరెన్స్ భవన్లో బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఓబిసి జాతీయ సెమినార్‌లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ ఓబిసి హక్కుల సాధనకు దేశవ్యాప్తంగా పనిచేయాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్‌లు మహోన్నత కార్యక్రమం ముందుకు తెచ్చారన్నారు. ఓబిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖకోసం కేంద్రంలో కృషిచేస్తున్నామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సుజాన్ సింగ్, రాష్ట్ర నేతలు ఉన్నవ సుబ్బారావు, చాటపర్తి పోసి బా గిద్ద నాయుడు పరుశురాం, సుధాకర్ సింగ్ ఉన్నారు.

# యుద్ధప్రాతిపదికన పద్మావతి కళాశాల విద్యార్థినుల సమస్యలు పరిష్కారం

## - టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు

**తిరుపతి,ఆగస్ట్ 6ప్రభాతవార్తప్రతినిధి:** విద్యకు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్న తిరుమల తిరుపతిదేవస్థానం పరిధిలోని పద్మావతి మహిళ జూనియర్ కళాశాలలో విద్యార్థినులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు వెల్లడించారు.



విద్యార్థినులకు హాస్టల్స్ లో, గదుల్లో ప్రాథమిక అవసరాలను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని అక్కడికక్కడే జెఇఒ వీరబ్రహ్మంను ఆదేశించారు. విద్యార్థినులకు సౌకర్యంగా హాస్టల్స్‌సామర్థ్యాన్ని పెంపొందించాలని, వసతి సౌకర్యం పెంచాలని, వైద్యసౌకర్యాలు కల్పించాలని ఆదేశాలిచ్చారు. వేడినీటికోసం సోలార్ వాటర్ హీటర్స్,ఇ-లెర్నింగ్ సెమినార్ హాల్ ఏర్పాటుచేయాలని సూచించారు. పద్మావతి మహిళ జూనియర్ కళాశాల విద్యార్థినులు పలు సమస్యలను తనవరకు తీసుకువచ్చారని, ఆ సమస్యలు స్వయంగా తెలుసుకుని పరిష్కారానికి బుధవారం ఉదయం టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సిపిఆర్‌ఒ డాక్టర్ తలారి రవితో కలసి ఛైర్మన్ బిఆర్‌నాయుడు పద్మావతి మహిళ జూనియర్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ విద్యార్థినులతో పలకరించి వారినుండి సౌకర్యాలు కల్పనపై ఆరాతీశారు. టిటిడి విద్యాసంస్థల్లో విద్యార్థినులు చక్కగా చదువుకునే అవకాశం ఉందని, నాణ్యమైన విద్యాబోధన, హాస్టల్ వసతి కల్పిస్తున్నామన్నారు. హాస్టల్స్ లో మరమ్మతులు, ఫిజికల్ ఎడ్యుకేషన్ సౌకర్యం తదితర అంశాలపై ఆయన టిటిడి డిఇఒ వెంకటసునీల్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.భువనేశ్వరి,ఎస్‌ఇ మనోహరంతో చర్చించారు. అధికారులు అభివృద్ధికి సంబంధించి నివేదిక తయారుచేసి కార్యాచరణ సిద్ధంచేయాలని ఛైర్మన్ నాయుడు సూచించారు. విద్యార్థినులు చదువుకునేందుకు చక్కటి వాతావరణం, సౌకర్యాలు ఉండటం ఆనందంగా ఉందన్నారు. అదేవిధంగా కళాశాలలో ఉత్తీర్ణతశాతం బావుందన్నారు.

# బెల్టు షాపు కోసం టిడిపి నేతల మధ్య ఘర్షణ

## - మారణాయుధాలతో పరస్పరం దాడికి యత్నం

**కళ్యాణదుర్గం, ఆగస్టు 6 ప్రభాతవార్త :** కళ్యాణదుర్గం నియోజకవర్గ పరిధిలోని కుందుర్పి మండలం ఎళ్లచింత గ్రామంలో బుధవారం బెల్ట్ షాప్ నిర్వహణపై తెలుగుదేశం నేతల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. గ్రామస్తుల కథనం మేరకు తెలుగుదేశం పార్టీకి చెందిన వడ్డే తిమ్మప్ప గత సంవత్సర కాలంగా బెల్ట్ షాప్ నిర్వహిస్తున్నారు. అయితే అదే గ్రామానికి చెందిన మరో టిడిపి నేత వీరారెడ్డి మరో బెల్ట్ షాపుని తెరవడంతో ఘర్షణకు కారణమైంది. ఈ నేపథ్యంలో ఇద్దరు టిడిపి నేతల మధ్య బెల్ట్ షాపు నిర్వహణపై మారణాయుధాలు కొడవళ్ళు,ఇనుప రాడ్లు తీసుకొని ఘర్షణకు దిగారు. బెల్ట్ షాపు కోసం గ్రామంలో టిడిపిలో రెండు వర్గాలు ఏర్పడినట్లు అయింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

# సీమ మీదుగా సికింద్రాబాద్-మైసూర్ మధ్య బై వీక్లీ రైళ్లు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 6,ప్రభాతవార్త** రాయలసీమ మీదుగా సికింద్రాబాద్-మైసూర్-సికింద్రాబాద్‌ల మధ్య బై వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్ల సర్వీసులు నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. సికింద్రాబాద్ నుంచి మైసూర్ వెళ్లేనెంబర్ 07033ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈనెల 8నుంచి 29వరకు ప్రతి సోమ,శుక్రవారాల్లో సికింద్రాబాద్ నుంచి రాత్రి 10.10గంటలకు బయలుదేరి మంగళ,శనివారాల్లో సాయంత్రం 4గంటలకు మైసూరు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో మైసూర్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07034ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈనెల 5.20గంటలకు మైసూరులో బయలుదేరి బుధ,ఆదివారాల్లో ఉదయం 11గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైలు సర్వీసులు మార్గమధ్యలో బేగంపేట, లింగంపల్లి, వికారాబాద్,తాండూరు ,సేడం,యాద్గీర్,క్రిష్ణా, రాయచూరు, మంత్రాలయం, ఆదోని,గుంతకల్లు, అనంతపురం,ధర్మవరం, హిందూపురం, యలహంక,బెంగళూరు కంటోన్మెంట్, బెంగళూరు సిటీ,కెన్‌గేరి,మాండ్య స్టేషన్లలో నిలుస్తాయి.

# కనిమొళిని కలిసిన మంత్రి సీతక్క, మేయర్ సుధారాణి

## ఇరు రాష్ట్రాల్లో అమలవుతున్న



## పథకాల అమలు పురోగతిపై చర్చ

**వరంగల్ బ్యూరో, ప్రభాతవార్త :** డి ఎం కె కు చెందిన లోక్ సభ సభ్యురాలు కనిమొళిని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, గ్రేటర్ వరం గల్ మేయర్ గుండు సుధారాణి ఢిల్లీలో మర్యాద పూర్వకంగా కలి శారు. ఈ సందర్భంగా తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల్లో అమలవు తున్న వివిధ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలను ఇరు వురు నేతలు పంచుకున్నారు. అనం తరం కనిమొళి సీతక్కను తమిళ నాడు రావాలని ఆహ్వానించారు. ఈ ఆహ్వానంపట్ల సీతక్క ఏంపికి కృతజ్ఞ తలు తెలియజేశారు.

# విశాఖ రైల్వే జోన్ పిసిఇఇగా ఎపి శర్మ

## - ఆదేశాలు జారీ చేసిన రైల్వే బోర్డు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 6,ప్రభాతవార్త** భారతీయ రైల్వేలో విశాఖపట్నం కేంద్రంగా కొత్తగా ఏర్పాటు కానున్న దక్షిణ కోస్తా రైల్వే జోన్ విద్యుత్ విభాగం ప్రిన్సిపల్ సిఇఇగా ఏపి శర్మను నియమిస్తూ రైల్వే బోర్డు ప్రత్యేక సంచాలకులు రవీందర్ పాండే బుధవారం ఆదేశాలు జారీచేశరు. ప్రస్తుతం నైరుతి రైల్వేజోన్‌లో పిసిఇఇగా(ప్లానింగ్)గా పనిచేస్తున్న శర్మ 1987వ బ్యాచ్‌కు చెందిన భారతీయ రైల్వే డైరెక్ట్ ఐఆర్ఎస్ అధికారి, రైల్వేలోని వివిధ డివిజన్‌లు, జోన్‌లలో ఆయన వివిధ హోదాల్లో పనిచేశారు.

# కాళేశ్వరంపై అసెంబ్లీలో చర్చ జరగాలి

## కెసిఆర్ ప్రజలకు వాస్తవాలను తెలియజెప్పాలి

## నత్తనడకన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు

## సిపిఐ జాతీయ కార్యదర్శి చాడ వెంకటరెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో/జడ్చర్ల,ఆగస్టు 6 ప్రభాత వార్త:** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై జస్టిస్ పిసి గోష్ కమిషన్ రిపోర్ట్‌పై బయట చర్చలు చేయడం కాదు అసెంబ్లీలో చర్చలు జరగాలని సీపీఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల పట్టణంలోని గౌడ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సిపిఐ జిల్లా మహాసభల్లో చాడ వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక మీడియాతో మాట్లాడుతూ. కాళేశ్వరంపై గోష్ కమిషన్ రిపోర్ట్ పై మంత్రి వర్గం సమావేశమై చర్చించి ఈ అంశంపై అసెంబ్లీలో చర్చించాలని తీర్మానం చేయడం జరిగిందన్నారు. అసెంబ్లీలో కాళేశ్వరంపై తీర్మానం చర్చల్లో అప్పటి ముఖ్యమంత్రి ప్రస్తుత ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ తప్పనిసరిగా పాల్గొని వాస్తవాలను ప్రజలకు తెలపాలని అన్న మంత్రివర్గం




ఆమోదం లేకుండా కాళేశ్వరం నిర్మాణం జరిగిందని కాళేశ్వరం కాదు కూలేశ్వరం అయిందా అని, కాళేశ్వరం కమిషన్ కాదు కాంగ్రెస్ కమిషన్ అని బయట రకరకాల చర్చలు జరుగుతున్నాయని బయట చర్చలు కాదు, అసెంబ్లీలో చర్చలు చేస్తే ప్రజలు ఎవరు ఏంటి అనేది గుర్తిస్తారని అన్నారు. బీసీలకు 42 రిజర్వేషన్ పై కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో చేస్తుంది ధర్నాకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని కేంద్ర ప్రభుత్వంకూడా ఈ అంశంపై నాన్చకుండా త్వరగా ఆమోదం తెలపాలన్నారు. సినీ కార్మికులకు జరుగుతున్న అన్యాయాన్ని ఖండిస్తు న్నామని మొండిగా వ్యవహరిస్తున్న నిర్మాతల మండలిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారి సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్క రించాలని ఆయన డిమాండ్‌చేశారు. సినీ కార్మికుల సమ్మెకు సీపీఐ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా సైబర్ జాగృతా దివస్

## సైబర్ నేరాల కట్టడికి ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని టిజిసిఎస్‌బి డైరెక్టర్ శిఖా గోయల్ వెల్లడి




బంజారాహిల్స్‌లోని టిజిసిఎస్‌బి కార్యాలయంలో సైబర్ జాగృతా దివస్ కార్యక్రమంలో ఎన్‌సిసి విద్యార్థులతో కలిసి పాల్గొన్న పోలీసు అధికారులు.

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సైబర్ నేరాలను నివారించేందుకు, దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టిజిసిఎస్‌బి) బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా సైబర్ జాగృతా దివస్ పేరిట ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా రాష్ట్రంలోని అన్ని పోలీసు విభాగాల్లో గల పాఠశాలలు, కాలేజిలలో 577 సైబర్ అవగాహన కార్యక్రమాలను ఒకేసారి నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాలలో వేలాది మంది విద్యార్థులతో పాటు విద్యావేత్తలు, సైబర్ నేరాలపై అవగాహన కలిగిన నిపుణులు పాల్గొన్ని సైబర్ నేరాలను ఎలా నివారించాలనే దానిపై చర్చాగోష్టి నిర్వహించి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. దీంతో పాటు ప్రతీ పోలీసు యూనిట్ తమ పరిధిలోని విద్యా సంస్థలతో కలిపి ముఖ్యమైన అంశాలపై విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించింది. ఇందులో బిజినెస్ ఇన్వెస్ట్‌మెంట్ మోసాలు, ఐటెంటిటి థెఫ్ట్, లోన్ మోసాలు, ప్రకటనల మోసాలు, ఆన్‌లైన్ భద్రతా మోసాలకు సంబంధించి వాటిపై నిపుణులు విపులంగా వివరించారు. దీంతో పాటు విద్యార్థులకు సైబర్ సేఫ్టీ క్విజ్‌లు, సైబర్ క్రైం అంశాలపై చిన్నపాటి నాటకాలు, రెండు నిమిషాల అవగాహన రీల్స్, పోస్టల్ మరియు వక్తృత్వ పోటీలు నిర్వహించి వీటిలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ తరహా కార్యక్రమాల వల్ల రేపటి పౌరులైన విద్యార్థుల్లో సైబర్ నేరాలపై మరింత అవగాహన కలుగుతుందని, దీంతో పాటు నేరాల నివారణకు ఎలా వ్యవహరించాలనే దానిపై వారికి మంచి ఆలోచన వస్తుందని టిజిసిఎస్‌బి డైరెక్టర్ శిఖా గోయల్ తెలిపారు. ఈ సందర్భంగా అవగాహన కార్యక్రమాల్లో జిల్లా పోలీసు అధికారుల, ఎస్ హెచ్‌ఒలు గెస్ట్ స్పీకర్లుగా వ్యవహరించడంతో పాటు జడ్జిలుగా వుండి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో గెలిచిన పోస్టర్లు, నినాదాలు, ముఖ్యమైన సైబర్ భద్రతా సందేశాలు విద్యాసంస్థల సైబర్ ఫ్రీ వాల్ లో ప్రదర్శించేందుకు ఆదేశాలు జారీ చేశారు. కాగా బుధవారం రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సైబర్ జాగృతా దివస్‌ను పురస్కరించుకుని జరిగిన కార్యక్రమాల్లో ముఖ్యాంశాలను సోషల్ మీడియాలో షేర్ చేయనున్నారు. కాగా రాష్ట్రంలో ఒకేరోజు సైబర్ నేరాల నివారణకు సంబంధించి 577 కార్యక్రమాలు జరగడం ఇదే తొలిసారిగా టిజిసిఎస్‌బి డైరెక్టర్ శిఖా గోయల్ తెలిపారు. ప్రజలతో మమేకం అయ్యేందుకు దోహదం చేస్తుందని ఆమె తెలిపారు.

# నటుడు విజయ్ దేవరకొండను నాలుగు గంటలు ప్రశ్నించిన ఇడి

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన బెట్టింగ్ యాప్‌కు సంబంధించి దక్షిణాది సినీతారలను కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్ మెంట్ డైరక్టరేట్ (ఈడీ) విచారించడం కొనసాగుతూనే వుంది. గత నెల 30వ తేదీన ప్రకాష్ రాజ్‌ను ఐదు గంటల పాటు విచారించిన హైదరాబాద్ ఈడీ విభాగం అధికారులు బుధవారం విజయ్ దేవరకొండను నాలుగున్నర గంట లపాటు విచారించారు. ఈ సందర్భంగా విజయ్ దేవరకొండ తన బ్యాంకుల లావాదేవీలను, తాను ఏ యాప్‌తో ఒప్పందం కుదుర్చు కున్నానో? దాని వివరాలు, ఆ సంస్థ నుంచి తీసుకున్న నగదు వివరాలను ఈడీ అధికారులకు అందజేశారు. కాగా విచారణ అనంతరం విజయ్ దేవరకొండ మీడియాతో మాట్లాడుతూ బెట్టింగ్ యాప్‌లో తన పేరు రావడంతో విచారణకు హాజరైనట్లు తెలిపారు. అయితే భారత్‌లో బెట్టింగ్ యాప్ ఒక్కటే లేదని గేమింగ్ యాప్ కూడా వుందని ఆయన తెలిపారు. తాను బెట్టింగ్ యాప్‌ను ప్రమోట్ చేయ లేదని, ఎ23అనే గేమింగ్ యాప్ కోసం పనిచేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ రెండుయాప్‌లకు ఒకదానితో మరొకదానికి సంబంధంలేదని ఆయన తెలిపారు. దేశంలో చాలా రాష్ట్రాల్లో గేమింగ్ యాప్స్‌కు చట్టబద్దత వుందని, ఈ యాప్స్ నుంచి జీఎస్‌టితో పాటు ఆయా రాష్ట్రాలు స్థానిక పన్నులను కూడా వసూలు చేస్తున్నారని, వీటికి ఆయా రాష్ట్రాలు రిజిస్ట్రేషన్ లైసెన్స్ ఇస్తున్నా యని విజయ్ దేవరకొండ తెలిపారు. కాగా ఇదే కేసులో రానాతో పాటు మంచు లక్ష్మీలను కూడా ఈడీ అధికారులు విచారించనున్నారు.

# నేడు గోవాలో జాతీయ ఓబిసి మహాసభ

## హాజరుకానున్న గోవా,మహారాష్ట్ర సిఎంలు: జాజుల వెల్లడి

**హైదరాబాద్, ఆగస్టు 6,ప్రభాతవార్త:** గోవా రాష్ట్రంలోని డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆడిటోరియంలో గురువారం పదవ జాతీయ ఓబీసీ మహాసభను నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. మహాసభకు ముఖ్య అతిథులుగా గోవా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర పడ్నవిస్, మహారాష్ట్ర పిసిసి అధ్యక్షులు నాన్న పటేలే,మాజీమంత్రి,ఎంపీ ఈటల రాజేందర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తోపాటు దేశంలోని అఖిల పక్ష పార్టీల నాయకులు, దేశవ్యాప్తంగా ఉన్న సామాజిక ఉద్యమకారులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ నుండి వెయ్యి మంది ఓబీసీ ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు.

# గొలుసు చోరీ కేసులో నేరగాడి అరెస్టు

## నిందితుడిపై 26 క్రిమినల్ కేసులున్నట్లు వెల్లడించిన పోలీసులు

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** దేశ రాజధాని ఢిల్లీలో విఐపి జోన్‌లో కాంగ్రెస్ ఎంపి ఆర్.సుధ గత సోమవారం ఉదయం ఆరున్నర గంటల సమయంలో వాకింగ్ చేస్తుండగా ఆమె మెడలోని బంగారు గొలుసును లాక్కుని రెప్పపాటులో ఉడాయించిన నేరగాడిని పోలీసులు అరెస్టు చేయడంతో పాటు అతని వద్ద నుంచి బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నారు. ఎంపి మెడలో గొలుసును స్నాచింగ్‌కు పాల్పడ్డ నేరగాడిని సోహన్ రావత్ (24)గా గుర్తించారు. నిందితుడు దక్షిణ, తూర్పు ఢిల్లీలోని ఓక్లాకు చెందిన వాడుగా తేలింది. ఢిల్లీలోని చెక్ రిపబ్లిక్ కార్యాలయం సమీ పంలో గల చాణక్యపూరి వద్ద ఫుల్‌ఫేస్ హెల్మెట్ ధరించి స్కూటర్‌పై వచ్చిన రావత్ స్నాచింగ్‌కు పాల్పడగా

ఈ సందర్భంగా ఎంపి సుధ మెడకు గాయం అయ్యింది. ఈ ఘటనపై ఫిర్యాదు అందిన వెంటనే స్పందించి రంగంలో దిగిన ఢిల్లీ పోలీసులు, సౌత్ ఢిల్లీ పోలీసులు నేరగాడిని పట్టుకునేందుకు సంయుక్తంగా ఆపరేషన్ చేబట్టారు.



బుధవారం యూరియ కోసం బారులు తీరిన రైతులు

# దుబ్బాకలో యూరియా తిప్పలు

**దుబ్బాక, ఆగస్టు 6, ప్రభాతవార్త:** యూరియ కోసం రైతులు గత మూడురోజులుగా పడిగాపు కాస్తున్న యూరియ అందడంలో జాప్యం జరుగుతోంది. వర్ష కాలంలో రైతులు అధిక మొత్తంలో వరి, అలాగే మొక్కజొన్న, పత్తిసాగు కోసం యూరియ అధికంగా అవసరంఉండగా తగినంతగా యూరియ రైతులకు అందుబాటులో లేకపోయింది. దుబ్బాక మండల పరిధిలోని వ్యవసాయ సహకార సంఘంకార్యాలయం ఎదుట బుధవారం రైతులు యూరియ కోసం ఉదయం నుండి రాత్రి వరకు బారులు తీరారు. ప్రతి రోజు కేవలం 556 బస్తాల యూరియ మాత్రమే దుబ్బాకకు దిగుమతి అవుతోంది కాని ఇది రైతులకు సరిపోవడం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతులకు యూరియా అందించడంలో ప్రభుత్వం, అధికారులు పూర్తిగా విఫలమయ్యారు.

# జాతీయ చేనేత దినోత్సవం నిర్వహణకు ప్రభుత్వం ఏర్పాట్లు

## 33మంది నేత కార్మికులు,డిజైనర్లు కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డులకు ఎంపిక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు:** రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో గురువారం జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 33 మంది నేత కార్మికులు, డిజైనర్లకు కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డులు ప్రదానం చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత, పవర్‌లూమ్ కార్మికుల సంక్షేమం, అభివృద్ధికి పలు కార్యక్రమాలను అమలు చేసింది. అన్ని శాఖలు, కార్పొరేషన్లు, సంస్థలు టిజిసిఒ ద్వారా వస్త్రాలు కొనుగోలు చేయాలనే ఆదేశాలు జారీ చేసింది. 2025-26లో ఇప్పటివరకు రూ.587.26 కోట్ల విలువైన ఆర్డర్లు ఇచ్చింది. ఇందిరా మహిళ శక్తి స్వయం సహాయక బృందాలకు ఏడాదికి రెండు సార్లు ఉచితంగా చీరల పంపిణీ. 65 లక్షల మంది మహిళలకు పంపిణీ చేసేందుకు 131 మ్యాక్స్, 56 చిన్నతరహా పరిశ్రమలలో చీరలు తయారు చేయిస్తున్నారు. రూ.50 కోట్ల కార్పస్ ఫండ్‌తో గత ఏడాది టిజిఎస్‌సిఒ నోడల్ ఏజెన్సీగా వేములవాడలో యార్న్ డిపోను ఏర్పాటు చేసింది. కొండా లక్ష్మణ్ బాపూజీ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ని హైదరాబాద్‌లో నెలకొల్పింది. చేనేత కార్మికులకు రూ.లక్ష వరకు రుణ మాఫీ పథకాన్ని ప్రభుత్వం అమలు చేసింది. ఈ పథకానికి రూ.33 కోట్లు మంజూరు చేసింది. తెలంగాణ చేనేత అభయహస్తం (నేతన్న పొదుపు- థ్రిఫ్ట్ ఫండ్)లో భాగంగా కార్మికులు తమ జీతం నుండి 8శాతం పొదుపు చేస్తే, ప్రభుత్వం వారి జీతానికి డబుల్ మద్దతుగా ఇస్తుంది. ఈ పథకంలో దాదాపు 36,133 మంది కార్మికులు లబ్ధి పొందుతున్నారు. పవర్‌లూమ్ కార్మికుల థ్రిఫ్ట్ ఫండ్ పథకంలో దాదాపు 15 వేల మంది లబ్ధిపొందుతున్నారు. ఈ ఏడాది బడ్జెట్లో ఈ పథకానికి రూ.30 కోట్లు కేటాయించారు. తెలంగాణ నేతన్న భద్రత పథకం కింద చనిపోయిన చేనేత, అనుబంధ కార్మికుల కుటుంబాలకు రూ.5లక్షల ఆర్థిక సాయం అందజేస్తుంది. తెలంగాణ నేతన్నకు భరోసా పథకాన్ని కూడా ప్రభుత్వం అమలు చేస్తోంది. కార్మికులకు ప్రోత్సాహకంగా సంవత్సరానికి రూ.18 వేలు, అనుబంధ కార్మికులకు రూ.6వేలు అందిస్తుంది. ఈ ఏడాది రూ.12.20 కోట్ల పరిపాలనా అనుమతి కూడా ఇచ్చింది. **కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డుకు ఎంపికైన వారి జాబితా:** కరీంనగర్- తుమ్మ రామస్వామి,కరీంనగర్- గుర్రం కొండయ్య, మంచిర్యాల-లిక్కి శంకరయ్య, వరంగల్-కందె నర్సింగరావు,జనగాం-న్యాలపల్లి విజయ ప్రకాశ్, రాజన్న సిరిసిల్ల- ఎల్లేశ్వ, రంగారెడ్డి-గంజం శ్రీనివాస్, రంగారెడ్డి- గుర్రం చంద్రమౌళి,హైదరాబాద్-కర్నాలు రమేశ్,సిద్దిపేట-జింకం రాజేశం, సిద్దిపేట-బైరి శ్రీనివాస్,సిద్దిపేట-మంతాని వెంకటేశం,యాదాద్రి భువనగిరి-గూడ పవన్,యాదాద్రి భువనగిరి-కొలను శంకర్,యాదాద్రి భువనగిరి-సామల భాస్కర్, యాదాద్రి భువనగిరి-మంగళపల్లి శ్రీహరి,యాదాద్రి భువనగిరి-చెలిమల కృష్ణ, నల్గొండ-కర్నాటి నరుద్ధ, నల్గొండ- చింతకింది శ్రీనివాసులు,నల్గొండ-చిట్టిపోలు ధనుంజయ, నల్గొండ-గాజుల అనిల్,నల్గొండ-గుర్రం యాదయ్య,నల్గొండ-మునగపాటి శ్రీనివాస్, నల్గొండ కర్నాటి కృష్ణయ్య, నల్గొండ-అవలి రవీంద్ర, నారాయణపేట- జక్కు ఆంజనేయులు, నారాయణపేట-యంగల్ ఆంజనేయులు,జోగులాంబ గద్వాల్-సూర్య వెంకటేష్,జోగులాంబ గద్వాల్-లక్ష్మీ,వనపర్తి-దేవరకొండ సీతన్న,వనపర్తి-శిలుద్దన్న, వనపర్తి-మహాకాళి సులోచన,వనపర్తి-సారంగి రాములు ఉన్నారు.



# వైఆర్‌పి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 40 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు

**హైదరాబాద్,ఆగస్టు 6 ప్రభాతవార్త:** వైఆర్‌పి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు,చైర్మన్ ఎలికాల రవిప్రసాద్ బుధవారం మాదాపూర్‌లోని వైష్ణవి గ్రూప్ కార్పొరేట్ కార్యాలయంలోజరిగిన ఒక కార్యక్రమంలో రూ.9లక్షల విలువైన స్కాలర్‌షిప్‌ను 40మంది విద్యార్థులకు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ స్కాలర్ షిప్‌ను పొందిన వారిలో ఎంబిబిఎస్, ఇంజనీరింగ్, స్కూల్, ప్రొఫెషనల్ కోర్సుల అభ్యసించేవారు ఉన్నారు. విద్య, ప్రతిభ,ఆర్థికస్థితి ఆధారంగా చేసుకుని ఎంపిక చేసి విద్యార్థులకు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఇంత వరకు వైఆర్‌పి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణతోపాటు ఇతర రాష్ట్రాల్లో 350 విద్యార్థులకు ఈ స్కాలర్ షిప్‌లను అందచేసినట్లు తెలిపారు. తమ సంస్థద్వారా ఆర్థిక సాయం అందుకున్నవారిలో డాక్టర్లు, ఇంజనీర్లు, పోలీసు అధికారులు,ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నట్లు తెలిపారు. విద్యే సమాజాన్ని మార్చగలదు శక్తివంతమైన సాధనమని, మీకు చేసే సహాయాన్ని మీరు భవిష్యత్తులో మరొకరికి అందించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మానవ హక్కుల సంఘం చైర్మన్,జస్టిస్ షమీమ్ అక్తర్, రిటైర్డ్ ఐఏఎస్ ఎం. జగదీశ్వర్‌లు సంస్థ చేస్తున్న కార్యక్రమాలను ప్రశంసించారు.



బుధవారం జయశంకర్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న స్పీకర్ ప్రసాద్‌కుమార్, చైర్మన్ సుఖేందర్‌రెడ్డి తదితరులు

# జయశంకర్ చిత్రపటానికి స్పీకర్ ప్రసాద్‌కుమార్, చైర్మన్ సుఖేందర్‌రెడ్డి నివాళి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు6:** తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధే ఆశయంగా, శ్వాసగా యావజ్జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి జయశంకర్ అని పేర్కొన్నారు. మండలి చైర్మన్ మాట్లాడుతూ " తెలంగాణ రాష్ట్ర సాధనే శ్వాసగా జీవించిన మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే త్యాగం చేసారని వివరించారు. మన నీళ్లు మనకు, మన ఉద్యోగాలు మనకు అని గర్జించిన ధీశాలి ఆయన అని తెలిపారు. తెలంగాణ ఆవశ్యకతను యువతకు అర్థం అయ్యేలారచనలు చేసి, రాష్ట్ర సాధన ఉద్యమానికి ఊపిరిగా నిలిచారని చెప్పారు. జయశంకర్ జీవితం నేటి యువతకు ఆదర్శమని గుత్తా సుఖేందర్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వారి సేవలను గుర్తించి, వారి పేరుని భూపాలపల్లి జిల్లాకు, వ్యవసాయ యూనివర్సిటికీ పెట్టి గౌరవించుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ లేజిస్లేచర్ సెక్రెటరీ డా. నరసింహచార్యులు, శాసనసభ అధికారులు, ఉద్యోగులు, చైర్మన్‌పేషీ అధికారులు పాల్గొన్నారు.

# దోస్త్‌లో స్పెషల్ ఫేజ్ సీట్ల కేటాయింపు పూర్తి

**హైదరాబాద్,ఆగస్టు 6 ప్రభాతవార్త:** తెలంగాణలో డిగ్రీ ప్రవేశాలకు సంబంధించి దోస్త్ 2025-26 స్పెషల్ కేటాయింపు పూర్తయ్యిందని, మొత్తం 54,048 మంది విద్యార్థులు సీట్లు పొందినట్లు తెలంగాణ ఉన్నత విద్యామండలి ఛైరనమన్, కాలేజ్ విద్యాశాఖ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో మొత్తం సీట్లు పోందిన అభ్యర్థుల సంఖ్య 54,048కాగా మొదటి ప్రాధాన్యతలతో సీట్లు పొందిన వారు44,889 మంది సీట్లు పొందినట్లు చెప్పారు.రెండో ప్రాధాన్యత లేదా ఇతర ప్రాధాన్యలతో సీట్లు పొందిన వారు 9159 మంది, తక్కువ వెబ్ ఆప్షన్ ఇవ్వడంతో సీట్లు లభించని అభ్యర్థులు 3290 మంది ఉన్నట్లు తెలిపారు. స్పెషల్ ఫేజ్‌లో వెబ్ ఆప్షన్లు ఇచ్చిన అభ్యర్థుల సంఖ్య మొత్తం 57,338 మంది ఉన్నట్లు తెలిపారు. సీట్లు పొందిన అభ్యర్థులు ఈ నెల 8న ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలన్నారు. ప్రభుత్వం లేదా విశ్వవిద్యాలయ కళాశాలల్లో సీట్లుపొందిన వారు ఈ పాస్ ఫీజు రీయంబర్స్ మెంట్ అర్హత ఉన్నవారు రూ,500 లేదా 1000చెల్లించాల్సిన అవసరం లేదన్నారు.

సెల్ఫ్ రిపోర్టింగ్ చేసిన వారికి ఓటీపీ ఆధారంగా పూర్తి స్థాయి ధృవీకరణ జరుగుతుందని ఈ నెల 8లోగా తప్పనిసరిగా రిపోర్టు చేయక పోతే వారికి కేటాయించిన సీట్లు రద్దు అవుతాయన్నారు. కామర్స్‌లో 22,328, ఫిజికల్ సైన్సెస్‌లో 12,211,లైఫ్ సెన్సెస్‌లో 10,435, ఆర్ట్స్‌లో 8979, ఇతర కోర్సుల్లో 95 మంది సీట్లు పొందినట్లు చెప్పారు.

# బీహార్‌లో ఓట్లను తొలగించే కుట్రపన్నుతోన్న బిజెపి

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

**హైదరాబాద్,ఆగస్టు 6,ప్రభాతవార్త:** బీహార్ రాష్ట్రంలో జరుగబోతున్న ఎన్నికల్లో తనకు వ్యతిరే కంగా వున్న ఓట్లను తొలగించి, అక్రమ పద్ధతుల్లో అధికారంలోకి రావాలని బిజెపి కుట్రపన్నుతోందని సీపిఐ(ఎం) రాష్ట్రకార్యదర్శి జాన్ వెస్లీ ఆరోపించారు.బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీహార్‌లో సుమారు 64 లక్షల ఓట్లను ఎన్నికల కమిషన్ తొలగించిందని,. ఇందులో అత్యధికంగా మైనారిటీలు, ప్రతిపక్షాలకు సంబంధించిన ఓట్లే ఉన్నాయని, బీజేపికి వ్యతిరేకంగా ఓట్లేస్తారని భావించి తొలగించిందన్నారు.ఎస్సీ నియోజకవర్గాలలో 40నుండి 60 శాతం ఓట్లను తీసేసిందన్న ఆయన ఎన్నికల కమిషన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం అండదండలతో బిజెపి ఆ రాష్ట్రంలో అధికారంలోకి రావాలని కుట్రపన్నుతోందని ఆయన ఆరోపించారు.దీన్ని వ్యతిరేకిస్తూ సిపిఐ(ఎం) పార్టీ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఆగస్టు 8న తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని సిపిఐ(ఎం) పార్టీ పిలుపునిస్తోందని,ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# రెండు చోట్ల 14.4కేజీల గంజాయి స్వాధీనం

**హైదరాబాద్,ఆగస్టు6 ప్రభాతవార్త :** ఇంటర్ మీడియట్ చదువుతూ హోటల్లో వెయిటర్‌గా పనిచేస్తూ గంజాయి సరఫరా చేస్తున్న సునీల్ నాయక్(20) ఎక్సైజ్ సిబ్బంది పట్టుకుని అతని వద్ద నుంచి 14 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని అరెస్టు చేశారు. ఒరిస్సా నుంచి కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో గంజాయి సరఫరా జరుగుతుందన్న సమాచారం మేరకు నిఘాపెట్టిన అధికారులు సికింద్రాబాద్ వేస్ట్ మెట్రో స్టేషన్ సమీపంలో సునీల్‌ను తనిఖీ చేయగా అతని వద్ద గంజాయి లభించింది. దాని విలువ రూ.7 లక్షల ఉంటుందని అధికారులు అంచనా వేశారు.

మరో కేసులో సికింద్రాబాద్ క్లాక్‌టవర్‌వద్ద జుర్రు ప్రవీణ్ అనే వ్యక్తి వద్ద నుంచి 400 గ్రాముల గంజాయిని డిటిఎఫ్ సీఐ సౌజన్య టీం పట్టుకున్నారు.


## రాజీవ్‌స్వగృహ ప్లాట్లకు భారీ స్పందన

# ప్రభుత్వానికి రూ.100కోట్ల ఆదాయం

**హైదరాబాద్,ఆగస్టు 6 ప్రభాతవార్త:** సొంత ఇల్లు అనేది ప్రతీ ఒక్కరి కల. దీనిని నెరవేర్చుకోవడానికి చాలా మంది తమ సంపాదనలో సేవింగ్స్ చేసుకొని ప్లాట్ లేదా ఇండిపెండెంట్ హౌస్‌లను కొనుగోలు చేస్తుంటారు. అయితే ప్రభుత్వం కొన్ని ప్లాట్లను తక్కువ ధరలకు వేలం వేసి విక్రయిస్తున్నారు. దీనిలో భాగంగా మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలోని రాజీవ్ స్వగృహ ప్లాట్లకు వేలం వేయగా దాదాపు రూ.100 కోట్ల వరకు ఆదాయం వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని బహదూర్‌పల్లిలో ఉన్న రాజీవ్ స్వగృహ ప్లాట్ల వేలానికి అనూహ్యమైన స్పందన లభించింది. ఈ విషయాన్ని రాజీవ్ స్వగృహ మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతం వెల్లడించారు. మంగళవారం జరిగిన బహిరంగ వేలంపాటలో మొత్తం 68 ప్లాట్లకు గాను.. తొలి రోజు 50 ప్లాట్లకు వేలం నిర్వహించారు. రాత్రి 8 గంటల వరకు జరిగిన ఈ వేలంపాటలో గరిష్టంగా చదరపు గజం ధర రూ. 46,500 పలికినట్లు గౌతం తెలిపారు. వేలం నిర్వహించిన 50 ప్లాట్ల విక్రయం ద్వారా సుమారు రూ. 100 కోట్ల మేర ఆదాయం వచ్చిందని మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతం తెలిపారు.సుమారు 119 మంది ఈ ప్లాట్లను కొనుగోలు చేయడానికి పోటీ పడ్డారు. సగటున ప్రతీ ఒక్క ప్లాట్‌కు 30 మందికి పైగా పోటీ పడ్డారంటే.. వీటికి ఎంత డిమాండ్ ఉందో అర్థం చేసుకోవచ్చు. అంతే కాకుండా.. ఈ ప్లాట్లు ఔటర్ రింగ్ రోడ్డుకు(ఓఆర్ఆర్) అతి సమీపంలో ఉండటం కూడా ఈ భారీ డిమాండ్‌కు ఒక కారణంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న నిపుణులు చెబుతున్నారు. వేలంలో విక్రయించబడని ఈ ప్లాట్లు 200 నుంచి 1000 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్నాయి.వీటిలో కార్నర్ ప్లాట్‌కు రూ. 30,000.. మిడిల్, ఇతర ప్లాట్లకు రూ. 27,000 కనీస ధరగా నిర్ణయించారు.ఈ వేలంలో కార్నర్ ప్లాట్లకు అత్యధిక ధర పలకడం విశేషం.

# ముస్లిం రిజర్వేషన్లను తీసేసి స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

## కాంగ్రెస్ వైఫల్యాలన్నీ బిజెపిపై నెట్టే ప్రయత్నం: ఎన్.రాంచందర్ రావు



బుధవారం గోదావరిఖనిలో మీడియాతో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** బీసీలపై కాంగ్రెస్ పార్టీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే, 42శాతం బీసీ రిజర్వేషన్లలో 10 శాతం ముస్లిం రిజర్వేషన్లను తీసేసి, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు అన్నారు. గోదావరిఖనిలోని బల్మూరి అమరేందర్ రావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢల్లీలో బీసీ రిజర్వేషన్ల విషయంలో ధర్నా చేపట్టారని, కామారెడ్డిలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు ప్రకటించిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఢల్లీకి ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకటించిన సమయంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యాని పిలిచారని, మరి కర్ణాటక రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల పరిస్థితి గురించి రేవంత్ రెడ్డి సిద్ధరామయ్యాని అడగాలని అన్నారు. తెలంగాణలోని కాంగ్రెస్ నాయకులు పదేపదే బీజేపీపై అభాండాలు వేస్తూ, తమ వైఫల్యాలన్నీ బీజేపీపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు 42 శాతం బీసీ రిజర్వేషన్లపై బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టినప్పుడు బీజేపీకి చెందిన 8 మంది ఎమ్మెల్యేలు భేషరతుగా మద్దతు తెలిపారని, ఆ తర్వాత బిల్లు పాస్ అయి 6 నెలలు గడిచిందని, అంతకంటే ముందు స్థానిక సంస్థల, పంచాయతీల గడువు తీరి ఏడాది గడిచిపోయిందని, అయినా స్థానిక ఎన్నికలు నిర్వహించడం లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 42 శాతం బీసీ రిజర్వేషన్లలో 10 శాతం ముస్లిం రిజర్వేషన్లు ఇస్తామని ప్రయత్నం చేస్తోందని, దీంతో అస్కలెన బీసీలకు 42 నుంచి 32 శాతానికి పడిపోనున్నాయని అన్నారు. రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పుకుంటోందని, కానీ ఆ 42 శాతాల్లో 10 శాతం ముస్లింలను చేర్చి, బీసీ జాబితాలోకి మతపరమైన రిజర్వేషన్లను చొప్పించడం ద్వారా అస్కలెన బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తోందని అన్నారు. గతంలో వైఎస్ఆర్ ప్రభుత్వం 4 శాతం రిజర్వేషన్లు ముస్లింలకు ఇచ్చి, బీసీ రిజర్వేషన్లను కుదించిందని, దీనిపై కేసు ఇంకా కోర్టులో పెండిరగ్‌లో ఉందని అన్నారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం 10 శాతం రాజకీయ ముస్లిం రిజర్వేషన్లు పెంచి బీసీలకు రావాల్సిన రిజర్వేషన్లు రానివ్వకుండా కుట్ర చేస్తోంది. గతంలో హెచ్‌ఎంసిలో 50 బీసీ రిజర్వ్ డివిజన్లలో 35 పైగా సీటు ఎంఐఎం పార్టీ గెలిచిందని, దీంతో అస్కలెన బీసీలకు తీవ్ర నష్టం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో బిజెపి జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, మాజీ ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య, జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోమల్ల మహేష్, బిజెపి రాష్ట్ర నాయకులు గోమాస శ్రీనివాస్, ధర్మపురి, జక్కుల నరహరి తదితరులున్నారు.

# ఇందిరమ్మ పాలన కాదు..బకాయిల పాలన: ఎమ్మెల్సీ అంజిరెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 6 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో నడిచేది ఇందిరమ్మ పాలనకాదని, బకాయల పాలన అని ఎమ్మెల్సీ అంజిరెడ్డి అన్నారు. బుధవారంపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గతంలో సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు, ఎంపిటిసిలు, జెడ్పిటిసిలు, కౌన్సిలర్లు తమ ఊరు అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు కాంట్రాక్టులు చేశారన్నారు. ప్రస్తుతం సుమారు రూ.600 కోట్లు బకాయిలు ఉన్నాయి. ఈ రూ.600 కోట్లు తక్షణమే, బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, రాష్ట్రంలో 54,000 మంది మధ్యాహ్న భోజనం వండే మహిళలకు నెలకు కేవలం రూ.3,000 మాత్రమే ఇస్తున్నారు. ఆ మొత్తం కూడా ఇప్పటివరకు చెల్లించలేదని, వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు మధ్యాహ్న భోజనం వండే మహిళలకు ప్రస్తుతం ఇస్తున్న రూ.3,000 స్థానంలో కాంగ్రెస్ నెలకు రూ.5,000 ఇస్తుందని హామీ ఇచ్చారని, కాంగ్రెస్ గెలిచిన తర్వాత ఇప్పటివరకు రూ.5,000 ఇవ్వడం కాదు కదా నెలకు రూ.3,000 కూడా గత ఏడు నెలలుగా చెల్లించలేకపోతున్నారు. ఈ మొత్తాన్ని తక్షణం విడుదల చేయాలన్నారు.

# బిసిని సిఎం చేయాలన్న ఆలోచన కాంగ్రెస్‌కు లేదు

## కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలు చేయాలి

## ఆదిలాబాద్ శాసనసభ్యుడు పాయల్ శంకర్



**హైదరాబాద్, ఆగస్టు 6 ప్రభాతవార్త:** బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ ఎలాంటి దుష్ప్రచారం చేసుకుంటుందో రాష్ట్రంలోని బిసిలు అన్నీ గమనిస్తున్నారని ఆదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్ పేర్కొన్నారు. బుధవారం బిజెపి కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలు చేయాలన్న చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రం లేదన్నారు ఈ విషయాన్ని శాసనసభలో బిల్లు పెట్టిన సందర్భంలోనే మేము స్పష్టంగా చెప్పామని, బిసి రిజర్వేషన్ల బిల్లు పెట్టినట్టే పెట్టి, ముస్లింలను బిసి రిజర్వేషన్లలో చేర్చి, ఆ బిల్లును సమర్థించకుండా తప్పించుకోవాలని చూస్తున్నారని అన్నారు. ఇక్కడ బిల్లు పెడతారు, భవిష్యత్తులో ఢిల్లీలో ధర్నా చేస్తారు అని అప్పుడే చెప్పానని అన్నారు. మేము చెప్పినదే ఈరోజు కాంగ్రెస్ చేస్తున్న నాటకాల రూపంలో నిజమవుతుందని, శాసనసభలో ముస్లింలు లేనట్లుగా 42 శాతం బిసిలకు రిజర్వేషన్లు ఇస్తామా అనే ప్రశ్నకు ఇప్పటికీ కాంగ్రెస్ సమాధానం ఇవ్వలేదన్నారు. ముస్లింలకు 10 శాతం కట్టబెట్టాలన్న ఆలోచనతోనే నడుస్తుందని, 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు బిసిలకు 34 శాతం రిజర్వేషన్లు అమలయ్యాయి, ఇప్పుడు 42 శాతం పేరుతో రిజర్వేషన్లు పెరిగినట్లు చెప్పి, అందులో 10 శాతం ముస్లింలకు కేటాయించడం వల్ల బిసిలకు మిగిలేది 32 శాతమే అన్నారు. అంటే 2014లో ఉన్న 34 శాతం రిజర్వేషన్లు ఇప్పుడు 32 శాతానికి తగ్గుతున్నాయని, ఇది ఏ రకమైన వ్యవహారమో ఈరోజు రాష్ట్రంలో బిసిలు అర్థం చేసుకున్నారన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో సంవత్సరానికి రూ.20,000 కోట్ల బిసి సబ్ ప్లాన్ నిధులు కేటాయిస్తామని చెప్పారు. రెండు బడ్జెట్లు పూర్తయ్యినా, నయాపైసా కూడా విడుదల కాలేదు. 50 ఏళ్లపాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ ఒక బిసిని ప్రధాని చేయాలన్న ఆలోచన చేసిందా? ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఒక్కసారి అయినా బిసిని ముఖ్యమంత్రిగా చేయాలన్న ఆలోచన కూడా చేయలేదు. నాలుగు ముఖ్యమంత్రులను మార్చినప్పుడు, ఒక్కసారి అయినా బిసికి అవకాశం ఇవ్వలేదన్నారు.

# మరో రూ.5 వేల కోట్ల రుణం చేసిన సర్కార్

**హైదరాబాద్, అగస్టు 6, ప్రభాతవార్త:** తెలంగాణ సర్కార్ తాజాగా మరో రూ.5 వేల కోట్లు అప్పు తెచ్చింది. ఈ మేరకు ఈ మొత్తాన్ని ప్రభుత్వ సెక్యూరిటీ బాండ్లను తనఖా పెట్టడం ద్వారా సేకరించింది. రిజర్వు బ్యాంకు (ఆర్బీఐ) నిర్వహించిన ఈ వేలంలో పాల్గొని రాష్ట్ర ఆర్థికశాఖ ఈ 5 వేల కోట్లను సేకరించింది. సెక్యూరిటీ బాండ్లు పెట్టి ఇప్పుడు రూ.5 వేల కోట్లు తీసుకున్నట్టు రిజర్వ్ బ్యాంక్ ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ రుణంలో 19 ఏండ్లకు 7.19 శాతం వార్షిక వడ్డీతో రూ.1,000 కోట్లు, 22 ఏండ్లకు 7.21 శాతం వార్షిక వడ్డీతో మరో రూ.1,000 కోట్లు, 23 ఏండ్లకు 7.21 శాతం వార్షిక వడ్డీతో ఇంకో రూ.2 వేల కోట్లు, 24 ఏండ్లకు 7.19 శాతం వార్షిక వడ్డీతో రూ.1,000 కోట్లు తీసుకున్నారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి జూన్ నెలాఖరు వరకూ తొలి త్రైమాసికంలో రూ.17,400 కోట్లు రుణ సమీకరణ చేసింది.తదుపరి జూలై నుండి సెప్టెంబరు వరకూ కలిగిన రెండో త్రైమాసికంలో రూ.12 వేల కోట్లు రుణం తీసుకుంటామని రిజర్వ్ బ్యాంక్‌కు ప్రతిపాదనలు పంపింది. అయితే, ఈ క్వార్టర్‌లో ఒక్క జూలై నెలలోనే రూ.8.500కోట్లు సేకరించింది. ఇప్పుడు తొలివారంలోనే ఆర్బీఐనుంచి మరో రూ.5వేల కోట్లు రుణం సేకరించింది.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఐదునెలలు కూడా గడవక ముందే రూ.30,900కోట్లు రుణ సమీకరణ చేసింది.



# ఎసిబికి చిక్కిన జగిత్యాల జిల్లా ఆర్టీఒ

## రూ.22వేల లంచం తీసుకుంటుండగా పట్టివేత

**జగిత్యాల రూరల్, ప్రభాతవార్త:** జగిత్యాల మండలం రూరల్ తాటిపల్లి లో గల ఆర్టిఓ కార్యాలయంలో బుధవారం రోజున ఆర్టీఏ అధికారి బద్రు నాయక్ తన వ్యక్తిగత డ్రైవర్ ద్వారా ఒక వ్యక్తి నుంచి రూ. 22,000 రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుపడ్డాడు వివరాలు ఇలా ఉన్నాయి కోరుట్లకు చెందిన శశిధర్ అనే వ్యక్తి జెసిబి కి సరైన పత్రాలు లేవని డిటిఓ వెహికల్ ని సీజ్ చేయడంతో పాటు బాధితుడు ఫోన్ కూడా తీసుకున్నారు వెహికల్ పై ఎలాంటి కేసు కాకుండా ఫోన్ తిరిగి ఇవ్వడానికి 40,000 లంచం డిమాండ్ చేయగా 35వేల రూపాయలకు బేరం కుదుర్చుకున్నారు ఇందుకుగాను 2025 ఆగష్టు 4వ తేదీన 13 వేల రూపాయలను చెల్లించగా మిగతా 22వేల రూపాయలను బాధితుడు ఆగష్టు 6వ తేదీ బుధవారం రోజున ఆర్టీఏ అధికారి తన వ్యక్తిగత డ్రైవర్ ద్వారా లంచం తీసుకుంటుండగా పక్క సమాచారంతో అవినీతి నిరోధకశాఖ ఏసీబీ అధికారులు కార్యాలయం ముట్టడి చేసి రెడ్ హ్యాండెడ్‌గా సాక్షాదారాలతో బద్రు నాయక్‌ను డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని బద్రునాయక్ పై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించినట్లు ఏసీబీ డి.ఎస్.పి విజయ్ కుమార్ తెలిపారు ఈ సంఘటనతో జిల్లా ఆర్టీఏ కార్యాలయంలో ఉద్రిక్తత నెలకొంది.

# సురక్షిత రోడ్డు రవాణా పై అధికారులు, డీలర్లతో ఎస్పీ సమావేశం

**నరసరావుపేట క్రైం, ఆగస్టు 6 ప్రభాతవార్త :** సురక్షిత రోడ్డు రవాణా-ప్రమాదాల పై జిల్లా ఎస్పీ కె శ్రీనివాసరావు ఆర్టీవో, లీగల్ మెట్రాలజి, బిపిసి, ఐఒసిఎల్, గ్యాస్ ఏజెన్సీ డీలర్లతో ప్రత్యేక సమావేశం బుధవారం నిర్వహించారు. అడ్మిన్ ఎస్పీ సంతోష్, డిఎస్పీ ఎం వెంకట రమణ, సిఐ లోకనాథం, ఏఎంవిఐ ఎంఎల్ వంశీకృష్ణ, అల్లూరయ్య కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎస్పీ మాట్లాడుతూ ప్రజా భద్రత ముఖ్యమన్నారు. మైనర్లకు వాహనాలు నడిపే అవకాశం ఇవొద్దన్నారు. జిల్లాలో మొత్తం 35బ్లాక్ స్పాట్లను గుర్తించటం జరిగిందన్నారు. డ్రైవర్‌లకు తప్పనిసరిగా ఫిట్నెస్ పత్రాలు ఉండలన్నారు. ఎక్కువ దూరం వెళ్లే వారికి ప్రత్యామ్నాయ డ్రైవర్ ఉండాలని తెలిపారు. అత్యంత రద్దీ ప్రాంతాలు దాటే సమయంలో ప్రజా భద్రతను పరిగణలోకి తీసుకొని వాహనం నడపాలని సూచించారు. ఖచ్చితంగా పోలీస్ శాఖ సూచనలు పాటించాలని ఎస్పీ కె శ్రీనివాసరావు సమావేశంలో తెలిపారు.

# విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం

**రొంపిచర్ల, ఆగస్టు 6 ప్రభాతవార్త :** సాయికృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సత్తెనపల్లి వారి ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని ధూళిపాళ్ల గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. వివరాలను డాక్టర్ సింగరాజు సాయికృష్ణ, డాక్టర్ ఎస్.విద్యలు తెలిపారు. వైద్య శిబిరానికి 200 మంది గ్రామంలోని వారితో పాటు సమీప గ్రామాల నుండి హాజరు కావటం జరిగిందన్నారు.బీపీ , షుగర్, థైరాయిడ్ , ఈసీజీ తదితర వైద్య పరీక్షలను హాజరైన వారికి ఉచితంగా నిర్వహించారు. సీజన్‌లో వచ్చే వ్యాధులు గురించి తెలిపారు. వాధ్యులకు సంబంధించి వారికి అవగాహన కల్పించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించారు. వైద్య శిబిరానికి సహకారం అందించిన గ్రామ పెద్దలకు డాక్టర్ సింగరాజు సాయికృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్నికల సరళి పట్ల విద్యార్థులకు అవగాహన

**గుంటూరు కల్చరల్,ఆగష్టు 6,ప్రభాతవార్త :** దేశంలో నిర్వహించే ఎన్నికల నిర్వహణా సరళిపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు తమ పాఠశాల నందు విద్యార్థులకు ఎన్నికలు నిర్వహించినట్లు భాష్యం విద్యాసంస్థల జెడ్ఈవో స్వప్న



తెలిపారు.స్థానిక సాంబశివపేటలోని భాష్యం స్కూల్‌నందు విద్యార్థులకు ఎన్నికలు నిర్వహించి వారిలో హెడ్‌బాయ్,హెడ్‌గాళ్లను విద్యార్థులు ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సలీమా మాట్లాడుతూ పిల్లలు తమకు కావల్సిన నాయకులను ఎన్నుకోవడం ఇప్పటి నుండే అలవాటు చేయడం వలన భవిష్యత్తులో మన దేశానికి ఉత్తమ సేవలందించే నాయకులను ఎన్నుకోగలరని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,విద్యార్థిని విద్యార్థులు,తమ ఓటుహక్కు వినియోగించుకున్నట్లు ఆమె పేర్కొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన కఠిన చర్యలు

**బాపట్ల,ఆగస్టు06,ప్రభాతవార్త:** మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు.జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నియంత్రణ, ట్రాఫిక్ ఉల్లంఘనల నివారణ చర్యలలో భాగంగా ఆగస్టు నెలలో జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక ఎన్ఫోర్స్‌మెంట్ డ్రైవ్‌లు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ క్రమంలో సోమ, మంగళవారాల్లో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించగా, మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 48 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయబడినట్టు తెలిపారు.

07-08pg10exHMNWJQE VJA 12_07-08pg10exHMNWJQE.qxd 8/6/2025 11:39 PM Page 1



## జాతీయ హాకీ ఛాంపియన్‌షిప్‌లో సెమీస్‌కు
# యుపి, పంజాబ్, జార్ఖండ్, ఎంపి



**న్యూఢిల్లీ:** హాకీ ఇండియా 15వ సబ్ జూనియర్ పురుషుల జాతీయ ఛాంపియన్‌షిప్-2025లో ఉత్తరప్రదేశ్, పంజాబ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్ జట్లు క్వార్టర్ ఫైనల్స్‌కు దూసుకెళ్లాయి. తొలి మ్యాచ్‌లో ఉత్తరప్రదేశ్ హాకీ జట్టు దాద్రా నాగర్ హవేలి డామన్ దయ్యూ హాకీపై 4-1 తేడాతో విజయం సాధించింది. అలీ షారుఖ్ (6, 23) రెండు గోల్స్‌తో తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగించగా, రాజ్‌భర్ ప్రహ్లాద్ (42) మరియు మొహమ్మద్ అతీఫ్ రేనీ (58) కూడా గోల్స్ సాధించారు. కెప్టెన్ ధీరజ్ పాల్ (39) దాద్రా దయ్యూ తరపున ఒక గోల్ చేశాడు. అత్యధిక స్కోరుతో కూడిన పోటీలో, హాకీ పంజాబ్ 4-3 తేడాతో ఒడిశా హాకీ అసోసియేషన్‌ను ఓడించి సెమీఫైనల్లో తన స్థానాన్ని ఖాయం చేసుకుంది. ఒడిశా కెప్టెన్ మన్దీప్ కెర్కెట్టా (10, 27, 41) తన జట్టును ప్రారంభంలోనే ఆధిక్యంలోకి నెట్టి హ్యాట్రిక్ సాధించాడు. కెప్టెన్ అర్ష్‌దీప్ సింగ్ (14) పంజాబ్ తరపున స్కోరును ముందుగానే సమం చేయడంతో వరీందర్ సింగ్ (39), అనురాగ్ సింగ్ (42), సుఖ్‌దేవ్ సింగ్ (58) విజయాన్ని సాధించారు. జార్ఖండ్ జట్టు చండీగఢ్‌ను 13-0 తేడాతో ఓడించింది. హెమ్రోమ్ టింటస్ (18, 30, 44, 45, 60) ఐదు గోల్స్‌తో ఆధిక్యంలో నిలిచాడు, దీనికి సబియన్ కిరో హ్యాట్రిక్ (1, 22, 37), హస్నా పాత్రస్ బ్రేస్ (5, 9) మద్దతు ఇచ్చాడు. గంగా టోప్నో (49), ఆశిష్ తని పూర్తి (53), మరియు అనిష్ డంగ్‌డుంగ్ (57) కూడా గోల్స్ సాధించారు. దీంతో ఛత్తీస్‌గఢ్, మణిపూర్, ఉత్తరప్రదేశ్, ఒడిశా, పంజాబ్, హర్యానా హాకీ జట్లు క్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత సాధించాయి.

## బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో
# భారత్ మహిళా బాక్సర్లకు 9 పతకాలు




**న్యూఢిల్లీ:** అండర్ 19, ఆసియా బాక్సింగ్ ఛాంపియన్‌షిప్-2025లో భారత మహిళల బాక్సింగ్ బృందం పది వెయిట్ విభాగాలలో తొమ్మిదింటిలో పతకాలను ఖాయం చేసుకుంది. వీరిలో యక్షి క (51 కిలోలు), నిషా (54 కిలోలు), ముస్కాన్ (57 కిలోలు), విని (60 కిలోలు), నిషా (65 కిలోలు), ఆకాంక్ష ఫలస్వాల్ (70 కిలోలు), ఆర్తి కుమారి (75 కిలోలు) థాయిలాండ్‌లోని బ్యాంకాక్‌లో బుధవారం జరిగిన బౌట్లలో ఘన విజయాలతో సెమీఫైనల్ బెర్తును ఖాయం చేసుకున్నారు. మరోవైపు, కృతికా వాసన్ (80 కిలోలు) మరియు ప్రాచి టోకాస్ (80+ కిలోలు) క్వార్టర్ ఫైనల్ బౌట్‌లలో బై పొందారు. అయితే, సుమన్ కుమారి (48 కిలోలు) ఉజ్బెకిస్తాన్‌కు చెందిన మప్పునా ముసుర్మోనోవా చేతిలో 2-3 తేడాతో చాలా దగ్గరగా తన క్వార్టర్ ఫైనల్ పోరులో ఓడిపోయింది. కానీ, యక్షి క తన క్వార్టర్ ఫైనల్ బౌట్‌లో మరో ఉజ్బెక్ ప్రత్యర్థి అలీవా ముక్తాసర్‌పై 3-2 తేడాతో మంచివిజయంతో భారత్ తరపున విజయాల పరంపరను ప్రారంభించింది. తరువాత, నిషా (54 కిలోలు) మరియు విని తమ కిర్గిజ్స్తాన్ ప్రత్యర్థులపై రెండు ఆధిపత్యంసాధించారు. దీంతోముస్కాన్ ఉజ్బెక్ బాక్సర్‌తో జరిగిన క్వార్టర్ ఫైనల్ బౌట్‌లో ఏకగ్రీవవిజయం సాధించి ఉదయం సెషన్‌ను ముగించింది.

## హండ్రెడ్ లీగ్‌లో
# ఇన్విన్సిబుల్ ఘన విజయం
### 6 వికెట్ల తేడాతో లండన్ ఓటమి
### వార్నర్, కేన్ విలియమ్సన్ దారుణ ప్రదర్శన

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్ వేదికగా ప్రారంభమైన హండ్రెడ్ లీగ్ టోర్నమెంట్ తొలి మ్యాచ్‌లో ఇన్విన్సిబుల్ ఘన విజయం సాధించింది. బుధవారం జరిగిన ఈ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఓవల్ ఇన్విన్సిబుల్స్, లండన్ స్పిరిట్ మధ్య పోటీ జరిగింది. ఈ మ్యాచ్‌లో ఇన్విన్సిబుల్స్ 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన లండన్ స్పిరిట్, ఇన్విన్సిబుల్స్ బౌలర్లు రషీద్ ఖాన్ (20-15-11-3), సామ్ కర్రన్ (19-10-18-3), జోర్డన్ క్లార్క్ (10-6-8-2) చెలరేగడంతో 94 బంతుల్లో 80 పరుగులకే కుప్పకూలింది. బెహ్రెన్‌డార్ఫ్, నాథన్ సౌటర్ తలో ఒక వికెట్ తీశారు. ఇక లండన్ ఇన్నింగ్స్‌లో ఆస్టన్ టర్నర్ (21), ర్యాన్ హిగ్గిన్స్ (12), మ్యాడ్సన్ (10) మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. అంతర్జాతీయ స్టార్లు డేవిడ్ వార్నర్ (9), కేన్ విలియమ్సన్ (9) దారుణంగా విఫలమయ్యారు.

అనంతరం 81 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఇన్విన్సిబుల్స్ ఆడుతూ పాడుతూ విజయతీరాలకు చేరింది. విల్ జాక్స్ 24, సామ్ కర్రన్ 14 పరుగులు చేసి ఇన్విన్సిబుల్స్‌ను గెలిపించారు. ఈ జట్టు కేవలం 69 బంతుల్లోనే 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. సామ్ బిల్లింగ్స్ 6, డొనొవన్ ఫెరియోరా 9 పరుగులతో అజేయంగా నిలిచారు.

లండన్ బౌలర్లలో డాసన్ 2 వికెట్లు, వార్రల్, టర్నల్ తలో వికెట్ తీశారు.



# విండీస్ సిరీస్‌కు స్టార్స్ ఔట్
### బుమ్రా టు నాయర్ డౌట్
## టీమిండియాలో ఛేంజింగ్స్

**న్యూఢిల్లీ:** ఇంగ్లాండ్‌తో ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ ముగిసింది. ఇప్పుడు డబ్ల్యూటీసీ 2025-27 సైకిల్‌లో టీమ్‌ఇండియా ఆడే తదుపరి సిరీస్‌పై పడింది. ఈ సైకిల్‌లో భారత్ తదుపరి స్వదేశంలో వెస్టిండీస్‌తో రెండు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. ఈ టెస్టు మ్యాచ్ అక్టోబర్ 2 నుండి 14 వరకు జరగనుంది. వెస్టిండీస్‌తో తలపడే శుభ్‌మన్ గిల్ నాయకత్వంలో టీమిండియాలో కీలక మార్పులు చేసే దిశగా భారత్ క్రికెట్ బోర్డు సెలక్టర్లు కసరత్తు చేస్తున్నారు. దీంతో ఇంగ్లాండ్‌లో రాణించిన జట్టులో ఉన్న ఆటగాళ్లలో కొందరికి వెస్టిండీస్ టెస్టులో చోటు దక్కకపోవచ్చు. ఎనిమిదేళ్ల తరువాత భారత జట్టులో చోటు దక్కించుకున్న కరుణ్ నాయర్ వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయాడు. ఇంగ్లాండ్ పర్యటనలో నాలుగు మ్యాచ్‌లు ఆడి 21.83 సగటుతో 205 పరుగులు మాత్రమే చేశాడు. ఇందులో ఓ హాఫ్ సెంచరీ ఉంది. కీలకమైన మూడో స్థానంలో పలు మ్యాచ్‌లో ఆడినప్పటికి కూడా అక్కడ కూడా రాణించలేకపోయాడు. ఇంగ్లాండ్ పర్యటనకు అనూహ్యంగా శార్దూల్ ఠాకూర్ ఎంపిక అయ్యాడు. ఈ స్టార్ ఆల్‌రౌండర్ రెండు మ్యాచ్‌లు ఆడి కేవలం రెండు వికెట్లు మాత్రమే తీశాడు. నాలుగో టెస్టులో 41 పరుగులు చేయడమే ఈ సిరీస్‌లో అతడు బ్యాటింగ్‌లో ఇచ్చిన ఏకైక సహకారం. కండిషన్స్ దృష్ట్యా కూడా విండీస్ టెస్టులో అతడికి చోటు దక్కకపోవచ్చు. ఆకాశ్ దీప్, అర్ష్ దీప్ సింగ్ గాయాల కారణంగా అనూహ్యంగా సిరీస్ మధ్యలో అన్షుల్ కాంబోజ్‌ను ఎంపిక చేశారు. ఈ పేసర్ నాలుగో టెస్టు మ్యాచ్‌లో అరంగ్రేటం చేసినప్పటికి పెద్దగా ఆకట్టుకోలేదు. ఒక్క వికెట్ మాత్రమే తీశాడు. సిరాజ్, ఆకాశ్ దీప్, ప్రసిద్ధ్ కృష్ణ ఉండడంతో విండీస్‌తో సిరీస్‌లో ఇతడికి చోటు దక్కకపోవచ్చు. ఇక వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా ఇంగ్లాండ్ మ్యాచ్‌లో కేవలం 3 బుమ్రా ఆడాడు. దీని తరువాత పలు కీలక సిరీస్‌లు ఉండడంతో బుమ్రాకు స్వదేశంలో జరిగే విండీస్‌తో సిరీస్‌కు విశ్రాంతి ఇవ్వవచ్చు. కాగా రిషబ్ పంత్ గాయపడడంతో అతడి బ్యాకప్‌గా ఇంగ్లాండ్ పర్యటన మధ్యలో జగదీశన్ వచ్చాడు. ఇతడికి విండీస్ సిరీస్‌లో చోటు దక్కడం అనుమానమే. జిమ్ సెషన్‌లో గాయపడడంతో ఇంగ్లాండ్ పర్యటన మధ్యలోనే నితీశ్ కుమార్ వచ్చేశాడు. అతడు కోలుకునేందుకు చాలా సమయం పట్టే అవకాశం ఉందని తెలుస్తోంది. నాలుగో టెస్టులో రివర్స్ స్వీప్ షాట్ ఆడుతూ గాయపడిన రిషబ్ పంత్‌కు ఈ సిరీస్‌లో విశ్రాంతి ఇవ్వొచ్చు.




## ఐసిసి ర్యాంకింగ్స్‌లో
# బుమ్రా నంబర్ 1
### టాప్ 5కు జైస్వాల్.. 12 స్థానాలు ఎగబాకిన సిరాజ్



**న్యూఢిల్లీ:** ఐసీసీ ర్యాంకింగ్‌లో టెస్ట్ బౌలర్ల జాబితాలో భారత పేసర్ జస్ప్రిత్ బుమ్రా నెంబర్ వన్ గా కొనసాగుతున్నాడు. రెండో స్థానంలో ఉన్న రబాడ కంటే బుమ్రా ఖాతాలో 38 రేటింగ్ పాట్లు ఎక్కువగా ఉన్నాయి. పాట్ కమిన్స్ 3, మాట్ హెన్రీ 4, జోష్ హేజిల్‌వుడ్ 5వ స్థానంలో ఉన్నారు. భారత ఓపెనర్ యశస్వి జైస్వాల్ టాప్ 5లో చోటు దక్కించుకున్నాడు. టీమిండియా పేసర్ మహమ్మద్ సిరాజ్ 12 స్థానాలు ఎకబాకాడు. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ బుధవారం ర్యాంకింగ్‌లను విడుదల చేసింది. ఐదవ టెస్ట్‌లో సెంచరీ సాధించిన ఏకైక భారతీయ బ్యాట్స్‌మన్ యశస్వి జైస్వాల్ టెస్ట్ బ్యాటింగ్ ర్యాంకింగ్‌లో 3 స్థానాలు ఎగబాకాడు. అతను టాప్ 5లో చేరాడు. అతను ఇంతకు ముందు 8వ స్థానంలో ఉన్నాడు. మరియు ఇప్పుడు 792 రేటింగ్‌తో ఐదవ స్థానానికి చేరుకున్నాడు. ఇంగ్లాండ్ ఆటగాడు హ్యారీ బ్రూక్ ఒక స్థానం ఎగబాకి రెండో స్థానానికి చేరుకున్నాడు. నంబర్ 1 టెస్ట్ బ్యాట్స్‌మన్ కిరీటం జో రూట్ వద్దే ఉంది, అతను 5వ టెస్ట్‌లో సెంచరీ కూడా సాధించాడు. కాగా ఇంగ్లాండ్‌తో జరిగిన 5వ టెస్ట్‌లో సిరాజ్ మొత్తం 9 వికెట్లు తీశాడు. సిరీస్ లో బెస్ట్ బౌలింగ్ తో 23 వికెట్లు తీసి లీడింగ్ వికెట్ టేకర్ గా నిలిచిన సిరాజ్ 674 రేటింగ్‌తో టెస్ట్ బౌలింగ్ ర్యాంకింగ్‌లో 15వ స్థానంలో ఉన్నాడు. ఇంతకు ముందు 27వ స్థానంలో ఉన్నాడు. అలాగే బౌలింగ్ ర్యాంకింగ్‌లో రవీంద్ర జడేజా 3 స్థానాలు కోల్పోయి 14 నుంచి 17వ స్థానానికి పడిపోయాడు.

# రెపోరేట్లు యధాతథం
### ట్రంప్ సుంకాల వార్నింగ్..అంతర్జాతీయ ధోరణులే కీలకం!




**ముంబయి, ఆగస్టు 6:** వడ్డీరేట్లపై ట్రిపుల్ బొనాంజా ప్రకటించిన రిజర్వుబ్యాంకు ఈసారి మాత్రం అప్రమత్తంగా వ్యవహరించింది. ట్రంప్ ట్యారిఫ్ హెచ్చరికలు, అంతర్జాతీయ పరిణామాల రకమంలో వడ్డీరేట్లను యధాతథంగా 5.5శాతం వద్దనే ఉంచింది. ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా బుధవారం ద్రవ్యపరపతి విధాన సమీక్ష వివరాలను తెలిపారు. ద్రవ్యోల్బణం అంచనాలకు మించి తగ్గినప్పటికీ అమెరికా ట్యా రిఫ్‌లపై అనిశ్చితులు ఇంకా తొలగ లేదని ఆర్బీఐ గవర్నర్ అన్నారు. అందువల్లనే రెపోరేటును యధా తథంగా 5.5శాతంవద్దనే ఉంచా లని కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించిందన్నారు. ఇక స్థిరమైన విధాన వైఖరిని కమిటీ మరికొంతకాలం కొనసాగిస్తుందని చెప్పారు. ఈ ఏడాది ఫిబ్రవరి, ఏప్రిల్‌లో కీలక వడ్డీరేట్లను 25 బేసిస్‌పాయింట్లమేర తగ్గించిన ఆర్‌బిఐ జూన్ సమీక్షలో ఏకంగా 50 బేసిస్ పాయింట్లుకోత పెట్టింది. దీనితో ఈ ఏడాదిలో ఇప్పటివరకూ రెపోరేటు ఒకశాతంవరకూ దిగివచ్చింది. రుతు పవనాలు సమృద్ధిగా కొనసాగుతున్నందున ఆర్థి కవ్యవస్థలో కొంత ఉత్తేజం ఉందని, సాధారణం కంటే సగటు వర్షపాతం ఎక్కువ నమోదయిం దని, ద్రవ్యోల్బణం మరింత దిగివస్తుందని, ఆర్థికవ్యవస్థకు మరింత ఊతం ఇస్తుందని ఎంపిసి భావించింది. ప్రస్తుత ద్రవ్యోల్బణం స్థిరంగా 4శాతం వద్దనే ఉంది. 2025-26 ఆర్థికసంవత్స రానికిగాను ద్రవ్యోల్బణం 3.1శాతంవరకూ దిగిరావచ్చని అంచనా. కరెంటుఖాతాలోటు స్థిరమైన స్థాయిలోనే ఉండే అవకాశం ఉంది. వ్యవస్థలో ద్రవ్యలభ్యత మిగులుస్థాయిలోనే ఉంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికిగాను వృద్ధిరేటు 6.5శాతంగా ఉంటుందని, భౌగోళిక ఆర్థిక రాజకీయ ఉద్రిక్తతలు వృద్ధికి కొంతమేర ఆటంకంగా మారే ప్రమాదం ఉన్నా భారత ఆర్థికవ్యవస్థ స్థిరంగా ముందుకువెళుతున్నదని ధరల స్థిరీకరణ కొనసాగుతోందన్నారు. బ్యాంకు లాకర్లలో ఉంచిన వస్తువులు, ఖాతాలకు సంబంధించి క్లెయిమ్ పరిష్కారాన్ని ఆర్బీఐ ప్రామాణీకరించనున్నట్లు ప్రకటించింది.


## ఇకపై మ్యూల్ ఖాతాల సెటిల్‌మెంట్లు ఈజీ..

**ముంబయి, ఆగస్టు 6:** మరణించిన వ్యక్తులకు చెందిన బ్యాంక్ ఖాతాలు, లాకర్లకు సంబంధించి క్లెయిమ్ సెటిల్‌మెంట్ ప్రక్రియను ఆర్‌బిఐ ప్రామాణీకరిస్తోంది. మరణించిన వ్యక్తుల ఖాతాలు లాకర్ల పరంగా నామినీల క్లెయిమ్ సెటిల్‌మెంట్‌ప్రక్రియను సులభతరంచేయనుంది. మరణించిన వారి బ్యాం కు ఖాతాల్లోని నగదు, లాకర్లలోని ముఖ్యమైన వస్తువులను తమ వారికి సులువుగాచేరవేయడం లక్ష్యంగా ఈవిధానం మారుస్తున్నట్లుగవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. ఆర్‌బిఐఎంపిసి నిర్ణయాలను వెల్లడించిన ఆయన మాట్లాడుటూ బ్యాంకింగ్ క్రమబద్ధీకరణ చట్టం 1949 ప్రకారం మరణించిన వ్యక్తుల ఖాతాల్లోని నగదు, లాకర్లు, సేఫ్‌కస్టడీలోని వస్తువులు నామినీకి చెందుతాయి. నామినీ లేదా చట్టబద్ధ వారసులుచేసే క్లెయిమ్‌లను పరిష్కరించడమే దీని ఉద్దేశ్యమని ప్రస్తుతం వివిధ బ్యాంకులు వేరువేరు పద్ధతులు అవలంబిస్తున్నాయని, ఒక్కోబ్యాంకు ఒక్కో డాక్యుమెంట్ అడు గుతున్నాయన్నారు. కానినీ లేని ఖాతాల పరంగా ఒక్కోబ్యాంకు ఒక్కోపద్ధతిపాటిస్తున్నాయి. ఇకపై అన్ని బ్యాంకుల్లోను ఒకే డాక్యుమెంటేషన్‌ప్రక్రియ ఉండటంతో పాటు ఇది సులువుగా ఉండేలా ముసాయిదా సర్క్యులర్ త్వరలో జారీచేయనున్నట్లు ఆర్‌బిఐ గవర్నర్ తెలిపారు. దీనిపై ప్రజలనుంచి అభిప్రాయాలను సేకరిస్తామన్నారు. అలాగే ప్రభుత్వం జారీచేసే ట్రెజరీ బిల్స్ సిప్ పద్ధతిలో పెట్టుబడులు పెట్టే వెసులుబాటును రిటైల్ డైరెక్ట్ వేదిక ద్వారా రిటైల్ ఇన్వెస్టర్లకు కల్పించనున్నట్లు తెలిపారు.

## ట్రంప్ సుంకాల ప్రభావం తక్కువే



**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** భారత ఉత్పత్తులపై అమెరికా 25 శాతం మేర సుంకాలు (టారిఫ్‌లు) విధిస్తామని, 24 గంటల్లో మరిన్ని సుంకాలు తప్పవని ట్రంప్‌చేసిన హెచ్చరికలు, వాటివల్ల దేశ ఆర్థిక వ్యవస్థపై పడే ప్రభావం చాలా పరిమితంగానే ఉంటుందని ప్రముఖ పరిశ్రమల సమాఖ్య పీహెచ్‌డీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (పీహెచ్‌డీసీసీఐ) స్పష్టం చేసింది. ఈ సుంకాల వల్ల దేశ జీడీపీపై కేవలం 0.19 శాతం మేరకే ప్రభావం ఉంటుందని బుధవారం విడుదల చేసిన ఒక నివేదికలో అంచనా వేసింది. ఆగస్టు 7 నుంచి అమల్లోకి రానున్న ఈ సుంకాల వల్ల అమెరికాకు భారత్ నుంచి వెళ్లే సుమారు 8.1 బిలియన్ డాలర్ల విలువైన ఎగుమతులపై ప్రభావం పడనుంది. ఇది భారతదేశ మొత్తం అంతర్జాతీయ వాణిజ్య ఎగుమతుల్లో 1.87 శాతానికి సమానమని పీహెచ్‌డీసీసీఐ తెలిపింది. తమ విశ్లేషణ ప్రకారం, స్థూల ఆర్థిక స్థాయిలో ఈ ప్రభావం నిర్వహించదగినదేనని పేర్కొంది. అమెరికా విధించనున్న ఈ టారిఫ్‌ల వల్ల ప్రధానంగా ఇంజనీరింగ్ వస్తువులు (1.8 బిలియన్ డాలర్లు), ఎలక్ట్రానిక్ వస్తువులు (1.4 బిలియన్ డాలర్లు), ఫార్మాస్యూటికల్స్ (986 మిలియన్ డాలర్లు), రత్నాలు, ఆభరణాలు (932 మిలియన్ డాలర్లు), రెడీమేడ్ దుస్తులు (500 మిలియన్ డాలర్లు) వంటి రంగాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని నివేదిక వివరించింది. ఈ సుంకాల ప్రభావాన్ని అధిగమించేందుకు పీహెచ్‌డీసీసీఐ నాలుగు సూత్రాల వ్యూహాన్ని ప్రతిపాదించింది. అమెరికాలోని ప్రముఖ రిటైలర్లతో చర్చించి, మెరుగైన ధరలకు ఒప్పందాలు కుదుర్చుకోవడం, ఐరోపా సమాఖ్య (ఈయూ), కెనడా, లాటిన్ అమెరికా వంటి కొత్త మార్కెట్లపై దృష్టి సారించడం వంటివి ఈ వ్యూహంలో భాగమని తెలిపింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14